గత వారం రోజుల్లో సమాచారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ : fb.com/vaartha
Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar,Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
12-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 41 పేజీలు: 10+4 వెల: 6.50

నేడు కేబినెట్ భేటీ: పలుకీలక నిర్ణయాలు

మాజీ ఎంపి కొత్తపల్లి గీతకు హైకోర్టులో ఊరట

6లో



## థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు కొరత


### తెలంగాణలో 53 శాతమే నిల్వ

**విదేశీ బొగ్గు దిగుమతికై రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు**

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా కరెంటు వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ఇందుకు అనుగుణంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్న సమయంలో బొగ్గ వినియోగం పెరిగి వాటి నిల్వలకు ముప్పు ఏర్పడింది. ఫలితంగా దేశంలో ఉన్న 22 థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో తీవ్ర బొగ్గు కొరత నెలకొనడంతో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి కావడం లేదు. మరోవైపు రోజువారీ విద్యుత్‌కు డిమాండ్ భారీగా పెరగుతుండటంతో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి పెంచాలని అన్ని రాష్ట్రాలకూ కేంద్రం తాజాగా సూచనలు చేసింది. దేశ వ్యాప్తంగా 2.09 లక్షల మెగావాట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ఈ థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఉత్పత్తి జరగాలంటే వాటిల్లో ఎప్పుడూ 6.86 టన్నుల బొగ్గు నిల్వలు ఉండాల్సి ఉంది. అయితే అందులో 68 శాతం అంటే 4.65 కోట్ల టన్నుల బొగ్గు మాత్రమే ఉన్నట్లు కేంద్ర విద్యుత్ మండలి (సీఈఏ) తెలిపింది. ఇక తెలంగాణలోని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ముందస్తు నిల్వల కోట 16.34 లక్షల టన్నులు ఉండాల్సి ఉండగా, 53 శాతం మేర 8.61 లక్షల టన్నులే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో కనీస ఉత్పత్తి జరిగేందుకు వీలుగా ప్రతీ కేంద్రంలో వినియోగించే బొగ్గులో 6 శాతం వరకూ విదేశాల నుండి తప్పనిసరిగా దిగుమతి చేసుకోవాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధంగా జూన్ వరకూ విదేశీ బొగ్గు దిగుమతి చేసుకుని విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం లేకుండా చూడాలని స్పష్టం చేసింది.

# అమల్లోకి సిఎఎ

## దేశవ్యాప్తంగా పౌరసత్వ చట్టం అమలుకు నోటిఫికేషన్



కేంద్రం సంచలన నిర్ణయం

**2019 డిసెంబర్‌లోనే పార్లమెంటు ఆమోదం**

2014కు ముందు పాక్, బంగ్లా, అఫ్ఘాన్ నుంచి వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం

**దేశంలో ఐదేళ్లు ఉంటే చాలు.. నిబంధన సడలింపు**

**న్యూఢిల్లీ, మార్చి 11:** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఎన్డీయే సర్కారు కీలక నిర్ణయాలనుప్రకటిస్తోంది. మరికొన్ని రోజుల్లోనే నోటిఫికేషన్ రావచ్చున్న అంచనాల నేపథ్యంలో ఎన్డీయే సర్కారు సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. సోమవారం నుంచే సిఎఎ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చింది. 2016లోనే పార్లమెంటులో ఆమోదం పొందినా చట్టరూపంలోకి రాలేదు. సోమవారం కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదలచేసింది. 2019 డిసెంబరు 11వ తేదీ ఈ పౌరసత్వ సవరణ చట్టం పార్లమెంటు ఆమోదం పొందింది. ఇందుకు సంబంధించి ఆనాటి రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌కూడా సంతకం చేసారు. అయితే ఈ సవరణ చట్టంపై తీవ్ర వ్యతిరేకత ఎదురయింది. నిబంధనలు, విధివిధానాలు మాత్రం ఇప్పటివరకూ కేంద్రం రూపొందించలేదు. అంతేకాకుండా సిఎఎను అమలులోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించడం ఇపుడు సంచలనానికి దారితీసింది. ఈ చట్టంప్రకారం 2014కు ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలనుంచి భారత్‌కు వచ్చిన ముస్లిమేతర పౌరులకు భారత పౌరసత్వం కల్పించడమే ఈపౌరసత్వ సవరణ చట్టం ప్రధాన లక్ష్యం. ఎవరైతే హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు 2014కంటే ముందు భారత్‌కు వలసవచ్చి ఉన్నవారికి భారత పౌరసత్వం కల్పిస్తారు. అయితే 1995లో వచ్చిన పౌరసత్వ చట్టానికి సవరణలుచేస్తూ 2019లో పౌరసత్వ సవరణ చట్టం తెచ్చింది. ఈ కొత్త చట్టంలో విదేశాల నుంచి వలసవచ్చిన ముస్లింలను మినహాయించడం తీవ్ర వివాదానికి కారణం అయింది. దీనితో 2019లో తీసుకువచ్చిన ఈచట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తనిరసనలు వ్యక్తం అయ్యాయి. ఈశాన్య రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు, హింసాత్మక సంఘటనలు కూడా చెలరేగాయి. >>2



## అగ్ని-5 దివ్యాస్త్రం సక్సెస్

**డిఆర్డీఒకు ప్రధాని అభినందనలు**

**న్యూఢిల్లీ, మార్చి 11:** స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రక్షణరంగ పరిశోధన సంస్థ డిఆర్డీఓ రూపొందించిన అగ్ని-5 క్షిపణి పరీక్షలు >>2

# 4,50,000 ఇందిరమ్మ ఇళ్లు

## పేదలకు సొంతింటికల సాకారం

రూ.22,500 కోట్ల పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

భద్రాచల రాముని దర్శించిన ముఖ్యమంత్రి, మంత్రులు




భద్రాచాలంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తున్న సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి పొంగులేటి

**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రేవంత్ మాట్లాడారు. భద్రాద్రి రాముడి సాక్షిగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యమని అన్నారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్టు లెక్క అని, అందుకే ఇందిరమ్మ ఇండ్లను ఆడబిడ్డల పేరుతో పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రూ.22,500ల కోట్లతో 4,50,000ల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు >>2

## ఆస్కార్‌లో మెరిసిన ఓపెన్ హైమర్

**లాస్ ఏంజిల్స్ డాల్బి థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన అవార్డుల ప్రదానం**

ఉత్తమ నటుడు మర్ఫీ, ఉత్తమ దర్శకుడు నోలన్



లాస్ ఏంజల్స్‌లోని డాల్బి థియేటర్‌లో సోమవారం ఆస్కార్ అవార్డులను అందుకునంటున్న ఓపెన్ హైమర్ చిత్ర బృందం

తెరలో



# మునుగుతుందా! తేలుతుందా?

మేడిగడ్డ మరమ్మతుపై ఇంకా అనిశ్చితి

రైతాంగంలో నైరాశ్యం

**ఏడవబ్లాక్ మరమ్మతుతోనే 1.6కి.మి బ్యారేజి సంరక్షణ**

**'నైరుతి'లో సరిచేయకపోతే ప్రాజెక్టు పూర్తిగా శిథిలం**

నీరులేక ఎండుతున్న యాసంగిపంటలు

**హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త:** అవినీతి,ఇంజనీరింగ్ వైఫల్యంకు నిలువుట్టద్దంగా మారిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు తెలంగాణ గతపాలకులను ప్రస్తుత పాలకులను తీవ్ర విమర్శలకు వివాదాలను ఎదొర్కొనేలా పరిణమించింది. కాళేశ్వరం తెలంగాణ ప్రజలకు శనేశ్వరంగా మారింది. మేడిగడ్డ కుంగిపోయి నాలుగు నెలలు గడుస్తున్నా పియర్స్ కింద ఇసుక ఎందుకు తొలగిపోయిందనే అంశాన్ని జియాలోజికల్ సర్వేతో నిర్థారించడంలో నీటిపారుదలశాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ (ఎన్‌డిఎస్‌ఎ) ఏర్పాటు చేసిన నిపుణుల కమిటి కూడా ఇంజనీర్లకు, నిర్మాణ సంస్థలకు వేరువేరుగా విడివిగా 12 ప్రశ్నలతో కూడిన ప్రశ్నాపత్రం ఇచ్చి సమాధానాలు రాబట్టే ఒక ఇన్వెస్టిగేషన్ ప్రాసెసే చేస్తూ కాలహరణ చేస్తున్నదే కానీ క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న స్ట్రక్చర్ పునరుద్దరణకు దిశగా అడుగులు వేయలేకపోతున్నది. మేడిగడ్డ కుంగిన తొలినాళ్ళలో ఎన్‌డిఎస్‌ఎ వచ్చి కొంత హడావిడి చేసింది. ఎన్‌డిఎస్‌ఎ గత నాలుగు నెలలుగా కాళేశ్వరం భవిష్యత్ విషయంలో స్థబ్దంగా మారింది. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, వివాదాస్పద ప్రదేశంలో ప్రాజెక్టును నిర్మించిన నాటి బిఆర్‌ఎస్ పాలకులు కాళేశ్వరం భవితవ్యంతో ఆటాడుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు ప్రవేశించేనాటికి దానిని మరమ్మతు చేయకపోతే రూ.87,440 కోట్లు అప్పులు తెచ్చి కట్టిన ప్రాజెక్టు పూర్తిగా శిథిలమై పోయే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రధానభాగమైన మేడిగడ్డ బారేజ్‌లో అక్టోబర్ 21న ఏడవ బ్లాక్‌లో పియర్లు దెబ్బతిని కుంగిపోగా, అన్నారం సరస్వతి బ్యారేజికి బుంగపడి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అస్థిత్వంను పూర్తిగా ప్రశ్నార్థకం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుపై భిన్నాభిప్రాయలు ఇంజనీరు నిపుణులలో కూడా ఉన్నాయి. కొంత మంది బ్యారేజి రిపేరు చేయడం శుద్దదండగా అని వాదిస్తుంటే మరికొందరు లేదు లేదు నాలుగు వర్షాకాలలను తట్టుకొని బ్యారెజి నిలిచిందని కేవలం ఏడవ బ్లాక్ వద్ద మాత్రేమే కయ్య ఉందని 50మీటర్లనిడివితో ఉన్న ప్రాంతాన్ని పునరుద్ధరణచేస్తే 1.6కి.మి నిడివితో ఉన్న కట్టడంకు ఢోకా ఉండదని తెలంగాణలోని సగం జిల్లాలకు అది కల్పతరువుగా మారుతుందని భావించేవారు ఉన్నారు.2022 సంవత్సరంలో 28లక్షల క్యూసెక్కుల అత్యధిక వరదను బ్యారెజిలోని మిగితా భాగాలు తట్టుకొని నిలిచాయి. 2019లో ఏడోబ్లాక్‌లోని సాండ్‌బాయిలింగ్ జరిగి కయ్య ఏర్పడటం జరుగుతోంది. 2020లో కరోనా వల్ల శ్రామికులు లేకపోవడం మరమ్మతు సకాలంలో చేయలేదు. తరువాత ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్మాణసంస్థ ఎల్ అండ్ టి కూడా మరమ్మతు విషయంలో నిర్లక్ష్యం చూపడంతో అది పెరిగి పెరిగి బ్యారేజి కుంగుబాటుకు >>2



న్యూఢిల్లీలో వ్యవసాయ ఇనిస్టిట్యూట్‌లో సోమవారం ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

## రాష్ట్రంలో 3 రోజులు ప్రధాని పర్యటన

**16,18,19 తేదీలలో ఎన్నికల సభలు**

**హైదరాబాద్, మార్చి 11 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి రాష్ట్రానికి రానున్నారు. ఈ సారి మూడు రోజుల పాటు ప్రధాని టూర్ ఉండనుంది. ఈనెల 16,18,19 తేదీలలో మూడు రోజులు పాటు రాష్ట్రంలో పర్యటన ఉంటుందని రాష్ట్రనేతలు పేర్కొంటున్నారు. జగిత్యాల, నాగర్ కర్నూల్, మల్కాజిగిరిలో ఎన్నికల సభలలో పాల్గొనునున్నారు. ఈమేరకు బిజెపి రాష్ట్ర నేతలు అన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెలలో 4,5వ తేది పర్యటించిన సంగతి తెలిసిందే. సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించారు. మరోసారి రాష్ట్రానికి ప్రధాని రానున్నారు. అదేవిధంగా మంగళవారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కువ స్థానాలు గెలుపొందాలనే లక్ష్యంగా ప్రధానితో పాటు కేంద్ర మంత్రుల పర్యటనలు సైతం రాష్ట్రంలో విస్తృతంగా ఉంటాయని రాష్ట్ర నేతలు పేర్కొంటున్నారు.

## మరో ఏడుగురు ఖరారు!

ఇంకా ఒక స్థానాన్ని పెండింగ్‌లో ఉంచిన బిజెపి అధిష్ఠానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి11:** లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై బిజెపి అధిష్ఠానం దృష్టి సారించింది. ఇప్పటికే 195 మంది అభ్యర్థులతో మొదటి జాబితా విడుదల చేసింది. కాగా, రెండో జాబితా కోసం సోమవారం సాయంత్రం ఢిల్లీలో బిజెపి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశమైంది. జాబితాను అధికారికంగా ఇంకా విడుదల చేయలేదు. తెలంగాణకు సంబంధించి 9స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ మిగిలిన 8 స్థానాలల్లో ఏడు స్థానాల్లో ఏకాభిప్రాయానికి వచ్చి ఆయా అభ్యర్థులకు సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. ఒక్క స్థానం విషయంలో సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ఏకాభిప్రయానికి రాలేదు. బిజెపి అధిష్ఠానం రాత్రి పొద్దుపోయాక ఏడు పేర్లను ఖరారు చేసినట్లు సమాచారం. మహబూబ్‌నగర్ స్థానానికి డికెఅరుణ,జితేందర్‌రెడ్డి పేర్లు పరిశీలనకు వచ్చినప్పటికీ డికెఅరుణకే మొగ్గు చూపినట్లు సమాచారం. మెదక్ స్థానానికి రఘునందన్‌రావు పేరు దాదాపుఒకే అంటున్నారు. మహబూబాబాద్ స్థానానికి మాజీ ఎంపీ సీతారాం నాయక్ అభ్యర్థిత్వాన్ని ఒకే అంటున్నారు.ఆదిలాబాద్ స్థానానికి నగేశ్,సోయం బాపురావు, అభినవ్ సర్దార్ పేర్లుపరిశీలనలో ఉన్నప్పటికీ నగేశ్ వైపు అధిష్ఠానం మొగ్గుచూపుతండగా, ఆయన అభ్యర్థిత్వంపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఖమ్మం నుంచి జలగం వెంకట్రావు పేరుఒకే అయింది. నల్లగొండ స్థానానికి శానం సైదిరెడ్డి, వరంగల్ స్థానానికి రిటైర్డ్‌ఐపిఎస్ కృష్ణప్రసాద్ పేర్లుఒకే అంటున్నారు. పెద్దపల్లి స్థానానికి ఎస్.కుమార్ పేరు దాదాపు ఒకే అంటున్నారు.

15న రాష్ట్రపతి, 16న ఉపరాష్ట్రపతి

## హైదరాబాద్ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి11:** ఈనెల 15వ తేదీన రాష్ట్రానికి వస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులతో సమీక్షించారు. ఉపరాష్ట్రపతి కూడా ఈనెల 16వ తేదీన రాష్ట్రానికి వస్తారని ఆమె అధికారులకు తెలియజేశారు. రాష్ట్రానికి ప్రముఖుల రాక నేపథ్యంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా చూసుకోవడంతో పాటు ముందుగానే తగిన రీతిలో అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. బ్లూబుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు,ట్రాఫిక్,బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు. అదేవిధంగా విమానాశ్రయం. రాజ్‌భవన్,అన్ని వేదికలవద్ద తగినన్ని అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్యఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన మార్గాలతోపాటు రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్‌బోర్డు,జిహెచ్‌ఎంసీ అధికారులతో సమన్వయంతో చేపట్టాలని ఆర్అండ్‌బి శాఖకు ఆదేశించారు.

## ఎన్నికల బాండ్ల సమాచారం నేడు ఇవ్వాల్సిందే



లేదంటే ఎస్‌బిఐపై కోర్టు ధిక్కారం కేసు

సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశం

**న్యూఢిల్లీ, మార్చి 11:** ఎన్నికల బాండ్ల వివరాలను నివేదించేందుకు మరికొంత గడువు కావాలని కోరిన భారతీయ స్టేట్‌బ్యాంకు విజ్ఞప్తిని భారత సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. అంతేకాకుండా మంగళవారం నాటికల్లా మొత్తం వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి అందచేయాలని ఎన్నికల సంఘం కూడా ఈ వివరాలను తన వెబ్‌సైట్‌లో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకల్లా ప్రచురించాలని ఆదేశించింది. అంతేకాకుండా మంగళవారం సాయంత్రంలోపు ఈ వివరాలను వెల్లడించనిపక్షంలో ప్రభుత్వరంగంలోని ఎస్‌బిఐపై కోర్టుధిక్కార విచారణ కొసాగించాల్సి ఉంటుందని కూడా హెచ్చరించింది. అంతకుముందు స్టేట్‌బ్యాంకు తమకు ఈ వివరాలిచ్చేందుకు మరికొంత సమయం కావాలని కోరుతూ పిటిషన్ దాఖలుచేసింది. ప్రస్తుతం ఈ బాండ్ల వ్యవస్థను రద్దుచేసినట్లుచెప్పిన ఎస్బీఐ మరికొంత గడువు ఇవ్వాలని కోరడంపైసుప్రీం ధర్మాసనం ధనుమాడింది. గడచిన 26 రోజులుగా బ్యాంకు ఈ అంశానికి సంబంధించి ఏంచేస్తున్నట్లని ప్రశ్నించింది. జూన్30వ తేదీకల్లా ఈ వివరాలు అందచేయగలమని అప్పటివరకూ గడువును పొడిగించాలంటూ సుప్రీంలో ఎస్బీఐ ప్రత్యేక పిటిషన్ దాఖలుచేసిన సంగతి తెలిసిందే. గతనెల 15వ తేదీ సుప్రీంకోర్టు చరిత్రాత్మక >>2

## నేడు అమిత్‌షా రాక

**బిజెపి విజయ సంకల్ప సమ్మేళనానికి హాజరు**



**హైదరాబాద్, మార్చి 11 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడమే లక్ష్యంగా బిజెపి అడుగులు వేస్తుంది. ఇప్పటికే గతవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడి పర్యటన చేయగా, తాజా కేంద్రహోంమంత్రి అమిత్ షా మంగళవారం పర్యటించనున్నారు. పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడమే ఈ పర్యటన సాగనుంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మంగళవారం రోజుంతా పార్టీ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా బూత్ కమిటీల అధ్యక్షులు, కీలక నేతలను సమావేశం కానున్నారు. ఉదయం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12.30గంటలకు సికింద్రాబాద్ ఇంపిరియల్ గార్డెన్‌లో సోషల్ మీడియా వారియర్స్‌తో భేటి అవుతారు. ఆ తరువాత 2 గంటలకు ఎల్‌బి స్టేడియం చేరుకుంటారు. అక్కడ విజయసంకల్ప సమ్మేళనంతో రాష్ట్ర బూత్ కమిటీల బాధ్యుతలతో సమావేశం అవుతారు.

# అమల్లోకి సిఎఎ

>> కొన్ని బిజెపియేతర రాష్ట్రాలు సిఎఎను తమ రాష్ట్రాల్లో అమలుచేయనీయబోమని నిర్ణయాలుప్రకటించాయి. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌నుంచి వచ్చిన ముస్లిమేతర పౌరులకు ఎలాంటి ధృవీకరణపత్రాలు లేకపోయినా, గడువు ముగిసినా వారు భారత పౌరసత్వంకోసం దరఖాస్తుచేసుకోడానికి అర్హులని ఈచట్టంచెపుతోంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకుంటే భారత పౌరసత్వం అందిస్తారు. ఈ సిఎఎఓ బిల్లును ముందు 2016లోనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులోప్రవేశపెట్టింది. అప్పుడు ఎన్డీలో మిత్రపంగా ఉన్న అసోం గణపరిషత్‌పార్టీసహా అన్ని విపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అలాగే 2014 డిసెంబరు 31వ తేదీ లోపు భారత్‌కు వలసవచ్చినమతపరమైన మైనార్టీలకు ఆరేళ్లలోపుపౌరసత్వం ఇస్తారు. అయితే వలసదారులు భారత్‌లో కనీసం 11 ఏళ్లు ఉండాలన్న నిబంధనను ఐదేళ్లకు తగ్గించారు. విదేశాలనుంచి వలసవచ్చినవారికి పౌరసత్వం ఇచ్చేందుకు ఇలా మతాన్ని ప్రాతిపదికగా తీసుకోనుండటం మనదేశంలో ఇదే తొలిసారి. ఇక సిఎఎపరిధిలోముస్లింలను చేర్చకపోవడం కూడా తీవ్ర వివాదాస్పదంగా మారింది.

**గజిట్ విడుదలప్రకారం ఈ కొత్తచట్టంలో..**

- హిందువులు, జైడులు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలు 2014 డిసెంబరు 31వ తేదీకి ముందు వచ్చి ఉన్నవారై ఉండాలి. వీరు బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్ దేశాలనుంచి వలసవచ్చినవారై ఉండాలి.
- గడచిన 14 ఏళ్లలో కనీసం ఐదేళ్లు అయినా ఉండాలి. అదికూడా గత ఏడాది కచ్చితంగా దేశంలోనే నివసిస్తూ ఉన్నవారై ఉండాలి. వాస్తవానికి 11 ఏళ్లపాటు ఉండాలన్న నిబంధన ఉన్నా ఇపుడు ఐదేళ్లకు సడలించారు.
- అయితే ఈ పౌరసత్వ చట్టం అస్సాం, మేఘాలయ,మిజోరమ్, త్రిపుర రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలను మినహాయించింది. వీటిని రాజ్యాంగంలోని ఆరో అధికరణంలో చేర్చి ఉన్నందున అస్సాంలోని కార్బి ఆంగ్లాంగ్, మేఘాలయిలోని గారో హిల్స్, మిజోరమ్‌లోని చక్మాజిల్లా త్రిపురలోని ఇతర గిరిజన ప్రాంతాలకు ఈ చట్టం మినహాయింపునిచ్చింది.
- ముస్లింలను ఈ చట్టంలో చేర్చకపోవడాన్ని ఇప్పటికీ ఆ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అయితే ఉగ్రవాద విధ్వంసక చర్యల పాత్ర పొరుగునుంచే ఎక్కువ ఉంటున్నందున ప్రత్యేకించి ఈమూడు దేశాల్లోని ఈ వర్గాన్ని సిఎఎ పరిధిలోకి తీసుకురాలేదని తెలుస్తోంది.
- గడచిన నాలుగేళ్లలో అనేకసార్లు పొడిగిస్తూ వచ్చినతర్వాత ఇపుడు కొత్త చట్టం అమలులో రెండుమూడురోజుల్లోనే హడావుడిగా ఎన్నికలకోసం ప్రకటించిందని ప్రధాన విపక్షాలన్నీ ధ్వజమెత్తుతున్నాయి. అయితే వీటిని ఎన్డీయే ప్రభుత్వం కొట్టిపారేసింది.
- బెంగాల్‌లోప్రత్యేకించి సిఎఎ, ఎన్ఆర్‌సి, ఎన్‌పిఆర్ వంటివి సున్నితమైన అంశాలని, కేవలం బెంగాల్‌కే కాకుండా ఈశాన్యప్రాంతంలో అశాంతిని రేకెత్తించే అంశాలని టిఎంసి అధినేత్రి సిఎం మమతా బెనర్జీ విమర్శించారు.
- పౌరసత్వ సవరణ చట్టాన్ని రెండుమూడురోజుల్లోనే అమలుకు తీసుకువస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇటీవలిపర్యటనల్లో చెపుతున్న సంగతి కూడా తెలిసిందే.

**పలుచోట్ల కట్టుదిట్టమైన భద్రత**

సిఎఎ నిబంధనలను కేంద్ర హోంశాఖనోటిఫై చేయడంతో ఢిల్లీలో పలు చోట్లభద్రతను కట్టుదిట్టం చేసారు. ఈశాన్య ఢిల్లీలోని షాహీన్‌బాగ్, జామియా, ఇతర సున్నిత ప్రాంతాల్లో భారీగా పోలీసులను మొహరించారు. పోలీసులతో పాటు పారా మిలిటరీ బలగాలను కొన్నిచోట్ల మొహరించారు. సిఎఎ ఎన్నార్సీ కి వ్యతిరేకాందోళనల్లో 2020లో ఢిల్లీలో మతపరమైన ఘర్షణలు తీవ్రస్థాయిలో జరిగాయి. పారామిలిటరీ బలగాలతో కలిసి రాత్రిపూట నిఘానను ముమ్మరంచేసామని, శాంతిభద్రతలను ఉల్లంఘిచేలా ఎవరినీ అనుమతించబోమని డిసిపి జోయ్ టిర్కీ పేర్కొన్నారు.





సోమవారం యాదాద్రిలో లక్ష్మీనరసింహస్వామిని, భద్రాచలంలో సీతారామచంద్రస్వామిని దర్శించుకొన్న సిఎం రేవంత్, మంత్రులు

# 4,50,000 ఇందిరమ్మ ఇళ్లు

>> చేస్తున్నట్లు ప్రకటించారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పేరుతో కేసిఆర్ ఓట్ల వ్యాపారం చేశారని విమర్శించారు. పదేండ్లు చెప్పిన కథనే మళ్ళీ మళ్ళీ చెప్పి తెలంగాణ ప్రజలను కేసిఆర్ మోసం చేశారని అన్నారు. అందుకే కేసిఆర్ పాలనను ప్రజలు బొంద పెట్టి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్‌కు ఒక బలమైన బంధం ఉందని అందుకే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఖమ్మం జిల్లాలో ప్రారంభించామని తెలిపారు.

రూ.500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేదలకు 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. పేదలు ఇండ్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు అందించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించినట్లు తెలిపారు. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కేలా చూస్తామన్నారు. పేదలకు ఇండ్లు ఇస్తామన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇండ్లు ఇచ్చిందో చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతులను బలి తీసుకున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం కాదా అని ఆయన ప్రశ్నించారు. పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. అంతకు ముందు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి రాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు డా.తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, మట్టా రాఘమై, పాయం వెంకటేశ్వర్లు, కూనంనేని సాంబశివరావు, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఐజీ రంగనాథ్, జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల, ఎస్పీ రోహిత్‌రాజ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్‌ఎస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

## ప్రాజెక్టుల పేరుతో కెసిఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుంది: సిఎం రేవంత్

**పినపాక, ప్రభాతవార్త, మార్చి 11:** చీకటి ఒప్పందాలతో తెలంగాణ ప్రజల ఆశలను, ఆకాంక్షలను బొందపెట్టి పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించాలనుకుంటున్న మోడీ, కేడీలకు తెలంగాణ ప్రజానీకం బుద్ధి చెప్పాల్సిన తరుణం ఆసన్నమైందని, కాంగ్రెస్ ఎంపీలను అత్యధిక సంఖ్యలో గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపు ఇచ్చారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభాన్ని పురస్కరించుకుని పినపాక నియోజకవర్గం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణం వేదికగా కాంగ్రెస్ పార్టీ ప్రజాదీవెన సభ నిర్వహించింది. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలోని మంత్రులు హాజరై ప్రసంగించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలో పథకం ప్రారంభించిన అనంతరం పినపాక నియోజకవర్గం మణుగూరులో జరిగిన ప్రజాదీవెన సభలో పాల్గొన్నారు. సభకు హాజరైన అశేష జనవాహిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. 6 దశాబ్దాల తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి 1969లో పురుడుపోసిన ఖమ్మం జిల్లా గడ్డకు, ఆత్మబలిదానాలు చేసిన వేలాది మంది యువత త్యాగాలకు చెలించి కాంగ్రెస్ అధినేత్రి సోనియగాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన నేపథ్యంలో ఆలస్యంగానైనా పార్టీ రుణం తీర్చుకునేందుకు ఖమ్మం గడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం చేసిన కృషిని పార్టీ ఎన్నటికీ మరువబోదని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని కొల్లగొట్టి బిల్లా, రంగాల మాదిరి దొంగల్లా ప్రజాధనాన్ని దోచుకుని బీఆర్ఎస్ అంటేనే బిల్లా, రంగా సమితిగా మార్చిన కేటీఆర్, హరీష్ రావులు ఈ రోజు కాంగ్రెస్‌ను విమర్శిస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌ను చార్లెస్ శోభరాజ్‌తో పోల్చిన సిఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ హయాంలో మేడిగడ్డ, అన్నారం, సీతారామా ప్రాజెక్టులపేరుతో జరిగిన దోపిడిపై విరుచుకుపడ్డారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు సత్తా లేదా అని ఎద్దేవ చేశారు. ఇదంతా లోపాయికారి ఒప్పందం కాదా అని అన్నారు. కలిసి బహిరంగ ప్రకటనలు చేస్తే తెలంగాణ ప్రజలు చెప్పుతో కొడతారని బీజేపీ, బీఆర్ఎస్‌లు చీకట్లో అలాయిబలాయి చేసుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సభలో మాట్లాడిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇందిరమ్మ ఇళ్ల పథకం అభయ హస్తంలోని కీలకమైన పథకంగా పేర్కొన్నారు. ఈ ప్రజాదీవెన సభలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్, దనసరి అనసూర్య(సీతక్క), కొండాసురేఖ, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు,ఆదినారాయణ,వెంకట్రావ్, కోరంకనకయ్య,రాందాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:11/03/24

| DAY - SINGAM SERIES Dr No:230 | DAY - KUIL SERIES Dr No:230 |
|---|---|
| 1st Prize Rs.100000/- 953806 | 1st Prize Rs.100000/- 124795 |
| 2nd Prize Rs.7000/- 82954 | 2nd Prize Rs.7000/- 91571 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05831 18746 24556 53085 59712 | 07636 11567 16217 28502 32417 |
| 68858 74927 78237 88083 97875 | 60177 82177 97505 98515 99722 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2381 4159 4605 5266 5669 7765 8220 | 0654 0728 1718 1780 2668 2744 5583 |
| 8458 9172 9518 | 6389 6516 7959 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0958 2488 2522 2753 2783 5777 5968 | 1085 2059 2232 2614 5624 6858 7195 |
| 6663 8514 9866 | 7877 8321 9999 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0111 0891 2904 4371 6329 8099 9260 | 0137 1153 2522 4960 6686 7845 9058 |
| 0119 1237 2949 4552 6428 8165 9370 | 0234 1169 2773 5066 6704 7882 9061 |
| 0133 1342 3068 4768 6449 8194 9513 | 0303 1255 3723 5090 6810 7935 9171 |
| 0216 1393 3181 4862 6651 8304 9677 | 0351 1362 3733 5227 6873 7965 9219 |
| 0228 1470 3213 4956 6704 8314 9745 | 0566 1379 3886 5266 6919 8002 9221 |
| 0300 1526 3253 4966 6837 8337 9771 | 0772 1438 3917 5356 6920 8006 9259 |
| 0389 1772 3428 5273 6915 8355 9782 | 0785 1480 3920 5380 7214 8111 9452 |
| 0403 1883 3653 5410 6972 8387 9784 | 0841 1552 3963 5469 7299 8250 9931 |
| 0492 1999 3667 5658 7313 8551 9938 | 0898 1568 3971 5550 7341 8537 9956 |
| 0653 2040 3766 5675 7418 8722 9950 | 0952 1728 4140 5872 7449 8597 9989 |
| 0669 2518 3796 5697 7511 8752 | 0968 1837 4337 5966 7526 8608 |
| 0688 2519 4070 5727 7519 8767 | 0969 1897 4352 6050 7678 8610 |
| 0759 2537 4072 5819 7678 9059 | 1015 2003 4522 6127 7795 9006 |
| 0806 2549 4348 5973 8028 9159 | 1059 2130 4803 6420 7803 9040 |
| 0820 2859 4357 6090 8076 9227 | 1112 2312 4939 6508 7809 9054 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:11/03/24

| DAY - ROSA SERIES Dr No:230 | DAY - DEAR SERIES Dr No:230 |
|---|---|
| 1st Prize Rs.100000/- 453368 | 1st Prize Rs.100000/- 244979 |
| 2nd Prize Rs.7000/- 47461 | 2nd Prize Rs.7000/- 27324 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22663 28717 30007 37345 48563 | 18494 20030 27149 43443 50548 |
| 61333 62745 71884 71938 83261 | 51137 83466 86483 93351 96401 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1917 2331 3238 3521 4001 4249 5156 | 0603 0894 1629 3140 4204 4766 5554 |
| 5350 8432 8881 | 5866 7061 8388 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0273 2021 4279 4636 6388 6833 7386 | 1123 1329 1558 2626 3422 5502 6737 |
| 7388 7974 8916 | 7651 8382 8836 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0202 1800 3361 4472 6732 8050 9036 | 0080 2241 3148 4457 6062 7982 8996 |
| 0275 1877 3435 4566 6831 8187 9045 | 0127 2286 3156 4490 6100 8148 9031 |
| 0586 1962 3470 4643 6932 8227 9051 | 0155 2347 3468 4515 6159 8190 9408 |
| 0614 2036 3593 4858 7019 8309 9225 | 0209 2400 3658 4566 6166 8327 9421 |
| 0714 2055 3635 5474 7026 8422 9569 | 0356 2489 3672 4769 6300 8391 9549 |
| 0801 2318 3655 5715 7040 8451 9584 | 0869 2516 3704 4911 6365 8551 9695 |
| 1015 2483 3725 5801 7104 8531 9673 | 0904 2525 3815 4926 6504 8568 9736 |
| 1021 2557 3953 5873 7174 8579 9719 | 1320 2715 3843 5054 6726 8581 9819 |
| 1031 2579 4117 5897 7178 8611 9740 | 1403 2740 3875 5149 7064 8676 9882 |
| 1164 2603 4151 6312 7219 8649 9993 | 1432 2786 3878 5224 7113 8683 9913 |
| 1169 2687 4330 6314 7414 8662 | 1604 2841 4040 5353 7139 8753 |
| 1330 2748 4338 6367 7487 8712 | 1619 2887 4072 5489 7496 8785 |
| 1410 2794 4358 6550 7609 8894 | 1637 2918 4105 5602 7587 8819 |
| 1570 2970 4384 6716 7639 8899 | 1879 2968 4443 5792 7592 8877 |
| 1729 3111 4455 6726 7730 8964 | 2053 3077 4448 6007 7973 8995 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:11/03/24

| DAY - THANGAM SERIES Dr No:230 | DAY - VAIRAM SERIES Dr No:89 |
|---|---|
| 1st Prize Rs.100000/- 351227 | 1st Prize Rs.50000/- 513642 |
| 2nd Prize Rs.7000/- 19864 | 2nd Prize Rs.7000/- 74623 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18631 28433 29404 35371 45061 | 01388 26071 48058 56864 57391 |
| 64116 67561 70846 78149 79484 | 68844 70596 72561 83583 91909 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3398 3526 4744 4883 5407 6614 8321 | 0279 0542 0988 2215 3904 4766 6289 |
| 8713 9546 9911 | 6945 9383 9595 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0154 0778 1286 2847 3454 4780 4819 | 0464 0552 1100 1831 3471 4943 4970 |
| 5019 9147 9366 | 7406 7558 9778 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1266 2709 4260 5750 7521 9099 | 0041 1713 2448 4517 6408 7424 8829 |
| 0037 1271 2802 4309 5844 7700 9129 | 0176 1839 2591 4531 6422 7516 8964 |
| 0097 1299 2943 4556 6097 7766 9230 | 0256 1942 2672 4588 6509 7541 8987 |
| 0124 1453 2990 4607 6254 7797 9260 | 0317 1945 2975 4860 6537 7662 9240 |
| 0239 1523 3123 4699 6388 8231 9307 | 0450 1955 3226 5114 6702 7883 9551 |
| 0360 1612 3307 4768 6637 8255 9472 | 0800 1969 3255 5139 6806 8016 9577 |
| 0487 1690 3608 4927 6764 8259 9537 | 0948 2003 3342 5204 6881 8176 9655 |
| 0595 1717 3621 4982 6948 8335 9638 | 0995 2065 3399 5215 6889 8192 9881 |
| 0952 2089 3688 5004 7005 8553 9671 | 1131 2098 3624 5224 6931 8273 9960 |
| 1032 2149 3853 5063 7012 8579 9768 | 1362 2117 3909 5250 7174 8311 9979 |
| 1087 2204 3859 5131 7057 8676 | 1444 2297 4175 5456 7285 8419 |
| 1102 2377 3927 5354 7082 8681 | 1451 2346 4192 5484 7330 8548 |
| 1113 2427 3963 5378 7219 8788 | 1460 2379 4233 5502 7365 8558 |
| 1249 2540 3977 5448 7265 8872 | 1528 2398 4244 6249 7415 8621 |
| 1264 2692 4173 5656 7356 8950 | 1633 2412 4363 6321 7422 8672 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:11/03/24

| DAY - NALLANERAM SERIES Dr No:230 | DAY - MANI SERIES Dr No:89 |
|---|---|
| 1st Prize Rs.50000/- 734206 | 1st Prize Rs.50000/- 843111 |
| 2nd Prize Rs.7000/- 62805 | 2nd Prize Rs.7000/- 42339 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14385 20992 28934 53793 63612 | 00012 07609 08684 17551 24649 |
| 74322 80081 83770 84059 92241 | 27162 34650 35179 43551 93188 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0206 0582 0857 1322 4849 5111 5798 | 0846 1393 3535 6886 6946 6982 7075 |
| 6487 8828 8940 | 7123 8202 8482 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1162 2959 3133 4274 6191 6920 7481 | 0121 1364 2364 4944 5271 6596 7334 |
| 8540 8691 9078 | 7560 8301 8833 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0131 1647 3858 5026 6019 7113 9087 | 0018 1336 3335 4300 6021 7570 9284 |
| 0342 1880 3922 5175 6030 7388 9121 | 0083 1630 3379 4301 6137 7693 9290 |
| 0382 2184 3932 5196 6060 7411 9127 | 0305 1780 3421 4486 6158 7933 9422 |
| 0557 2271 3992 5214 6069 7560 9320 | 0467 2011 3457 4665 6182 7943 9495 |
| 0602 2297 4002 5224 6075 7628 9350 | 0522 2024 3529 4742 6300 8067 9528 |
| 0632 2320 4056 5234 6216 7670 9468 | 0728 2087 3647 4885 6418 8325 9631 |
| 0653 2514 4096 5246 6279 7719 9702 | 0827 2193 3710 5016 6424 8423 9756 |
| 0730 2529 4142 5265 6379 7789 9753 | 0967 2346 3809 5125 6563 8541 9863 |
| 0733 2624 4163 5326 6584 7951 9854 | 0993 2469 3825 5157 6696 8676 9922 |
| 0749 2735 4193 5379 6627 7995 9930 | 1032 2500 3917 5192 6701 8704 9931 |
| 1013 3027 4297 5570 6706 8254 | 1145 2573 4049 5202 6880 8711 |
| 1334 3232 4309 5603 6737 8417 | 1155 2583 4066 5406 6978 8992 |
| 1362 3369 4335 5775 6844 8611 | 1236 2678 4089 5731 7271 8994 |
| 1394 3677 4456 5815 6955 8993 | 1239 3045 4220 5751 7455 9189 |
| 1450 3678 4629 5817 6976 9058 | 1288 3183 4287 5755 7513 9193 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:11/03/24

| DAY - KUMARAN SERIES Dr No:230 | DAY - VISHNU SERIES Dr No:230 |
|---|---|
| 1st Prize Rs.50000/- 638173 | 1st Prize Rs.50000/- 263232 |
| 2nd Prize Rs.7000/- 74934 | 2nd Prize Rs.7000/- 83325 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16704 21391 29848 37790 41593 | 02083 16049 21922 27372 40962 |
| 51043 60202 72582 81715 82601 | 64410 69860 78615 83743 88820 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0249 0732 1037 1874 1884 2583 6126 | 1538 2127 2165 2230 3164 4858 5611 |
| 6666 8376 9925 | 6007 6763 9203 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2929 3644 4265 5310 5539 5639 5986 | 2000 2130 2891 6212 6315 6611 7822 |
| 6125 6723 7864 | 9173 9450 9641 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0133 1427 3503 4988 5880 6967 8970 | 0037 1778 2968 4628 6130 7381 8704 |
| 0170 1546 3548 5061 5923 6988 9135 | 0041 1787 2976 4918 6200 7522 8788 |
| 0282 1711 3734 5083 6048 6993 9394 | 0084 1796 3152 5175 6294 7585 8863 |
| 0366 1735 3831 5099 6058 7147 9490 | 0107 1845 3346 5236 6371 7636 8883 |
| 0448 1780 3853 5134 6080 7587 9602 | 0170 1857 3506 5319 6464 7707 8916 |
| 0597 1807 3863 5280 6172 7842 9609 | 0308 1896 3585 5517 6499 7859 8989 |
| 0760 2050 3929 5300 6218 7857 9610 | 0475 1932 3863 5597 6528 7893 9015 |
| 0795 2144 3931 5438 6449 7902 9670 | 0586 1945 3954 5699 6922 7946 9089 |
| 0837 2319 4089 5546 6487 8093 9762 | 0670 2081 4116 5707 6952 7971 9410 |
| 0991 2332 4143 5548 6563 8145 9858 | 0703 2174 4197 5886 7026 8024 9440 |
| 1034 2388 4187 5567 6619 8539 | 0805 2197 4282 5983 7273 8175 |
| 1121 2425 4365 5605 6717 8575 | 0812 2360 4365 6027 7279 8362 |
| 1136 3073 4712 5606 6771 8660 | 1078 2374 4397 6037 7357 8549 |
| 1150 3216 4870 5707 6848 8712 | 1439 2673 4437 6081 7360 8627 |
| 1186 3432 4972 5727 6924 8949 | 1700 2816 4621 6127 7363 8629 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:11/03/24

| DAY - SWARNALAXMI SERIES Dr No:230 | DAY - LION SERIES Dr No:89 |
|---|---|
| 1st Prize Rs.50000/- 258903 | 1st Prize Rs.50000/- 768124 |
| 2nd Prize Rs.7000/- 93329 | 2nd Prize Rs.7000/- 92138 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14121 25263 25608 36242 36754 | 13316 13727 24447 35933 46671 |
| 47195 58189 69603 71624 82889 | 57718 68989 79172 81752 92869 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0261 0520 2448 4081 4892 6431 6869 | 1726 1832 5000 5232 5772 7459 7793 |
| 7179 8486 8888 | 9085 9550 9989 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0457 1476 1760 1803 3999 5870 6331 | 0824 1922 2321 2661 3328 4756 6191 |
| 6512 7405 8814 | 6321 7243 7532 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0160 1338 2232 3887 5352 8171 9349 | 0096 1208 3080 4787 5745 7496 9275 |
| 0176 1339 2361 3966 5666 8180 9447 | 0150 1317 3158 4800 5932 7587 9289 |
| 0198 1374 2570 3976 6028 8221 9469 | 0335 1325 3496 4894 6112 7694 9293 |
| 0237 1421 2666 4109 6384 8310 9607 | 0404 1703 3577 4962 6356 7727 9319 |
| 0391 1528 2672 4125 6537 8464 9610 | 0526 2077 3579 5305 6515 7842 9394 |
| 0519 1626 2881 4147 6593 8506 9664 | 0538 2103 3992 5352 6562 7877 9548 |
| 0545 1692 2974 4183 6636 8701 9670 | 0550 2214 4104 5375 6601 7948 9633 |
| 0739 1720 3058 4188 6751 8716 9724 | 0562 2294 4117 5534 6625 8142 9767 |
| 0789 1825 3161 4439 6818 8800 9894 | 0760 2393 4207 5552 6699 8436 9786 |
| 1144 1834 3241 4440 6919 8823 9945 | 0850 2507 4333 5560 6846 8510 9843 |
| 1203 1842 3262 4824 7114 8828 | 0851 2589 4361 5594 6969 8580 |
| 1222 1939 3408 4920 7436 8912 | 1023 2705 4563 5630 7001 8720 |
| 1241 2131 3656 5064 7763 9018 | 1076 2726 4675 5652 7207 8882 |
| 1243 2143 3675 5168 7829 9034 | 1092 3026 4705 5659 7351 9032 |
| 1257 2153 3871 5297 7876 9339 | 1126 3031 4710 5669 7391 9208 |

# మా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను ఆమోదించండి

## గవర్నర్‌ను కలిసిన దాసోజు, సత్యనారాయణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి11:** తమ ఎంఎల్‌సి అభ్యర్థిత్వాలను ఆమోదించాలని బిఆర్‌ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్,కుర్రా సత్యనారాయణ గవర్నర్ తమిళిసైకి విజ్ఞప్తి చేశారు. సోమవారం రాజ్‌భవన్‌లో ఈ మేరకు గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని వారు గవర్నర్‌ను కోరారు.తాము వివిధ వర్గాలకు అందించిన సామాజికసేవలను ఈ సందర్భంగా గవర్నర్‌దృష్టికి తెచ్చారు.అనంతరం రాజ్‌భవన్ గేటు దగ్గర నమస్కారం పెడుతూ వెనుతిరిగారు.

# ఎన్నికల బాండ్ల సమాచారం నేడు ఇవ్వాల్సిందే

>> తీర్పును వెలువరించింది. ఎన్నికలబాండ్ల స్కీంను రద్దుచేస్తూ ఇప్పటివరకూ జారీచేసిన బాండ్ల వివరాలను మార్చి 13వ తేదీలోపు వెల్లడించాలని ఎన్నికల సంఘాన్ని కూడా ప్రకటించింది. మరికొంత గడువు కావాలన్న ఎస్‌బిఐ విజ్ఞప్తిని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక తిరస్కరించింది. పిటిషనర్లు ఈ ఎన్నికల బాండ్ల స్కీంను తీవ్రంగా వ్యతిరేకించాయి. 2017లోప్రవేశపట్టిన ఈస్కీం పక్షపాత, సంపన్నుల స్వార్థప్రయోజనాలకోసం కూడా ఉంటుందని వాదించింది.ఎస్బీఐ తరపున సీనియర్ న్యాయవాది హరీష్‌సాల్వే తన వాదనలను వినిపించారు. బ్యాంకు తన ప్రామాణిక విధానాలను అనుసరించిందని తన కోర్‌బ్యాంకింగ్ వ్యవస్థకు అదనంగా ఈ వ్యవస్థను ఏర్పాటుచేసిందన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారంసేకరిస్తున్నామని, మరికొంత సమయం ఇవ్వాలనికోరారు. బ్యాంకు పరంగా ఈ విరాళాల వ్యవస్థను గోప్యంగా ఉంచాలని నిర్ణయించామన్నారు. దీనిపై ఐదుగురుసభ్యుల ధర్మాసనంలో ఉన్న చీఫ్‌జస్టిస్ వైవిచంద్రచూడ్ మాట్లాడుతూ ముంబయి బ్యాంకులో సీల్డ్‌కవర్‌లో ఈ దాతల వివరాలు ఉంచారని కూడా వెల్లడించారు. జస్టిస్ సంజీవ్‌ఖన్నా మాట్లాడుతూ మీరు చేయాల్సిందల్లా సీల్డ్‌కవర్‌ను తెరవడమేనని, ఆ తర్వాత వివరాలన్నీ వెల్లడవుతాయన్నారు. మావద్ద పూర్తి వివరాలున్నాయని,ఎవరుబాండ్లుకొనుగోలుచేసారు? ఎక్కడినుంచిఈసొమ్ములువచ్చాయన్న వివరాలు ఉన్నాయన్నారు.

# మునుగుతుందా! తేలుతుందా?

>> కారణం అయింది. మేడిగడ్డ బారేజి ఏడవ బ్లాక్ కింద వున్న భూభౌతికస్థితి కారణంగా సెకాంట్‌పైల్ విఫలమైంది.మిగితా బ్లాక్‌లకు విస్తరిస్తుందని ఊహాజనితమైన వాదనలకు ఎన్‌డిఎస్‌ఏ నిపుణులు కూడా శాస్త్రీయంగా నిర్ధారణతో తెలంగాణ ప్రజలకు వివరించడంలో పూర్తిగా విఫలమైనారు. ఏదీ ఏమైనా ఎన్‌డిఎస్‌ఎ నిపుణులు ఇచ్చే మధ్యంతర నివేదికతో నిర్ణయానికి రావాలని అందరు ఒకే చోట వచ్చి ఆగిపోతున్నారు. మరో రెండు నెలలలో నైరుతి ఋతుపవనాలు ప్రవేశించనున్నాయి. దీని కంటే ముందు ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటి తాత్కాలికమరమ్మతుపై తన అభిప్రాయం చెబితే కనీసం వచ్చే ఖరీఫ్‌కు సాగునీరు అందించడానికి వీలవుతుంది. మేడిగడ్డ కుంగడం, అన్నారం బ్యారేజికి బుంగలు పడటంతో ఎన్‌డిఎస్‌ఏ సలహామేరకు అందులో నిల్వ ఉన్న నీటిని గేట్లు ఎత్తి కిందికి వదిలారు. గోదావరి బెల్ట్‌లో ఆనాటి నుంచి భూగర్భజలాలు సగటున 8.5మిటర్ల లోతుకు పడిపోయాంఎ. దీనితో యాసంగి పంటలకు నీళ్ళు లేక ఎండుతున్నాయి. మరోవైపు తాగడానికి కూడా ఫ్రిబవరి 2వ వారం నుంచి ఎద్దడి ఏర్పడింది. కాళేశ్వరం మరమ్మతుపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బిఆర్‌ఎస్ నాయకుల రాజకీయపార్టీల విన్యాసాలు చూసి ఉత్తర తెలంగాణలోని రైతాంగంలో నైరాశ్యం అలుముకుంది. గత ఆరు ఏళ్ళుగా నీటికోసం పాట్లు పడని రైతాంగం ఇప్పుడు రోడ్లపై వచ్చి ధర్నాలు చేస్తున్నది. హసన్‌పర్తి వద్ద రైతులు కరీంనగర్ హన్మకొండ రోడ్డుపై గంటలపాటు నిరసన తెలిపారు. సిద్దిపేట జిల్లా రామునిపట్ల రైతులు రాజీవ్ రహదారిపై ఆందోళన చేశారు.పంట పొలాలను రక్షించుకోవడానికి ఆఘమేఘాలతో బోర్లు వేసుకుంటున్నారు.నిజామ్‌పేట చెల్మడ మండలం రైతు ఆకుల మహేందర్ కాళేశ్వరం నీళ్ళ విలువ ఇప్పుడు తెలిసిందని తన బోరు ఎండిపోవడంతో పొలం ఎండినదని ఆవేదన చెందారు. ఎస్సారెస్పీ స్టేజ్ -2 చివరి ఆయకట్టు వుండే ఉమ్మడినల్లగొండ జిల్లా రామన్నపేట ప్రాంతంలో నిన్నమొన్నటి వరకు పుష్కలంగా నీరు లభించడంతో అదే ధీమాతో యాసంగి సాగు చేసిన రైతులు ఇప్పుడు ట్యాంకర్లతో సాగునీటిని రవాణా చేసుకోవాల్సి వస్తున్నది.నల్లగొండ జిల్లా కేరాజుపల్లి,పాలకవీడు శూన్యపహాడ్‌లో కరువు ఛాయలు అలుముకున్నాయి. గత ఐదేళ్ళలో కాళేశ్వరం నుంచి యేడాదికి సగటున 40టిఎంసిలు ఎత్తి పోశారు. ఇందులో 15 టిఎంసిలు గోదావరి (మేడిగడ్డ) నుంచి గోదావరి(ఎల్లంపల్లి)లోకి ఎత్తిపోయడం వల్ల ఎగువ నుంచి వరద రావడంతో ఎత్తిపోసిననీళ్ళు మళ్ళీ సముద్రంలోనే విడుదలచేశారు. ఎన్‌డిఎస్‌ఏ మధ్యంతర నివేదిక ఆధారంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వంలోని మంత్రుల కూడా అభిప్రాయడుతుంటే మరికొందరు మంత్రులు తుమ్మడిహట్టిలో 148 ఎఫ్ఆర్‌ఎల్ ఎత్తులో కొత్త ప్రాజెక్టు కట్టుకోవాలంటున్నారు. తుమ్మడిహట్టి నుంచి రెండు టిఎంసిల నీటిని తరలించే సామర్థ్యంతో 71కి.మి నిడివి కాలువ తవ్వినారు. దానిని జయపూర్ వాగు వరకు తీసుకొచి గ్రావిటిద్వారా ఎల్లంపల్లికి నీటిని తరలించవచ్చని కాళేశ్వరం ప్రాజెక్టును ఆది నుంచి వ్యతిరేకించే ఇంజనీర్లు కూడా అభిప్రాయ పడుతున్నారు. తుమ్మడిహట్టి వద్ద బారేజ్ కడితే తక్కువ ఖర్చుతో సుమారు వంద టిఎంసిలు నీరు తోడుకోవచ్చని చేవెళ్ళ వరకు సాగు,తాగునీరుకు ఢోకా వుండదని మరికొంత మంది నిపుణులు వాదిస్తున్నారు. కాళేశ్వరం అధికారులు చూపుతున్న గణాంకాల ప్రకారం ఈ ఐదేళ్ళలో వంద టిఎంసిల నీరు అనంతరసాగర్, రంగనాయకసాగర్,కొండపోచమ్మ, మల్లన్న సాగర్‌జలాశయాలకు తరలించడంతో పాటు రివర్స్ పంపింగ్‌తో ఎస్సారెస్పీకి నీటిని తరలించినట్లు తెలుపుతున్నాయి. తాగు,సాగునీటి కొరత ఏర్పడటంతో ప్రజలు కూడా గత పాలకుల ప్రచారం వాస్తవమేకావొచ్చు అనే భ్రమల్లోకి జారుకుంటున్నారు. ఏదీ ఏమైనా తాత్కాలికంగానైనా మేడిగడ్డ బారేజ్ మరమ్మతు చేయాలనిరైతాంగం కోరుకుంటున్నది.

## వారం - వర్జ్యం

తేది: 12-03-2024,మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
విదియ ఉ 7:54,తదియ పూర్తి
రేవతి రా 8:29 వ,ఉ 09:46 -11:12,
దు:ఉ 08:51 - 09:39, 2) రా 11:12-12:00
శుభసమయం ఉ.5:30-6:30,
రాహుకాలం - మ . 03:00-4:30 వరకు

## వార్తాఫలం

**మేషం**:ప్రయాణాలలో నూతన మిత్రులపరిచయాలుకలుగును. పోటీ పరీక్షల్లో పాల్గొంటారు.

**వృషభ**: కాంట్రాక్టులు పొందుతారు.సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం**:బంధువుల నుంచి విలువైన సమాచారం అందుతుంది. శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**కర్కాటకం**: విందు, వినోదాలలో పాల్గొంటారు.నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**సింహం**: సంతానంతో కలిసి ఆనందంగా గడుపుతారు.పాత బాకీలు తీరుస్తారు.

**కన్య**: : కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ధన లాభం.

**తుల** : అరుదైన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తాయి.నూతన వస్తు, వస్త్ర కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం**:ముఖ్యమైన వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. సూటిగా నడుచుకుంటారు.

**ధనుస్సు**: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

**మకరం** :నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.కాంట్రాక్టులు పొందుతారు.

**కుంభం**:దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**మీనం** :దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. వస్త్ర లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తెలుగు రాష్ట్రాల మధ్య మూడో వందేభారత్

## నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**హైదరాబాద్, మార్చి 11 ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య 3వ వందేభారత్ రైలును ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య రెండో వందేభారత్ రైలును మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోడి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు రూ.85వేల కోట్ల విలువైన పలు రైల్వే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈనెల 13వ తేది నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. వందే భారత్ రైలులతో పాటు 55 వన్ స్టేషన్-వన్ ప్రాడక్టు స్టాల్స్, 3 పిఎం గతి శక్తి కార్గో టెర్మినల్స్, 4 గూడ్స్ షెడ్స్, ఒక పిఎం జన్ ఔషధి కేంద్రం, రెండు రైల్ కోచ్ రెస్టారెంట్లు, ఖాజీపేట-బల్లార్షా, ఖాజీపేట- విజయవాడ మధ్య నిర్మిస్తున్న 3వ లైన్‌లో రెండు మార్గాలలోని, రెండు సెక్షన్‌లలో పూర్తయిన ట్రాక్‌లను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేయడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్రమోడి, రైల్వే మంత్రిఅశ్వినీ వైష్ణవ్‌లకుకృతజ్ఞతలు తెలిపారు.

# అగ్ని-5 దివ్యాస్త్రం సక్సెస్

>> విజయవంతం అయ్యాయి. మిషన్ దివ్యాస్త్రపేరిట రూపొందించిన ఈ క్షిపణి ప్రయోగించిన వెంటనే విభిన్న ధృవాల్లోకి వెళ్లి లక్ష్యాన్ని ఛేదించి విధ్వంసంచేస్తుంది. భారత అణుపాటవానికి నిదర్శనంగా ఈ క్షిపణిని రూపొందించారు. పూర్తి అణుసామర్థ్యంతో ఉన్న అగ్ని-5 క్షిపణి స్వతంత్ర బహుళ లక్ష్య ప్రవేశిక వాహిక(ఎంఐఆర్‌వి)గా పనిచేస్తుంది. ఈ పరీక్షను మిషన్‌దివ్యాస్త్రగా కేంద్రంప్రకటించింది. మొట్టమొదటిసారిగా ఈ సాంకేతిక పరిజ్ఞానం పరీక్ష కూడా విజయవంతం అయింది. అంతేకాకుండా ఏకకాలంలో బహుళ వార్‌హెడ్‌ను విడుదలచేస్తూ ఒకే సారి లక్ష్యాలను ఛేదించుకుంటూ పోతాయి. రక్షణరంగంలో సరిహద్దుల్లేని టెక్నాలజీ ఇపుడు భారత్ సొంతం అయింది. క్షిపణిప్రయోగం విజయవంతం కావడంతోప్రధానిమోడీ డిఆర్డీఓ శాస్త్రవేత్తలను అభినందించారు. ఎంఐఆర్‌వి టెక్నాలజీతో రూపొందించిన ఈ అగ్ని-5 భారత అణుపాటవానికి నిదర్శనంగా నిలుస్తుందని కూడా ప్రకటించారు. తొలుత ఈ టెక్నాలజీని 1960లో అభివృద్ధిచేసారు. ఎంఐఆర్‌విలు ఖండాంతర క్షిపణి పేలోడ్‌లను కూడా ఒకే లాంచ్‌తో వార్‌హెడ్‌లను తీసుకెళతాయి. వాటిలోకూడా అణువార్‌హెడ్స్‌ను తీసుకెళ్లడం లో విస్తృత సామర్థ్యంతోపనిచేస్తాయి. విభిన్న కోణాల్లో లక్ష్యాలను స్వతంత్రంగానే నిర్దేశించుకుని ధ్వంసంచేస్తాయి. అమెరికా ఈ సాంకేతికతను మొదటి సారి అమలులోకి తెచ్చింది. 1968లో మినిట్‌మాన్-3ని ప్రయోగించింది. వాస్తవ వినియోగం మాత్రం 1970లో అమలులోకి వచ్చింది. ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానం వల్ల అనేక చిన్నపాటి వార్‌హెడ్‌ల స్థానంలో ఒకే భారీ క్షిపణిగా రూపొందుతుంది. ప్రత్యర్థి రక్షణరంగ వ్యవస్థలను నేరుగా ధ్వంసంచేసే సామర్థ్యంతో ఉంటుంది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, చైనా, ఇపుడు భారత్‌కూడా ఈ సాంకేతిక వ్యవస్థలున్న దేశాల జాబితాలో చేరింది.

## యాదాద్రిలో డిప్యూటీ సిఎంకు అవమానం!

### ప్రొటోకాల్ ప్రకారమే నడుచుకున్నాం: ఇఒ



యాదాద్రిలో సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి

**భువనగిరి, మార్చి 11, ప్రభాత వార్త:** యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహాస్వామి బ్రహోత్స వాల ప్రారంభోత్సవ సందర్భంగా తొలిసారిగా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి సహచర మంత్రులతో కలిసి సోమవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు ఆశీర్వచనం అందించే క్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని సోషల్ మీడియాలో అనేక మంది విమర్శలు చేశారు. ఆశీర్వచనం సమయంలో సిఎం దంపతులకు ఇరువైపులా స్థానిక మంత్రులైనా ఉత్తమ్, కోమట్‌రెడ్డి దేవస్థానం ఏర్పాటు చేసిన పీటలపై కూర్చొనగా ఇరువైపులా చివరన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ కింద కూర్చొన్నట్లుగా భక్తులకు కనిపించడంతో ఆలయ అధికారులు వివక్ష పాటించారనే ఆరోపణలు వచ్చాయి. కాగా, ప్రోటోకాల్ ప్రకారమే నడుచుకున్నామని, అవమానకర పద్ధతిలో గాని ఆలయ సిబ్బంది ప్రవర్తించలేదని తెలియజేశారు. డిప్యూటీసిఎం ఆశీనులైన పీట చిన్నస్థాయిలో ఉండటం వల్ల అటువంటి అనుమానం కలిగిందన్నారు. ప్రతి ఒక్కరిని గౌరవించే సాంప్రదాయం యాదగిరిగుట్ట అధికారులకు ఉందని, అర్థరహిత విమర్శలను ఎవరు నమ్మవద్దని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II HYDERABAD**
**TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD**

**0. A. No. 497 OF 2022**

Between:

M/s CANARA BANK (e- SYNDICATE BANK),M.G.ROAD-2 BRANCH ...Applicant

AND

M/s Challa Cables Pvt.Ltd, & others ...Respondents

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To.

1. M/s Challa Cables Pvt.Ltd, & others Rep. by its Managing Director Sri Challa Vighneswar Reddy S/o Sri Ch. Ramakrishna Reddy, Aged 53 Years Opp: Ahalda Engineers, Mahendra Satyam Lane Bahadurpally Village Qutbullapur Mandal,Ranga Reddy District - 500055 ... Defendant

Please take summon in the above OA No. 497 of 2022 filed by Canara Bank, M.G.ROAD-2 BRANCH before the DRT-II, Hyderabad for recovery of Rs.5,81,87,787/- against the Defendants. The Hon'ble Tribunal ordered summons to the Defendants by way of paper publication in "VARTHA" Telugu Daily newspaper and posted the same on 16.04.2024.

In accordance with Sub-Section 4 of Section 19 of the Act, you the Defendants are directed as under:

i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.

ii) To disclose particulars of assets other than properties and assets specified by Applicant under serial number 3A of the Original Application.

iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.

iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any other assets over which security interest is created and/or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.

v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with Bank or Financial Institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 16.04.2024 at 10:30 Am at Debts Recovery Tribunal-II Hyderabad, Ist Floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not begranted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of the Tribunal on this day of the 26th day of February, 2024.

Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

# యాదగిరీశుని బ్రహ్మోత్సవాల్లో సిఎం రేవంత్‌రెడ్డి

## సిఎం హోదాలో మొదటిసారి యాదాద్రి సందర్శన



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు పాల్గొనేందుకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గీత దంపతులు, ఇతర మంత్రులు విచ్చేసారు. వీరి పర్యటన మొత్తం 1:40 నిమిషాల పాటు సాగింది. హైద్రాబాద్ నుంచి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో 10:08 నిమిషాలకు యాగశాల ఆవరణలో ముఖ్యమంత్రి దిగారు. అక్కడి నుండి 10.12 గంటలకు ప్రెసిడెన్షియల్ సూట్‌కు వెళ్ళి 15 నిమిషాల పాటు ప్రెసిడెంట్ సూట్‌లో బస చేశారు. అనంతరం ముఖ్యమంత్రి సాంప్రదాయ దుస్తులతో రోడ్డు మార్గాన ప్రత్యేక వాహనంలో కొండపైకి 10.40 నిమిషాలకు చేరుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, ఇతర అర్చక బృందం వేదమంత్రోచ్ఛారణల నడుమ పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయంలోకి ప్రవేశించిన ముఖ్యమంత్రి దంపతులు ఉత్తర రాజగోపురం గుండా ప్రధాన ఆలయంలోకి ప్రవేశించి తూర్పు ద్వారం నుండి మొదటగా క్షేత్రపాలక ఆంజనేయస్వామి దర్శనం చేసుకుని ప్రధాన ఆలయంలోకి చేరుకున్నారు. ప్రధాన ఆలయంలో గర్భగుడిలో స్వయంభుల దర్శనం చేసుకుని ముఖ్యమంత్రి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గీతా దంపతులు, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి ప్రభుత్వం తరుపున సోమవారం బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజు బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఆలయ అధికారులకు, అర్చకులకు సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి సత్కరించారు. ప్రధానాలయంలో ముఖ మండపంలో ముఖ్యమంత్రి దంపతులతో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలకు వేదాశీర్వచనం చేశారు. ఆలయంలో వేద ఆశీర్వచనం సత్కారం పొందిన ముఖ్యమంత్రి ఇతర మంత్రులు స్వామి వారి జ్ఞాపికను ఆలయ చైర్మన్ నరసింహమూర్తి ముఖ్యమంత్రికి అందజేయగా, అభిషేక లడ్డూ ప్రసాదాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామకృష్ణారావు దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శ్రీస్వామి వారి చిత్రపటాన్ని ముఖ్యమంత్రికి అందజేసి సత్కరించారు.

**19 గంటలపాటు పోలీసుల అదుపులో యాదగిరిగుట్ట**

బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు ఇతర మంత్రులు పాల్గొంటున్న నేపథ్యంలో పోలీసులు 20 గంటల పాటు యాదగిరిగుట్టను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సీపీ తరుణ్‌జోషి నేతృత్వంలో డీసీపీ రాజేష్‌చంద్ర పర్యవేక్షణలో పోలీసులు ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి సోమవారం ఉదయం 12.20 గంటల పాటు పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నారు. భక్తులకు కూడా సోమవారం ఉదయం 11 గంటల వరకు ఎలాంటి దర్శనాలు లేవని ముందుగానే విస్తృతప్రచారం నిర్వహించారు.

ముఖ్యమంత్రి రాక సందర్భంగా సీఎం పర్యటనలో బందోబస్తుకు ఏసీపీలు 8 మంది అడిషనల్ డీజీపీలు 4, సీఐలు 11 మందితో పాటు మొత్తం 450 మంది ట్రాఫిక్, ఏఆర్ ఫోర్స్, సీఎం సెక్యూరిటీ, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యటనకు ఎలాంటి అడ్డంకులు లేకుండా బందోబస్తు నిర్వహించి సక్సెస్ అయ్యారు. ముఖ్యమంత్రి వెంట ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, మందుల సామేల్, బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు తదితరులున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
**పురపాలక సంఘ కార్యాలయము పరిగి, వికారాబాద్ జిల్లా**

ఫైల్ నెం. ఏ1/25/2024 **తై బజార్ బహిరంగ వేలము ప్రకటన** తేది: 11.03.2024

ఇందుమూలముగా పరిగి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా! తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 నందలి సంబంధిత సెక్షన్ ననుసరించి 2024-25 ఆర్థిక సంవత్సరమునకు ఈ క్రింద చూపబడిన వేలమునకు వసూలు చేయు ఫీజుల రేట్లు మరియు షరతులు మున్సిపాలిటీ వారు తేది: 19.03.2024 మంగళవారము రోజు ఉదయం 11.00 గంటలకు మున్సిపల్ కమిషనర్, పరిగి పురపాలక సంఘం గారిచే లేదా వారి అధికారము పొందిన వారిచే గాని బహిరంగ వేలము జరుపుటకు నిర్ణయించబడినది. కావున వేలములో పాల్గొనదలచినవారు నిర్ణీత సమయమునకు మున్సిపాలిటీ నందు హాజరై వేలము నందు పాల్గొనగలరనికోరనైనది.

రోజువారీ మార్కెట్ రుసుములు

| క్ర.సం. | వృత్తి వ్యాపార లైసెన్స్ లేని వ్యాపార (తై బజారు) రకము | రూ. |
|---|---|---|
| 1. | ఆకు కూరలు అమ్మువారు (గంపకి) | 20.00 |
| 2. | తోపుడు బండ్లపై తెచ్చి అమ్మే సరుకులు (కూరగాయలు, పండ్లు, పువ్వులు, బట్టలు, చెప్పులు మరియు ఇతరములు అమ్ముట) | 20.00 |
| 3. | కూరకాయలు అమ్ముట (పెద్ద దుకాణం) | 50.00 |
| 4. | పండ్లు అమ్ముట (పెద్ద దుకాణం) | 50.00 |
| 5. | టిఫిన్ బండి ఒక్కంటికి | 50.00 |
| 6. | టీ స్టాల్ | 25.00 |
| 7. | కూల్ డ్రింక్ షాప్ | 25.00 |
| 8. | మటన్ మాంసము దుకాణం ఒక్కంటికి | 50.00 |
| 9. | పచ్చి చేపల దుకాణం ఒక్కంటికి | 30.00 |
| 10. | చికెన్ దుకాణం ఒక్కంటికి | 50.00 |
| 11. | పెద్ద మాంసము దుకాణం ఒక్కంటికి (Beef) | 50.00 |
| 12. | కార, చుడువ, చాట్, మిర్చి బండి | 25.00 |
| 13. | సోడా బండి ఒక్కంటికి | 25.00 |
| 14. | పచ్చిమిర్చి మరియు ఎండు మిర్చి దుకాణం | 25.00 |
| 15. | కుమ్మరి కుండల దుకాణం | 25.00 |
| 16. | బట్టల దుకాణం (పెద్దది) | 50.00 |
| 17. | ట్రాలి ఆటో పై తెచ్చిన సరకులుఅమ్ముట (చిన్న ఆటో) | 25.00 |
| 18. | ట్రాలీ ఆటో పై తెచ్చిన సరకులు అమ్ముట (పెద్ద ఆటో) | 30.00 |
| 19. | బులెరో పై తెచ్చిన సరకులు ఒక్కంటికి | 50.00 |
| 20. | ట్రాక్టర్ పై తెచ్చిన సరకులు ఒక్కంటికి | 50.00 |
| 21. | ట్రాన్స్పోర్ట్ లారీ (6 టైర్లు) లోడింగ్ మరియు అన్ లోడింగ్ | 100.00 |
| 22. | ట్రాన్స్పోర్ట్ లారీ (10 టైర్లు) లోడింగ్ మరియు అన్ లోడింగ్ | 150.00 |
| 23. | టైర్ పంచర్ దుకాణం ఒక్కంటికి | 25.00 |
| 24. | కొబ్బరి బొండలు దుకాణం ఒక్కంటికి | 25.00 |
| 25. | కిరాణం దుకాణం ఒక్కంటికి | 25.00 |
| 26. | నీళ్ల ఆటో ఒక్కంటికి | 25.00 |
| 27. | స్కూటర్ పై ఐస్ ఫ్రూట్ అమ్ముట | 25.00 |
| 28. | జొన్న రొట్టెలు అమ్ముట | 20.00 |
| 29. | పైన పేర్కొన్న వాటిలో నమోదు కానీ ఏ ఇతర దుకాణం చిన్నది | 25.00 |
| 30. | పైన పేర్కొన్న వాటిలో నమోదు కానీ ఏ ఇతర దుకాణం పెద్దది | 50.00 |

**వేలము షరతులు**

1. తై బజార్ వేలములో పాల్గొనుటకుగాను రూ.5,000/-లు తిరిగి రాని సొమ్ము చెల్లించి కార్యాలయములో దరఖాస్తు ఫారమును పొందవలయును. 2. రూ.3,00,000/-లు ధరావతు/EMD మున్సిపల్ కమిషనర్, పరిగి పురపాలక సంఘం పేరు పై DD రూపములో మరియు రూ.10,00,000/- బ్యాంక్ సాల్వెంసి సర్టిఫికేటును అప్లికేషన్‌తో జతచేయవలయును. 3. పరిగి పట్టణంనకు చెందిన వారై ఉండి, పురపాలక సంఘమునకు ఎలాంటి బకాయి ఉన్న యెడల అట్టి వ్యక్తి వేలము నందు పాల్గొనుటకు వీలు లేదు. 4. వేలము పొందిన వారు వేలము యొక్క మొత్తములో ¼ వంతు రూపాయలు డిపాజిట్ వేలము జరిగిన 24 గంటలలోగా జమ చేయవలెను. ఇట్టి డబ్బు సంవత్సరపు చివరి మూడు (3) నెలల కిస్తులుగా జమ చేయబడును. మిగతా ఐదు (5) నెలల కిస్తులు వేలము పొందిన నాటి నుండి వర్తించును. 5. వేలము పొందిన వారు తేది: 01.04.2024లోగా వేలము రుసుము పై 3 శాతము పైకమును చెల్లించి అగ్రిమెంట్ దస్తావేజులు మున్సిపల్ కమిషనర్, దేవరకొండ పురపాలక సంఘం గారి పేర రిజిస్టర్ చేయించి దాఖలు చేయవలెను. 6. వేలం కాలపరిమితి తేది: 01.04.2024 నుండి 31.03.2025 వరకు ఉండును. 7. ప్రతి నెల 5వ తేదిలోపు కిస్తూ డబ్బు కార్యాలయమునకు వచ్చి చెల్లించవలయును, లేని యెడల మీ యొక్క వేలము రద్దు పరచబడును. 8. పురపాలక సంఘంచే సీలు వేయబడిన రశీదు బిల్లుల ద్వారా మాత్రమే తై బజారు ఫీజులు వసూలు చేయవలెను. పురపాలక సంఘంచే నిర్ణయించబడిన రేట్లకు మించి గుత్తేదారు ఫీజు వసూలు చేయుటకువీలు లేదు. 9. ఇట్టి వేలము పొందిన వారు సక్రమముగా సంబంధిత లెక్కలు వ్రాసి ప్రతి 15వ తేదీన కమిషనర్‌గారి సంతకము పొందవలెను. 10. మున్సిపాలిటీ చట్టం-2019లోని నిబంధనల ప్రకారముగా వేలము పొందిన వారు ఇట్టి వేలమునకు బద్ధులై ఉండవలయును. 11. ఇట్టి వేలము యొక్క అగ్రిమెంట్ (గుత్తా)ను ఇతరులపై మార్చుటకుగాని, తిరిగి గుత్త (సబ్ లీజ్)ను ఇచ్చుటకుగాని గుత్తేదారునికి అధికారము లేదు. 12. ఫీజులు వసూలు చేయు హక్కు తప్ప ఇతర ఏ విధమైన హక్కు పాట (గుత్తా)దారునికి ఉండదు. వేలము పాటదారుడు అగ్రిమెంటు చేయబడిన తదుపరి చనిపోయినచో రెండవ గరిష్ఠ పాటదారులకు వేలం అగ్రిమెంటు చేయబడును. 13. ప్రభుత్వ ఉద్యోగస్తులు వేలము యందు పాల్గొనుటకు అర్హతలేదు. 14. కమిషనర్‌గారు విధించు కట్టుబాట్లు ఉత్తర్వులకులోబడి ఆరోగ్యకరమైన జంతువులను వధించవలయును. 15. జంతువుల వధ ఉదయం 05.00 గంటలకు మొదలుకొని 10.00లోపు జరుపవలెయును. 16. జంతువులను వధకు పూర్వము శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ ఇన్స్పెక్టర్ ఎదుటగాని లేదా పశువుల డాక్టర్ ఎదుటగాని హాజరుపర్చి వారి ఆమోదము పొందవలెయును. 17. వధింపబడిన జంతువు మీద ముఖ్య భాగములనందు పురపాలక సంఘం నిర్ణయించిన ఆమోద ముద్ర ఉండవలయును. అది శానిటరీ ఇన్స్పెక్టర్‌తో హెల్త్ ఇన్స్పెక్టర్‌గాని, పశువుల డాక్టర్‌గాని తనిఖీ చేసిన పిమ్మట చేయబడును. 18. అంటు వ్యాధులు కలవారు కబేళాలో ప్రవేశించుటకు వీలు లేదు. 19. చేపలు విక్రయించువారు ఆరోగ్యకరమైన చేపలను మాత్రమే విక్రయించవలెను. 20. పై షరతులను ఉల్లంఘించిన యెడల ఇట్టి వేలమును రద్దు చేయుటకుగాని, తిరస్కరించుటకుగాని మరియు చట్టపరమైన చర్యలు తీసుకొనుటకుగాను మున్సిపల్ చట్టం-2019 ప్రకారం మున్సిపల్ కమిషనర్, దేవరకొండ పురపాలక సంఘం గారికి పర్తి అధికారములు ఉండగలవు.

సం/-. మున్సిపల్ కమిషనర్, పురపాలక సంఘం, పరిగి.

DIPR.No.11506-PP/CL/Advt/1/2023-24 తేదీ: 11.03.2024

# ఆకాశంలో నెలవంక దర్శనం.. మొదలైన రంజాన్



ముస్లింలు చార్మినార్ వద్ద ఖర్జూరం ఖరీదు చేస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (చార్మినార్), మార్చి 11, ప్రభాతవార్త :** ఆకాశంలో నెల వంక సోమవారం రాత్రి కనిపించటంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది. నెల రోజుల పాటు ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు చేస్తారు. ఉపవాస దీక్ష సమయంలో కనీసం మంచి నీరు కూడ ముట్టరు. సోమవారం రాత్రి ఆకాశంలో నెలవంక దర్శన మివ్వటంతో ముస్లింలు ఒకరికి ఒకరూ పవిత్ర రంజాన్ నెల శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రంజాన్ మాసంలో సాయంత్రం వేళల్లో ఉపవాస దీక్షలు విడిచి పెట్టిన అనంతరం కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి పలు రకాల పండ్లు, ఎంతో రుచికరమైన హలీంను ప్రీతితో ఆరగిస్తారు. రంజాన్ మాసంలో ముస్లింలు పేదలకు దానధర్మాలు చేస్తారు. కాగా రంజాన్ నెల ప్రారంభం కావటంతో చార్మినార్ పరిసర ప్రాంతాలలోని షాపులు కొనుగోలుదారులతో సోమవారం రాత్రి కిక్కిరిసి పోయాయి. ముస్లింలు పలు రకాల పండ్లు, ఖర్జూరాలు ఖరీదు చేయటంతో పండ్లకు గిరాకీ ఏర్పడింది. చారిత్రక మక్కా మసీదులో సోమవారం రాత్రి జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాతబస్తీలోని పలు ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు. రంజాన్ నెల ప్రారంభం కావ టంతో పాతబస్తీలో దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

**ముస్లిం సోదర సోదరీమణులకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని పెద్ద ఎత్తున పేదలకు జకాత్, ఫిత్రా పేరుతో దాన ధర్మాలు చేస్తారని గుర్తు చేశారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని గుర్తు చేశారు. ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.


పండగ సమయాల్లో మా ఆత్మీయులు ఇంటికి దూరంగా ఉన్నప్పుడు మీరు ఒక కుటుంబ సభ్యునిగా వారితో ఉంటారు

सत्यमेव जयते
Government of India



ప్రధాని ప్రతి దీపావళిని సైనికులతో జరుపుకుంటారు

సర్జికల్-వైమానిక దాడులతో ఉగ్రవాదంపై ఉక్కుపాదం

అత్యాధునిక ఆయుధాలతో రక్షణ రంగ సామర్థ్యాన్ని పెంచారు

రక్షణరంగ ఎగుమతులు 23 రెట్లు ఎక్కువ

ఒక ర్యాంక్- ఒక పెన్షన్ పథకం ద్వారా రూ.95 వేల కోట్ల చెల్లింపు

జాతీయ భద్రత పటిష్టం

నా భారతదేశం, నా కుటుంబం

cbc 22201/13/0348/2324

వార్త

తమ కాళ్లమూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారు.

-ట్రోయ్‌గార్డెన్

# సంక్షేమం పేరుతో సంక్షోభం వద్దు

'దొ రతనంబునందు, దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు'ఇది ఎవరిని ఉద్దేశించి ఏ సందర్భంలో ఎంతకాలం క్రితం అన్నారోకానీ ఇందులో చాలా అర్థంఉంది. అంతకుపూర్వం కూడా శ్రీనాథ కవి ' సిరిగలవానికి ఎందరు భార్యలున్నా పర్వాలేదు కానీ బిచ్చమెత్తుకునే వాడికి నీకెందుకు ఇద్దరు భార్యలని' ఏకంగా పరమశివుడినే ప్రశ్నించాడు. అప్పుడే కాదు నేడు కూడా లక్ష్మీకటాక్షం లేకపోతే జీవనం సాగించడం ఎంత దుర్భరంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ, ప్రభుత్వం కానీ, సంస్థలు కానీ, కనీస ఆదాయం లేకుండా నడిపించడం సాధ్యంకాదనేది వాస్తవం. అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు వివిధ పథకాల ద్వారా ప్రభుత్వాలు వెచ్చిస్తున్న ఈ రోజుల్లో పాలకులకు నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మనది సంక్షేమ ప్రభుత్వం. దారిద్ర్యరేఖకు దిగువనున్న నిరుపేదలకు చేయూతనందించాల్సిన అవసరం ఉంది. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. సంక్షేమ కార్యక్రమాలు లెక్కకు మించి అమలు చేస్తున్నప్పుడు నిధులు ఎంత అవసరమో ప్రస్తావించాల్సిన పనిలేదు. ఇందుకోసం ప్రజల మీద భారం వేయాల్సిందే. అధికారంలో ఎవరు ఉన్నా ఏదో ఒక రూపంలో ప్రజల వద్ద నుంచి డబ్బు వసూలు చేయడం తప్పదు. కానీ అందుకు ఒక పద్ధతి, విధానం ఉండాలి. మార్గం ఉండాలి. ఈ నిధుల సేకరణలో ప్రజలకు కష్టనష్టాలు ఉండకూడదు. అది మోయలేని భారంగా కాకూడదు. పన్నుల విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం వెనుకాడడం లేదు. పన్నుల కారణంగానే ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక్క నిత్యావసర వస్తువులే కాదు వైద్యం, విద్య, ఒకటేమిటి అన్ని రకాలుగా వ్యయం అందుకోలేనంతగా పెరిగింది. రోజూ రెక్కాడితే కానీ డొక్కాడని వారి సంగతే కాదు మధ్యతరగతి ప్రజలు, ఎగువ మధ్యతరగతి వర్గాలు అల్లాడిపోతున్నారు. సంక్షేమ కార్యక్రమాలు పెరిగేకొద్దీ ఆదాయం పెంచుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అప్పులు తీసుకున్నా వడ్డీల రూపంలో కూడా భారం పడుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా పన్నులు ఎక్కడ వేయాలి? ఎలా వేయాలి? అనేది పాలకుల నిత్యాన్వేషణగా మారిపోయింది. మద్యంవిషయంలో ప్రభుత్వం ఆర్థికపరంగానే కాదు, ఆరోగ్యపరంగా కూడా ప్రజలతో ఆడుకుంటుంది. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా మారిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. యేడాది యేడాదికి మద్యం ఆదాయం పెంచుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం తెలంగాణలోనే ఈ ఆర్థిక సంవత్సరంలో నలభైవేల కోట్ల రూపాయలకుపైగా ఆదాయం ఉంటుందని అంచనా వేస్తున్నారు. కేవలం ఆదాయం పెంచుకునేందుకే టార్గెట్‌లు పెట్టి మద్యం విక్రయాలు చేస్తున్నారు. బెల్టుషాపులతో ఎన్నికోట్ల మంది ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారో ప్రధానంగా అనారోగ్యానికి గురై కొందరు శాశ్వత రోగాలపాలై మంచం పట్టి కృంగి కృశించి పోతున్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరోకపక్క మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాల్లో అధికశాతంవాహన చోదకులు మద్యంమత్తులో ఉన్నవారేనని దర్యాప్తు అధికారులే అంగీకరిస్తున్నారు. ఇక అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు, దొంగతనాలు లాంటి నేరాలు పెరగడానికి మద్యం మత్తే కారణమవుతున్నది. మద్యం మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి. మద్యపానానికి డబ్బు ఇవ్వలేదని సొంత తండ్రినే కుమారుడు చంపుతున్న ఉదంతాలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా ఆదాయం కోసం మద్యాన్ని వదిలిపెట్టే పరిస్థితుల్లో పాలకులు లేరు. వాస్తవంగా మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు మనకు అందించిన అమృతసందేశం. మద్యపానానికి బానిసలై, అనారోగ్యంపాలై కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడు ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీనుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగానే రాయలసీమ, ఆంధ్రప్రాంతాల్లో ఆనాడు దీనిని విజయవంతంగాఅమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగామద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూఆనాడు ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా వ్యవహరించింది. తాగుబోతులు అంటే ప్రజల్లో ఆనాడు హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు. ఒకదశలో మద్యం రక్కసి రాష్ట్రాన్ని వదిలిపెట్టక తప్పదనే పరిస్థితి తీసుకువచ్చారు. కానీ కొందరు రాజకీయ నాయకుల జోక్యంతో మద్యపాన నిషేధానికి తూట్లు పొడవడం ఆరంభించి ఇప్పుడు ఆదాయం కోసం ప్రభుత్వమే తాగించే పరిస్థితికి చేరుకుంది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోతున్నది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచి పనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా పాలకులు విశాల దృక్పథంతో ఆలోచించాలి. సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టించడం ఏమాత్రం సమంజసంకాదు.

నిన్నటి తప్పుల గురించి కాని రేపు రాబోయే కష్టం గురించి కాని దిగులుపడటమే అతి గొప్ప కాలహరణం.



మహాత్మాగాంధీ

ప్రతి వ్యక్తి గొప్పవాడు కావడానికి ప్రయత్నించవచ్చు. కాని అది ఇతరుల పతనం ద్వారా మాత్రం కాకూడదు.



జాన్సన్

## ప్రజావాక్కు



### శబ్దకాలుష్యంతో ఇబ్బందులు

ప్రతి నిత్యం దేవుని మందిరాల వద్ద, అనేక ఉత్సవాల సందర్భంగా, ఊరేగింపుల సందర్భంగా పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లతో, డీజేబాక్స్‌లతో పెద్దగా భరించరానంత శబ్దంతో పాటలు పెట్టడం ఈ మధ్యకాలంలో ఫ్యాషన్ అయిపోయింది. ఈ శబ్దకాలుష్యం మూలంగా పసిపిల్లలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. పసిపిల్లలు ఎంతో భయపడుతున్నారు. ఎంతో మందికి నిద్రాభంగం. రాత్రివేళల్లో ఎవరికీ ప్రశాంతత ఉండడం లేదు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు. చదువుపై ఏకాగ్రత చూపలేకపోతున్నారు. మానసిక రోగులకు,గుండె జబ్బులున్నవారికి మరీ ప్రమాదకరం. అధికారులు శబ్దకాలుష్యాన్ని అరికట్టాలి. శబ్దకాలుష్య నివారణలో అందరూ భాగస్వాములు కావాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపలి

### కృషి చేయాలి

రామప్పకి యునెస్కో గుర్తింపు వచ్చేందుకు కృషి చేసినట్టే వెయ్యి స్తంభాల గుడికి కూడా యునెస్కో గుర్తింపు వచ్చేందుకు కృషి చేయాలి. కాకతీయ రాజు రుద్రదేవుడు తన స్వతంత్రను ప్రకటించుకోవడానికి గుర్తుగా వేసిన హనుమకొండ శాసనం, కట్టిన రుద్రేశ్వర ఆలయం తెలంగాణ చారిత్రక ఆస్తి కాబట్టి యునెస్కో గుర్తింపు వల్ల మన చరిత్ర విశ్వవ్యాప్తంగా మారి ఎక్కువ మంది పర్యాటకులను కూడా ఆకర్షించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. అది మాత్రమే కాదు ఓరుగల్లు కోట కూడా అందుకు అర్హమైనదే.

-భారత అవినాష్, జనగామ

### రక్షణ కల్పించాలి

చదువుల కోసం ఉన్న ఊరిని వదిలి వచ్చి వసతి గృహాల్లోఉంటున్నఅమ్మాయిలు తీవ్రఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. అమ్మాయిలు ఉంటున్న వసతి గృహంలోకి అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి అందులో ఉండే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అలాగే ఇటువంటి సంఘటనలు జరిగితేకానీ ప్రభుత్వం సమస్య పరిష్కారానికిసరైన చర్యలు తీసుకోవడం సమంజసం కాదు. కావునా ఇకనైనా అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో, వసతి గృహాల్లో రక్షణ సదుపాయాలు మెరుగుపరచాలి.

-కె.ఆదిత్య, హైదరాబాద్

### నమ్మినవారికే ఓటు వేయండి

ఎన్నికలకాలం. తెల్లారకముందే వినపడుతున్న మైకుల శబ్దాల్లో తమ నాయకుల గొప్పతనాన్ని ప్రతినాయకులపై దూషణను వింటూనే నిద్ర లేస్తున్నాం. ప్రజల సమస్యల పరిష్కారాల వాగ్దానాలు వినపడుతున్నట్టు లేదు. పనిలేకుండా పాటల డిజి స్పీకర్ల గర్జింపులు, పాదయాత్రలతో పలకరింపులు, ఇవన్నీ మీ గుమ్మం గడప తొక్కి ఓటు కోసం మీ క్షేమాలు విచారిస్తున్నప్పుడు పొంగిపోకుండా,మీ మనసులో ఉన్న నాయకుల కోసం కుంగిపోకుండా రాష్ట్ర సంక్షేమం, విషయం కన్ఫ్యూజన్ లేకుండా గుర్తుచేయండి. మీ ఆలోచనలకు తగ్గ నాయకుడిని మీకు గుర్తించగలిగిన వానికి పార్టీతో పనిలేకుండా తప్పక ఓటు వేయండి. మనకెందుకులే అనుకుంటూ మనం నిద్రనటిస్తే గుక్కెడు నీళ్ల కోసం, పట్టెడన్నం కోసం కొత్తగా కొలువుదీరే ప్రభుత్వాల కోసం పడిగాపులు కాసే వాళ్లెంతోమంది శాశ్వత నిద్రలోకి జారుకుంటారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### కాంగ్రెస్ పార్టీలో కష్టజీవులెందరో

తాను చాయ్‌వాలానని చిన్నతనంలో గుజరాత్ రైల్వే స్టేషనులో చాయ్ అమ్ముకుంటూ తిరిగాననని ప్రధాని నరేంద్రమోడీ తరచు చెబుతుంటారు. ఇది ఎంతవరకు నిజమో తెలియదు. కాని పెద్ద సంసారాన్ని పోషించడానికి తండ్రి పడుతున్న కష్టాన్ని చూడలేక చిన్నతనంలో ఇంట్లోంచి వెళ్లిపోయి రైల్వే స్టేషన్ సమీపంలో బూట్‌పాలిష్ కూలి పనిచేసి రైల్వేస్టేషన్‌లో తినుబండారాలు అమ్ముతూ రాత్రింబవళ్లు అదే రైల్వేస్టేషను ఫ్లాట్‌ఫారమ్‌లో ఉన్న లైట్ల కింద చదువుకొని అక్కడే పడుకుని ఇలా ఎన్నో కష్టాలు పడి ఉన్నత స్థితికి వచ్చారు. లాయరుగా, జడ్జిగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవడమే కాక కేంద్ర ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వశాఖలను కూడా సమర్థవంతంగా నిర్వహించిన వారు పి.శివశంకర్‌గారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### అవినీతిని అంతమొందించాలి

ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు బరి తెగించి ప్రజల నుండి ప్రభుత్వం ద్వారా తీసుకునే వేలాది రూపాయల వేతనాలు చాలక,మరీ కక్కుర్తికి,అత్యాశకుపోయి మామూళ్ల మత్తులో జోగాడుతున్న వైనం ఈ సమాజానికి సంబంధించి అత్యంత సిగ్గుచేటైనా, జుగుప్సాకరమైన విషయం.

-బి.మధు బేతంచెర్ల, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఈసారైనా నవభారతం ఆవిష్కృతమవుతుందా?

**ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక స్వాతంత్ర్యం తీసుకొచ్చినప్పటికీ ముస్లింలను, ఇతర మైనార్టీలను దేశ ద్వితీయ శ్రేణిపౌరులుగా చూస్తుండడం పట్ల ఆక్షేపణీయంగా ఉంది. మణిపూర్‌లో మియాలు కుకీల మీద చేస్తున్న దాడులు సభ్యసమాజం తలదించుకొనే విధంగాఉన్నాయి. జిఎస్టీప్రభావం చిరువ్యాపారులకు పెనుభారంగా మారింది. అవినీతి అనేది యధాతథంగా కొనసాగుతున్నది. పెద్దనోట్ల రద్దు ప్రభావం కూడా సా మాన్యుల ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. రెండు,మూడు వందల మంది నల్లకుబేరుల చేతుల్లో దేశం బందీగా మారిన మాట వాస్తవం. దరిద్ర భారతంవెళ్లి రైతు భారతం ద్వారా సమభావన, నవజీవన, సమసమాజ స్థాపనలతో నవభారతం ఆవిష్కృతం కావాలి. ఈ ఎన్నికల అనంతరం కొత్త పాలకుల ద్వారానైనా నవభారతం వస్తుందేమో వేచిచూడాలి.**

తిప్పినేని రామదాసప్ప నాయుడు

భారత రాజకీయ యవనిక మీద మరో ఎన్నికల సంగ్రామం ప్రారంభమైంది. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు దేశ సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికలు 17సార్లు జరిగినాయి. ఇందులో నాలుగుసార్లు మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఇప్పుడు 18వసారి ఎన్నికలకు జాతర ప్రారంభమైంది. డెబ్భైఐదు సంవత్సరాల వెనక్కి వెళ్లి ఆ తర్వాత జరిగిన జరుగుతున్న పరిణామాలను ఒకసారి పరిశీలిస్తే అనేక రకాల ఆసక్తికరమైన అంశాలు అవగతమవుతున్నాయి. మనదేశం, మన ఆత్మగౌరవం, మన రాజ్యాంగం, మన పాలనా విధానం అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం లక్షలాది మంది అనేక విధాలుగా పోరాడి ఎన్నో అవస్థలుపడ్డారు. కోట్లాది ప్రజల భారత గొంతుకనాడు స్వరాజ్యం కోసం కదం కలిపింది. వేలాది మంది వీరులు అమరులయ్యారు. ఇలా వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రజల కోసం, ప్రజల కొరకు, ప్రజల చేత అనేవిధంగా ప్రజాస్వామ్యం ఏర్పడింది. మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికల ద్వారా త్వరితగతిన అభివృద్ధి సాధించబోతున్నామని చెప్పారు. ఇలా 17 సంవత్సరాలు పాలన సాగించారు. తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రి కేవలం 18 నెలలు మాత్రమే అధికారంలో కొనసాగి కాంగ్రెస్ పార్టీపెద్దలు చెప్పినట్లు నడుచుకున్నారు. ఆ తర్వాత ఇందిరాగాంధీ ప్రధానిగా వచ్చారు. 'గరీబీ హఠావో', (పేదరికం నిర్మూలన), నినాదాన్ని భుజానికెత్తుకొని దేశమంతా కలియతిరిగారు. మధ్యలో రెండున్నర సంవత్సరాలు మినహా ఈమె కూడా 1966 నుంచి 1984 వరకు ఇంచుమించు 17 సంవత్సరాలు పాలన సాగించారు. నియంతృత్వానికి చరమగీతం పాడి అసలైన ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ కాంగ్రెసేతర పార్టీలు అన్నీ ఒకేకూటమిగా ఏర్పడ్డాయి. 1977లో జనతా పార్టీ కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ కూటమి తరపున మొరార్జీ దేశాయ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఏవేవోకొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అనేక పార్టీల కూటమి కావడంతో రకరకాల లుకలుకలు వచ్చాయి. కూటమి చీలిపోయింది. ప్రభుత్వం కూలిపోయింది. పార్లమెంట్‌లో అడుగుపెట్టకుండానే చరణ్‌సింగ్ ఆరునెలలు ఆపద్ధర్మ ప్రధానిగా వ్యవహరించారు. మళ్లీ 1980లో ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నికయ్యారు. 1984లో అక్టోబరు 31న దారుణహత్యకు గురయ్యారు. ఇందిరాగాంధీ తర్వాత రాజీవ్ గాంధీ ప్రధానిగా వచ్చారు. 1989 వరకు ఆ పదవిలో కొనసాగారు. 'బేకారీ హఠావో' (యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన) నినాదాన్ని హోరెత్తించారు. 1989లో మళ్లీ కొన్ని పార్టీలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మరో గొడుగు కిందికివచ్చాయి. ఈకొత్త కూటమి ద్వారా 1989 ఎన్నికలలో రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఓడిపోయింది. జనతాదళ్ పార్టీ కూటమి ద్వారా విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రధానిగా ఎన్నికయ్యారు. జాతీయ పార్టీ బిజెపి, ఆ కూటమికి బయటి నుంచి మద్దతు ఇచ్చింది. వి.పి.సింగ్ సామాజిక న్యాయం అంటూ మండల కమిషన్‌ను తెరమీదకు తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా బిసిలకు అగ్రతాంబూలమంటూ 'మండల కమిషన్' సిఫార్సు మేరకు బిసిలకు 27 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారు. ఇది మరో రూపంలో అవతలి వర్గాల ఆందోళనకు దారితీసింది. దాని ద్వారా విపి సింగ్ ప్రభుత్వం యేడాది కాలానికే కుప్పకూలింది. చంద్రశేఖర్ ఆరు నెలలుప్రధానిగా కొనసాగారు. 1991 మధ్యంతర పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఉన్న రాజీవ్ గాంధీ హత్య చేయబడ్డారు. పివి నరసింహారావు మొదట కాంగ్రెస్ (ఐ)పార్టీకి సారధిగా ఎన్నికై ఆ తర్వాత ప్రధానిగా ఎంపికయ్యారు. అయితే పివి కూడా మైనార్టీ కూటమి ద్వారానే అయిదేళ్లు పాలన సాగించారు. వీరు ఆర్థిక సంస్కరణలకు పెద్దపీట వేశారు. 1996లో పి.వి ప్రభుత్వం ఓడిపోయింది. కాంగ్రెసేతర పార్టీల కూటమి ద్వారా 'యునైటెడ్ ఫ్రంట్' అధికారం చేపట్టింది. దేవేగౌడ పియం పీఠం మీద ఆశీనులయ్యారు. వీరు కూడా యేడాది కాలానికే పదవి నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత ఐ.కె గుజ్రాల్ కేవలం నాలుగు నెలలు ప్రధానిగా కొనసాగారు. 1998 నుంచి 2004 వరకు ఏడు సంవత్సరాలు అటల్‌బిహార్ వాజ్‌పేయి బిజెపి కూటమి ద్వారా ప్రధానిగా వ్యవహరించారు. వీరు సుపరిపాలన, జాతీ యపాలన అనుసంధాన ప్రక్రియ అంటూ ముందుకు సాగారు. 2004లో కాంగ్రెస్ (ఐ) పార్టీ కూటమి అధికారంలోకి వచ్చింది. మన్మోహన్ సింగ్ పదేళ్లు ప్రధానిగా కొనసాగారు. పేదలకు, రైతు కూలీలకు అండదండలు అంటూ పారదర్శక పాలన అంటూ కొన్నిసంస్కరణలు తీసుకువచ్చారు. 2014 లో యుపిఎ కూటమివద్ద ఎన్డీయే కూటమిముందు అంటూ దేశ ప్రజలు మళ్లీ బిజెపి కూటమి అయిన ఎన్డీయేకు అధికారం అప్పగించారు. ఈ ఎన్నికలలో బిజెపికి మ్యాజిక్ ఫిగర్ దాటి 287 సీట్లు వచ్చాయి. నరేంద్రమోడీ ప్రధాని అయ్యారు. నల్లధనం వెలికితీత, నిరుద్యోగ నిర్మూలన, జాతీయస్థాయిలో నదుల అనుసంధానం, అవినీతి నిర్మూలన, పేదరిక నిర్మూలన అంటూ చెప్పారు. 2019ఎన్నికలలో మళ్లీప్రధానిగా మోడీయే ఎన్నికయ్యారు. ఈసారి బిజెపికి 303సీట్లు వచ్చాయి. ఇంకా మోడీ ప్రధానిగా కొనసాగుతున్నారు. పదేళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఇలా ఎంతోమంది నేతలు ప్రధానులుగా కేంద్రమంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా పాలన అందించారు. అనేక రాజకీయ పార్టీలు దేశ సార్వభౌమాధికారాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుంటూ వస్తున్నాయి. అయినా నేటికీ 140కోట్ల భారత జనాభాలో నలభై కోట్ల మంది పేదలుగా ఇరవై కోట్లమంది అత్యంత నిరుపేదలుగా జీవిస్తున్నారు. కూడు, గూడు,గుడ్డలేని వారు కూడా చాలా మంది ఉన్నారు. నేటి మన పాలకుల విధానాల ద్వారా ధనవంతుడు మరింత ధనవంతుడిగా,పేదవాడు మరింత పేదవానిగా మారిపోతున్నాడు. సగటు మధ్యతరగతి ప్రజలు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి అప్పుల్లోనే చనిపోతున్నారు. నాటి ప్రధాని నెహ్రూ మొదటి,రెండు పంచవర్ష ప్రణాళికల కాలాన్ని అప్పటి పరిస్థితులను బట్టి వ్యవసాయరంగానికి పెద్దపీటవేశారు. ఆ వ్యవసాయం రంగమే నేడు రైతులకు గుదిబండగా మారింది. నేటికీ మనదేశంలో 49శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర అనేది ఎండమావిగానే మిగిలిపోయింది. ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయికరణతోపాటు భూపరిమితి చట్టాన్ని తీసుకువచ్చి కొంతమేర పేదలకు భూములు పంచడం వంటివి చేశారు. అయితే ఆమె హయాంలో ప్రారంభమైన రాజకీయ అనైతిక పద్ధతులు నేడు వికృత రూపం దాల్చాయి. విపి సింగ్ ఆ రోజు చెప్పిన బిసిలకు రిజర్వేషన్లు అనేవి నేటికీ చట్టసభల్లో బిసిలబిల్లు అనేది అమలుకావడం లేదు. వాజ్‌పేయి హయాంలో జాతీయ స్థాయిలో తీసుకొచ్చిన కొన్ని అనుసంధాన విధానాలు కొంతమేర మంచిఫలితాలు ఇస్తున్నప్పటికీ నదుల అనుసంధానం అనేది ఇంకా పూర్తికాలేదు. నీటి కోసం కొన్ని ప్రాంతాల మధ్య, కొన్ని రాష్ట్రాల మధ్య యుద్ధాలు జరిగే ప్రమాదం ముంచుకొస్తున్నది. మన్మోహన్ సింగ్ హయాంలో తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడంలో నేటి పాలకులు సవాలక్ష కొర్రీలతో అడ్డుకట్టలు వేస్తున్నారు. ఉపాధి హామీ పథకం కూడా వారి హయాంలోనే వచ్చింది. దీనిని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేయవలసిఉంది. మోడీ హయాంలో 370 ఆర్టికల్ రద్దుద్వారా ఒకే దేశం ఒకే ప్రజ' అనేనినాదం బాగున్నప్పటికీ నాటి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ పరిస్థితులు అగుపిస్తున్నాయి అనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.' ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక స్వాతంత్ర్యం తీసుకొచ్చినప్పటికీ ముస్లింలను, ఇతర మైనార్టీలను దేశ ద్వితీయ శ్రేణిపౌరులుగా చూస్తుండడం పట్ల ఆక్షేపణీయంగా ఉంది. మణిపూర్‌లో మియాలు కుకీల మీద చేస్తున్న దాడులు సభ్యసమాజం తలదించుకొనే విధంగాఉన్నాయి. జిఎస్టీప్రభావం చిరువ్యాపారులకు పెనుభారంగా మారింది. అవినీతి అనేది యధాతథంగా కొనసాగుతున్నది. పెద్దనోట్ల రద్దు ప్రభావం కూడా సామాన్యుల ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. రెండు,మూడు వందల మంది నల్లకుబేరుల చేతుల్లో దేశం బందీగా మారిన మాటవాస్తవం. దరిద్ర భారతంవెళ్లి రైతు భారతం ద్వారా సమభావన,నవజీవన, సమసమాజస్థాపనలతో నవభారతం ఆవిష్కృతం కావాలి. ఈ ఎన్నికల అనంతరం కొత్త పాలకుల ద్వారానైనా నవభారతం వస్తుందేమోవేచి చూడాలి. •



# దేశంలో పేదరిక నిర్మూలన అంకెల్లోనే?

ఐ.పి.రావు

భారతదేశంలో ఐదు శాతం మంది గత దశాబ్దకాలంలో పేదరికం నుంచి బయటపడ్డారు అని ఘనంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2011-12 కుటుంబ వినియోగ వ్యయ సర్వేతో పోల్చుతూ నేడు నీతిఆయోగ్ నివేదిక పేర్కొంది. కానీ 2011-12 సర్వేలోని ప్రమాణికాలు పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం ప్రస్తుత ఈరోజు ఆదాయం, రుణాలు, ప్రభుత్వ ఉచిత పథకాలు ఆధారంగా పేదరికం తగ్గింది అని ప్రకటించారు. ఇది ఏమాత్రం సమంజసం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, అధిక ధరలు పేద,మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుంటే, పేదరికం తగ్గింది అని ఎలా చెప్పగలరు అని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ లేనివిధంగా నిరుద్యోగం పెరుగుతుంది. ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో డిగ్రీలు, బి.టెక్ వంటి సాంకేతిక విద్యలో పట్టాలు పొంది మార్కెట్లోకి ప్రవేశిస్తున్న వారికి ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు లేక అలమటిస్తుంటే, పేదరికం తగ్గింది అని చెప్పడం హాస్యాస్పదం. జాతీయ రహదారులు, పోర్టులు, విమానాశ్రయాలు, దేవాలయాలు, విగ్రహాలు నిర్మాణంచేస్తూ, సామాన్య ప్రజలకు అందుబాటులో లేని వందే భారత్ రైళ్లు ప్రవేశపెడుతూ ఇదే అభివృద్ధి అని, త్వరలో మూడోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందుతుంది అని నేటి పాలకులు చెబుతూ పేదరికంపై అసత్య ప్రచారం చేస్తున్నారు. ప్రజల కనీస అవసరాలు అయిన కూడు, గూడు, గుడ్డ లేకుండా కొన్ని కోట్ల మంది ప్రజలు దేశంలో కాలం గడుపుతున్నారు. అందుచేతనే కదా అటు కేంద్రప్రభుత్వం,ఇటు రాష్ట్రప్రభుత్వం ఉచిత, సంక్షేమ పథకాలు పెంచుతూపోతున్నారు. వాస్తవంగా ప్రజలు పేదరికం నుంచి బయటపడితే ఉచిత సంక్షేమ పథకాలు తగ్గాలి కదా? మరి రోజురోజుకు పెరగడం ఏమిటి? అని ఆర్థిక నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిజంగా పేదరికం తగ్గితే వలసలు ఆగాలి కదా?రోజురోజుకు అంతర్గత, అంతర్జాతీయ వలసలు పెరగడం ఏమిటి? కనీసం తాగడానికి నీళ్లు లేని ఆవాసాలు దేశంలో అనేక రాష్ట్రాల్లో నేటికీ కనపడుతుంది. డోలీలు పైనే గిరిజనుల ప్రయాణాలు, విద్యుత్ లేని ఇల్లు లక్షల సంఖ్యలో ఉన్నాయి. ఆకలి సూచీలో మనం ఎక్కడఉన్నామో మన అందరికీ తెలుసు. నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు ఎలా మండుతున్నాయో, ఆ మంటల్లో మన వేతనాలు ఎలా కరిగిపోతున్నాయో పాలకులకు తెలియడం లేదా? కేవలం సెన్సెక్స్ నిఫ్టీ సూచీలు రికార్డుస్థాయిలో రాణించడం, జిఎస్టీ ప్రతి నెలా 1.7 లక్షల కోట్ల రూపాయలు రావడంతో దేశం అభివృద్ధి చెందుతున్నది అని పాలకులు చెబుతున్నమాట. మేడిపండు చూడ మేలిమై ఉండు అన్నట్లు ఉంది. వాస్తవానికి పేద,మధ్యతరగతి ప్రజల జీవనప్రమాణాలు ఎలాఉన్నాయో ఇకనైనా పాలకులు గ్రహించాలి. విద్యావైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలన చేయాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్లో కూడా వ్యవ సాయరంగానికి తక్కువ నిధులు కేటాయించారు. సబ్సిడీలు రాయితీలపై కోతలు విధించారు. ఉన్నత విద్యారంగానికి కేటాయింపులు అంతంత మాత్రమే జరిగాయి. ప్రత్యేకించి యు.జి.సికి 60 శాతం మేర నిధులు తగ్గించడం జరిగింది. నేటికీ దేశ ఆర్థిక వ్యవస్థకువెన్నుముకగా వ్యవసాయ రంగమే ఉన్నది. అటువంటి వ్యవసాయ రంగానికి రైతులకు బడ్జెట్లో నిధులు కోత పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో రైతులు పోరాడుతున్న 'కనీస మద్దతు ధర'కు నేటికీ కేంద్ర ప్రభు త్వం భరోసా ఇవ్వకపోవడం గమనార్హం. అంటే వ్యవసాయ రంగం, రైతులపై నేటి పాలకులు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో కనీసం ఎన్నికల వేళ పౌర సమాజం వాస్తవాలు గ్రహించాలి. రాబోయే ఎన్నికల్లో పేద మధ్యతరగతి, రైతులు, యువత ఆశయాలు నెరవేర్చే పార్టీలకు దేశ ప్రజలు అండగా నిలవాలి. •

# కాలుష్యంతోనే ఉష్ణోగ్రత పెరుగుదల

మోటె చిరంజీవి

మార్చి మొదలైంతో లేదో అప్పుడే సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో మనుషులే కాదు మూగ జీవాలు కూడా ఇబ్బంది పడుతున్నాయి. పలుచోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మార్చిలోనే ఎండలు ఇలా దంచికొడుతుంటేముమ్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఉదయం 9గంటలు దాటిన తర్వాత బయట అడుగుపెట్టేందుకు జంకుతున్నారు. సాయంత్రం ఎండ తీవ్రత తగ్గిన తర్వాత బయటకు వస్తున్నారు. మిగతా సమయాల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావడం లేదు. గతేడాది మార్చి నెలతో పోల్చితే ఈ యేడాది ఇదే నెలలో ఎండలు పెరగనున్నాయి. గతేడాది మార్చినెలలో 36డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈసారి పెరిగే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లేవారు తెల్లవారుజామున పనికి వెళ్తున్నారు. ఉపాధి పనికి కూడా ఉదయాన్నే వెళ్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు అటకెక్కించిన కూలర్లను కిందికి దించుతున్నారు. కొందరు కూలర్లు కొనేందుకు సిద్ధమవుతున్నారు, మరికొందరు ఎసిలు, ఫ్యాన్లు, కూలర్లకు మరమ్మతులు చేయిస్తున్నారు. మధ్యాహ్నం కూల్‌డ్రింగ్ షాపులు, చెరుకురసం, పళ్ల రసాలు, కొబ్బరిబోండాల దుకాణాల వద్ద రద్దీ కనిపిస్తున్నది. ప్రజలు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు శీతలపానీయాలను ఆశ్రయిస్తున్నారు. ఎండకు తాళలేక చిరువ్యాపారులు మధ్యాహ్నం కాకముందే ఇళ్లకు చేరుకుంటున్నారు. మార్చిలోనే ఇంత ఉక్కపోతగా ఉంటే మరి ఏప్రిల్,మే నెలలో పరిస్థితి ఏంటి?ఈ విధంగా రోజురోజుకు వడగాలులు పెరగడానికి కారణం ఏమిటి అని పరిశీలిస్తే భూమిపై రోజురోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మనదేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యావరణ కాలుష్యం. భూమిపై వివిధ రకాల జీవులు,అవి ఏర్పరచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణం పనిచేయడానికి సహాయపడుతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీ కూడా పర్యావ రణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలాలోహిత కిరణాలు, ఏరోసాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. తీవ్రమైన వేడి, పొడి గాలుల కారణంగా సంభవించే అడవి మంటలు,



సముద్రపు ఆమ్లీకరణ,వేడెక్కడంవల్ల తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల కారణంగా, తీరప్రాంత వరదలు, అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువ లోతులలో పెరగడం తరచుగా సముద్రపు వేడి తరంగాలు, పిహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్కడం, మంచుపలకలు ద్రవీకరణ చెందడం ఇవన్నీకూడా పర్యావరణ మార్పులవల్ల వస్తున్నాయి. రానున్న రోజులలో మనదేశం తీవ్రమైన వడగాల్పులతో ఇబ్బందిపడుతుందని వాతావరణమార్పులపై అంతర ప్రభుత్వాలసంఘం నివేదిక గత సంవత్సరం హెచ్చరించింది. తాజాగా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విషయాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారతదేశంలోని ప్రజల ఆయుష్షు తగ్గి,పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తాయని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండాకాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. 1981-1990 మధ్యకాలంలో 413 రోజులు, 2011-2020 మధ్యకాలంలో 600 రోజులు తీవ్ర వడగాల్పులు వీచాయని భారత పర్యావరణ విభాగం వెల్లడించింది. అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాల్పుల తీవ్రత 15 శాతం పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది. ఈ విధంగా ఉష్ణోగ్రతలు పెరగడంవల్ల వడగాలులు వీచి వాటి ప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది. రైతులు వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పనిచేయలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్ల పెంపకం, గొర్రెల, మేకల పెంపకం, చెరవులలో పెంచే చేపల పెంపకంలో అనుకున్న స్థాయిలోకన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణతాపం రవాణా వ్యవస్థపై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాల రేట్లు పెరిగి, ప్రజలకు భారమవుతుంది. ఆహార ధాన్యాల నిలువల కోసం, వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి, వాటిని చల్లపరచడానికి ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెంటు బిల్లు కూడా అధికంగా వచ్చి నష్టపోయే అవకాశం ఉంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదల కోసం అనేక చర్యలు చేపట్టాలి. చెట్లను అధికంగా నాటడం,వాటిని రక్షించడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు. ఒక్కొక్క గృహానికి అనేక వాహనాలు వాడడం, ఎసి రిఫ్రిజిరేటర్లు వాడడం వల్ల మొబైల్ వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా ఫ్యాక్టరీలనుండి వెలువడే వ్యర్థాలనుకాల్చడం ద్వారా, వాతావరణం కలుషితమైన భూమిపై కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలైన ఓజోన్‌పై ప్రభావంచూపి,భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగుతాయి. వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి,క్షేత్రస్థాయిలో ప్రతిష్ఠంగా అమలు చేసినట్లయితే భూమిపై ఉష్ణతాపాన్ని అరికట్టవచ్చు. •

# 112 జాతీయ రహదారి ప్రాజెక్టులకు పిఎం శంకుస్థాపన

## ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని

**గురుగ్రామ్, మార్చి 11:** ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలోని హర్యానా సెక్షన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం గురుగ్రామ్‌లో ప్రారంభించారు. అలాగే దేశవ్యాప్తంగా 112 జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఇవి ఏకంగా లక్షకోట్ల రూపాయల విలువైనవి. ఎనిమిది లైన్ల హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వే దేశంలోనే తొలి ఎలివేటెడ్ హైవే. ఈ రహదారి ఢిల్లీ-గురుగ్రామ్ మధ్య నేషనల్ హైవే 48పై ట్రాఫిక్‌ను తగ్గించి ప్రయాణాన్ని సులభతరం చేయనుంది. 19 కిలో మీటర్ల పొడవున్న ఈ ఎక్స్‌ప్రెస్‌వేను రూ. 4,100కోట్లతో నిర్మించారు. ఎక్స్‌ప్రెస్‌వే మొత్తం రూ. 10,000కోట్లతో నిర్మిస్తుండగా హర్యానా విభాగంలో రెండు ప్యాకేజీలు ఉన్నాయి. ఢిల్లీ-హర్యానా సరిహద్దు నుంచి బసాయి ఆర్‌ఒబి (10.2కి.మీ),బసాయి ఆర్‌ఒబినుంచి ఖేర్కి దౌలా (క్లోవర్‌లీఫ్ ఇంటర్‌చేంజ్) (8.7 కి.మీ) వరకు.

**మహిళా శక్తి అభివృద్ధిలో కొత్త అధ్యాయానికి లిఖిస్తా: ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ :** తాను మూడోసారి ప్రధానమంత్రిగా గెలిస్తే దేశంలో మహిళల అభ్యున్నతికి కొత్త అధ్యాయాన్ని లిఖిస్తానని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సశక్త్ నారీ-వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఏ



సమాజం అయితే మహిళల అభివృద్ధికి అవకాశాలు కల్పిస్తుందో ఆ సమాజం వృద్ధి చెందుతుందని తాను నమ్ముతానని అన్నారు. తమ ప్రభుత్వం వనితల కోసం అమలుచేసిన కేంద్ర ప్రభుత్వపథకాలను ఉదహరించారు. కార్యక్రమంలో భాగంగా స్వయంసహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జి) బ్యాంకు రుణాలుగా దాదాపు రూ. 8,000 కోట్లను మోడీ పంపిణీ చేశారు. రాబోయేలోక్‌సభ ఎన్నికల్లోఅధికారాన్ని నిలుపుకో గలమన్న విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ. 8 లక్షల కోట్లకుపైగా నగదును మహిళలకు పంపిణీ చేశామని ప్రధాని మోడీ తెలిపారు. ఇప్పటివరకు కోటి మంది స్త్రీలు లఖపతి దీదీలుగా మారారని ఆయన అన్నారు. మహిళలకు చిన్న సహాయం చేసినా వారు తిరిగి ఇతరులకు సహాయం చేస్తారనే విషయం తన అనుభవం ద్వారా తెలుసుకున్నానన్నారు. తమ కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించే రాజకీయ నాయకులు దీనిని ఎప్పటికీ అర్థం చేసుకోలేరని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాలు మహిళల అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చేవి కావని తమ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో పథకాలను చేపట్టిందని తెలిపారు. మహిళలు గౌరవంగా జీవించడానికి వారికి మరుగుదొడ్లు ఏర్పాటుచేయడం, శానిటరీ ప్యాడ్‌ల వాడకం గురించి అవగాహన కల్పించడం, వంట చెరుకు పొగ వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించడం వంటి మహిళల సమస్యల గురించి మాట్లాడిన మొదటి ప్రధాని తానే అని మోడీ పేర్కొన్నారు. ఇలా చేసినందుకు కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు నాడు తనను ఎగతాళి చేశాయని, అవమానించాయని గుర్తు చేసుకున్నారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా లబ్ధిదారులతో ఆయన మాట్లాడి వారి పని గురించి అడిగి తెలుసుకున్నారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ మద్దతుతో విజయం సాధించిన, స్వయం సహాయక బృందాల అభ్యున్నతికి సహకరిస్తున్న 'లఖపతి దీదీ'లను మోడీ సత్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలకు కోసమే డ్రోన్‌లను ఆపరేట్ చేయడానికి ఎంపికైన 1,000 మంది 'నమో డ్రోన్ దీదీస్' మహిళలకు వాటిని అందజేశారు.

# ఆస్కార్ వేదికపై పరువు పోగొట్టుకున్న ట్రంప్



**న్యూఢిల్లీ, మార్చి 11:** ఆస్కార్ అవార్డుల వేదికపై డొనాల్డ్ ట్రంప్ నవ్వుల పాలయ్యారు. ఈ వేడుకల వ్యాఖ్యాతను ఉద్దేశించి ఆయన పోస్టు చేసిన గంటలోనే ప్రతిస్పందన వచ్చింది. అవార్డుల ప్రదానోత్సవంపై ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. దీనిలో వ్యాఖ్యాత జిమ్మీను విమర్శించారు. ఈ విషయం వేడుకలు జరుగుతుండగానే అతడి దృష్టికి వచ్చింది. ఇక ఉత్తమ సినిమా అవార్డు ప్రకటించే సమయంలో జిమ్మీప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడే తన పనితీరుపై ఓ సమీక్ష అందిందని పేర్కొన్నాడు. ట్రంప్ పేరు చెప్పకుండా సోషల్ మీడియా పోస్టును చదువుతూ 'ఆస్కార్ వేడుకల్లో జిమ్మీని మించిన చెత్త హోస్ట్ ఎవరూ లేరు. సాధారణ స్థాయి కంటే తక్కువ వ్యక్తి తనకు సాధ్యంకాని దాన్ని ప్రయత్నిస్తున్నట్లు ఉంది. అది ఎప్పటికీ జరగదు. ముందు అతడిని తొలగించి ఎవరైనా చౌకబారు వ్యక్తితో భర్తీ చేయండి అతడు కూడా వేదికను బలంగా చేయగలడు. బ్లా.. బ్లా.. బ్లా.. అని ' రాసుకొచ్చారని పేర్కొన్నాడు. ఇక దీనికి సమాధానంగా కిమ్మెల్ స్పందిస్తూ మీరు ఆ పోస్టును ఏ మాజీ అధ్యక్షుడు ట్రూత్ సోషల్లో రాసి ఉంటారో ఊహించగలరని అతిథులతో అన్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని వీక్షించినందుకు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆ తర్వాత ' మీ జైలు గడువు ఇంకా ముగియలేదా?' అని వెటకారంగా ప్రశ్నించాడు. ఈ మాటకు అక్కడున్న ప్రేక్షకులు గొల్లున నవ్వారు. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే నాలుగు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. వాటికి సంబంధించిన విచారణలు కూడా వేగంగా జరుగుతున్నాయి. మరోవైపు ట్రంప్ 2024 ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

## కరడుగట్టిన అల్ ఖైదా ఉగ్రవాది మృతి..

# అతడి తలపై రూ.40 కోట్ల రివార్డు

**వాషింగ్టన్, మార్చి 11:** ఉగ్రసంస్థ అల్-ఖైదా యెమెన్ శాఖ నాయకుడు ఖలీద్ అల్-బలర్ఫీ మృతి చెందినట్లు మిలిటెంట్ గ్రూప్ ప్రకటించింది. అతడి మృతికి గత కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. అల్-ఖైదా జెండాలో చుట్టి ఉన్న మృతదేహాన్ని చూపుతూ ఓ విడియో విడుదల చేసినట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. అతని వయసు 40 యేళ్ల వరకు ఉంటుందని అంచనా. ఖలీద్ తలపై అమెరికా గతంలో దాదాపు రూ.40 కోట్ల రివార్డు ప్రకటించింది. అల్ ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్ మరణం తర్వాత అత్యంత ప్రమాదకరమైన గ్రూపుగా యెమెన్ శాఖ అవతరించినట్లు చెబుతుంటారు. ఇకపై సాద్ బిన్ అతేఫ్ అల్-అవ్లాకీ నాయకత్వ బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఉగ్రసంస్థ తాజా విడియోలో వెల్లడించింది. పలుసార్లు అమెరికాపై దాడికి పిలుపునిచ్చిన కారణంతో అక్కడి ప్రభుత్వం ఇతడిపైనా దాదాపు రూ.50 కోట్ల రివార్డు ప్రకటించింది. అమెరికాలో ఓ వాణిజ్య విమానాన్ని పేల్చివేసేందుకు అల్ ఖైదా యెమెన్ శాఖ 2009లో విఫలయత్నం చేసింది. 2015లో ఫ్రాన్స్‌లో జరిగిన దాడులు తమ పనే అని ప్రకటించింది. అప్పటి నుంచి అమెరికా ఈ గ్రూప్‌ను అత్యంత ప్రమాదకరమైనదిగా పరిగణిస్తూ వస్తోంది. 2020లో అమెరికా డ్రోన్ దాడిలో ఈ ఉగ్రసంస్థ నాయకుడు ఖాసీం అల్-రిమీ హతమయ్యాడు. అతడి నాయకత్వంలోనే సౌదీలోని అమెరికా నావికాస్థావరంపై దాడి జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు అమెరికన్ సైనికులు మరణించారు. అతడి మృతి తర్వాత ఖలీద్ అల్-బటర్ఫీ బాధ్యతలు తీసుకున్నాడు. సౌదీ అరేబియాలో పుట్టిపెరిగిన ఖలీద్ అల్-బటర్ఫీ 1999లో అఫ్ఘానిస్థాన్‌కు మకాం మార్చాడు. అక్కడ తాలిబన్లతో కలిసి అమెరికా సైన్యంపై దాడులకు పాల్పడ్డాడు.2010లో అల్ ఖైదాలోచేరాడు. యెమెన్‌లోని అబ్యాన్ ప్రావిన్స్ ఆక్రమణలో కీలక పాత్ర పోషించినట్లు అమెరికా తెలిపింది. 2020లోనే అతడు అగ్ర రాజ్య సైనికుల చేతికి చిక్కినట్లు వార్తలు వచ్చాయి.

# సిఎం యోగి ఆదిత్యనాథ్ డీప్‌ఫేక్ విడియో వైరల్..

**లక్నో, మార్చి 11:** సమాజానికి ముప్పుగా మారుతున్న డీప్‌ఫేస్ విడియోలు, ఫోటోల కట్టడికి కేంద్రం చర్యలు చేపడుతున్నా వీటి బెడద మాత్రం తప్పడం లేదు. మార్ఫింగ్ విడియోలను ప్రముఖుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. తాజాగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ డీప్‌ఫేస్ విడియో నెట్టింట వైరల్‌గా మారింది. డయాబెటిక్ ఔషధానికి ప్రచారం చేస్తున్నట్లు అందులో ఉంది. మధుమేహ బాధితులు ఔషధాన్ని కొనుగోలు చేయాలంటూ ఆదిత్యనాథ్ ప్రోత్సహిస్తున్నట్లు కేటుగాళ్లు ఈ విడియోను సృష్టించారు. ఓ న్యూస్ ఛానల్ క్లిప్‌లో ఆయన మాట్లాడుతున్నట్లుగా ఉంది.



హజ్రత్‌సింగ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నకిలీ విడియోలు వైరల్‌గా మారిన విషయం విదితమే. వారు బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు ప్రచారం చేస్తున్నట్లు మార్ఫింగ్ చేశారు. తీవ్ర ముప్పుగా మారుతున్న నకిలీ సమాచార వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల పేర్కొన్నారు. తప్పుడు సమాచారాన్ని గుర్తించి వెంటనే తొలగించాలని సామాజిక మాధ్యమ సంస్థల ప్రతినిధులను కేంద్రం ఆదేశించింది.

# ఎన్నికల కమిషనర్ల నియామకంపై సుప్రీంకు కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మార్చి 11:** సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎన్నికల కమిషనర్ల నియామకం కొత్త వివాదానికి తెరలేపింది. కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను ఈ నెల 15వ తేదీలోగా భర్తీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని కమిటీ వీరిని ఎంపిక చేయనుంది. అయితే దీన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2023లో నాటి తీర్పును అనుసరించి ఈ నియామకాలు చేపట్టేలా ఆదేశాలివ్వాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ క్రమంలోనే ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్రం కసరత్తు మొదలుపెట్టింది. ప్రధాని మోడీ, కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌధరి, కేంద్ర మంత్రి సభ్యులుగా ఉన్న ఎంపిక కమిటీ మార్చి 15లోగా కొత్త కమిషనర్ల పేర్లను ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ప్రక్రియను సవాల్ చేస్తూ మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత జయా ఠాకూర్ సుప్రీంకోర్టు పిటిషన్ దాఖలు చేశారు. ఈసీల నియామకాలపై 2023లో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అనుసరించి తాజాగా నియామకాలు చేపట్టేలా ఆదేశాలివ్వాలని పిటిషనర్ అభ్యర్థించారు. ఎన్నికల కమిషనర్ల నియామకాలపై పార్లమెంటులో చట్టం చేసేవరకు, ప్రధానమంత్రి నేతృత్వంలో లోక్‌సభలో విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) కలిసి సిఇసి, ఇసి నియామకాలు చేపట్టాలని 2023 మార్చిలో




అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయితే గతేడాది డిసెంబరులో కేంద్రం దీనిపై కొత్త చట్టం అమల్లోకి తెచ్చింది. ఎంపిక కమిటీలో సిజెఐ స్థానంలో ప్రధాని సూచించిన కేంద్ర మంత్రిని చేర్చింది. ఈ కొత్త చట్టాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎంపిక కమిటీలో కేంద్రానికి ఎక్కువ అధికారం ఉంటే, ఈసీ స్వతంత్రతకు ముప్పు వాటిల్లితుందని ఆరోపించాయి. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై ఏప్రిల్‌లో విచారణ జరగనుంది.

# ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం పనితీరు భేష్

**శ్రీహరికోట (తడ), మార్చి 11 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి గత నెల 17న ప్రయోగించిన ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం పనితీరు ప్రారంభించింది. ఈ శాటిలైట్‌లోని ఆన్‌బోర్డులో ఆధునిక ఇమేజర్, సౌండర్ పేలోడ్ల ద్వారా భూమి యొక్క అందం చిత్రీకరించబడింది. ఈ ఉపగ్రహంలోని అత్యంత సాంకేతిక ఉపకరణాలు అద్భుతంగా పనిచేస్తున్నట్లు ఇస్రో వర్గాలు పేర్కొన్నాయి. జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా షార్ నుంచి ఈ ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం అందిన మొట్టమొదటి డేటా భారతీయ శాస్త్రవేత్తలకు మిరియోలాజికల్ అధ్యయనాలు, వాతావరణ సూచనలతో పాటు వాతావరణ డైనమిక్స్‌ను అర్థం చేసుకోవడానికి కీలకమైన ఇన్‌పుట్‌గా ఉపయోగపడుతుందని ఇస్రో సోమవారం ఎక్స్‌లో పేర్కొంది. గతంలోను ఇన్‌శాట్ తరహా సమాచార, వాతావరణ అధ్యయనాలకు శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఉపగ్రహాలు భూకేంద్రాలకు ఇప్పటికీ సమాచారం అందిస్తూనే ఉన్నాయి. అయితే సరికొత్త సాంకేతిక విప్లవం ఈ ఇన్‌శాట్ 3డిఎస్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలకు అందడం మొదలుపెట్టింది.

**ముఖద్వారాల ప్రారంభం మళ్లీ వాయిదా:** శ్రీహరికోట సమీపంలో బంగాళాఖాతం, పులికాట్ సరస్సులు కలిసేచోట డ్రెజ్జింగ్ పనులకు మరోసారి అంతరాయం ఏర్పడింది. మంగళవారం పులికాట్ పూడిక తీత పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభోత్సవం చేస్తారని ప్రకటించి ఉన్నారు. ఇందుకు సంబంధించి తడలో ఏర్పాట్లు కూడా మొదలయ్యాయి. అయితే సోమవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమం వాయిదా పడినట్లు స్థానిక అధికారులకు సమాచారం అందింది.



ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం తీసి పంపించిన భూమి

# 'ప్రథమ మహిళ'గా అధ్యక్షుడి కుమార్తె.. పాక్ కీలక నిర్ణయం

**ఇస్లామాబాద్, మార్చి 11:** పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) సహ చైర్మన్ ఆసిఫ్ అలీ జర్దారీ రెండోసారి దేశాధినేత పగ్గాలుచేపట్టారు. పాక్ 14వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ క్రమంలోనే దేశ ప్రథమ మహిళగా తన కుమార్తె 31 యేళ్ల ఆసిఫా భుట్టోను అధికారికంగా గుర్తిస్తూ ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు పాక్ మీడియా కథనాలు సోమవారం వెల్లడించాయి. సాధారణంగా దేశాధ్యక్షుడి సతీమణికి ప్రథమ మహిళ హోదా లభిస్తుంది. అయితే జర్దారీ భార్య, మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో 2007లో హత్యకు గురైన విషయం విదితమే. ఆ తర్వాత ఆయన మరో వివాహం చేసుకోలేదు. 2008-13 మధ్య తొలిసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో ప్రథమ మహిళ హోదాను ఖాళీగా ఉంచారు. ఈ క్రమంలోనే తాజా పదవీ కాలంలో ఈ హోదా చిన్న కుమార్తె ఆసిఫాకు ఇవ్వాలని జర్దారీ నిర్ణయించినట్లు కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఈ విషయంపై అధ్యక్షుడి పెద్ద కుమార్తె భక్తావర్ భుట్టో చేసిన పోస్ట్ ఈ కథనాలను మరింత బలపరుస్తోంది. 'కోర్టు విచారణలు, న్యాయపోరాటం దగ్గర్నుంచి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసే వరకు జర్దారీకి అన్ని వేళలా మా పాక్ ప్రథమ మహిళ ఆసిఫా వెన్నంటే నిలిచింది' అని ఆమె పోస్టు చేశారు. దీంతో పాక్ ప్రథమ మహిళగా ఆసిఫా భుట్టో ప్రకటన ఖాయమనే తెలుస్తోంది. 2020లో ఆమె తొలిసారిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అప్పటి నుంచి పిపిపి పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. జర్దారీ ప్రమాణస్వీకార కార్యక్రమానికీ ఆమె హాజరయ్యారు.



అధ్యక్షుడి జీవిత భాగస్వామి కాలం చేస్తే ఆయన కుమార్తెలు, సోదరీమణులు లేదా మేనకోడళ్లకు ప్రథమ మహిళ హోదా ఇవ్వడం కొన్ని దేశాల్లో అధికారికమే. అమెరికా మాజీ అధ్యక్షుడు ఆండ్రూ జాక్సన్ తన హయాంలో తన మేనకోడలు, ఎమ్లీ డోనెల్సన్‌ను దేశ ప్రథమ మహిళగా ప్రకటించారు. అగ్రరాజ్యంలో మరో ఇద్దరు మాజీ అధ్యక్షుడు చెస్టర్ ఆర్థర్, గ్రోవర్ క్లీవ్ ల్యాండ్ తమ సోదరీమణులకు ఆ హోదా కల్పించారు.


# బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి ఎంపి రాహుల్ కాశ్వాన్



**జైపూర్, మార్చి 11:** రెండుసార్లు చురు నియోజకవర్గంనుంచి ఎంపిగా గెలిచిన షెకావత్‌ప్రాంత జాట్ నాయకుడు యువ లోక్‌సభ సభ్యుడు రాహుల్ కాశ్వాన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. న్యూఢిల్లీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. 47 ఏళ్ల కాశ్వాన్ 2.94 లక్షల ఓట్ల మార్జిన్‌తో 2014ఎన్నికల్లో గెలిచారు. చురు లోక్‌సభ నియోజకవర్గం చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ మెజార్టీని ఆయన సాధించారు. తనతండ్రి రామ్‌సింగ్ కస్వాన్ తర్వాత ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 2019లో మరోసారిచురునియోజకవర్గంనుంచే కాశ్వాన్ ఎన్నికయ్యారు. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి రఫీక్ మాండేలియాపై సుమారు 3.34 లక్షల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఢిల్లీనుంచి డిగ్రీ పొందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సేల్స్‌నుంచి డిప్లొమా కూడా తీసుకున్నారు. విద్యార్థి దశనుంచేక్రియాశీలక రాజకీయాల్లో ఎక్కువ పాల్గొనే రాహుల్ సొంతంగా వ్యాపార సంస్థను నెలకొల్పారు. కశ్వాన్ పూర్వీకులు చురు జిల్లాలోని కల్రి గ్రామానికి వలసవచ్చారు. హర్యానాలోని భివాని జిల్లా మాతాని తహసీల్‌లో ఉంది. నీలు కాశ్వాన్‌ను 2000వ సంవత్సరంలో వివాహం చేసుకున్న రాహుల్‌కు ఇద్దరు కుమారులున్నారు. కాశ్వాన్ తాత దీప్‌చంద్ కాశ్వాన్ స్వాతంత్ర్య సమరయోధులు. తల్లి కమలా కాశ్వాన్‌కూడా సాదుల్‌పూర్‌నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. చురుజిల్లాలో ఆయనకు మంచి పలుకుబడి ఉంది. సీనియర్ బిజెపినేత మాజీ సీఎం వసుంధరరాజేకు అత్యంత ఆప్తునిగా కొనసాగారు. రాజస్థాన్‌లో 15శాతం వాటాతో ఉన్న పవర్‌ఫుల్ జాట్ తెగకు చెందిననాయకుడిగా మంచి పేరుంది. రైతుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు చేసిన కుట్రలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. బిజెపికి ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎంపి పదవికి కూడారాజీనామాచేసారు. ఈసారి ఎన్నికల్లో కశ్వాన్‌కు పార్టీఇ టికెట్ ఇచ్చే ఉద్దేశ్యం లేదు. పారాలింపిక్స్ నక్రీడాకారుడు దేవేంద్ర ఝఝూరియాకు చురు టికెట్ ఇస్తోంది. అందువల్లనే కాశ్వాన్ వెంటనే రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.

# ఐటి అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను సవాల్ చేసిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ,మార్చి 11:** ఆదాయపు పన్ను పెనాల్టి కేసుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ హైకోర్టులో అప్పీలుచేసింది. పిటిషన్‌ను అత్యవసర విచారణచేయాలన్న కాంగ్రెస్ విజ్ఞప్తికి హైకోర్టు అనుమతించింది. ఆదాయపు పన్ను అప్పిలేట్



ట్రిబ్యునల్ తమ అభ్యర్థనను తిరస్కరించడంపై స్టే ఇవ్వాలని కోరుతూ అప్పీలును ఇపుడు ఢిల్లీ కోర్టు విచారణ చేయనున్నది. 2018-19 సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను బకాయిలను జరిమానాతో సహా వసూలుకు ఐటి శాఖ నోటీసులు జారీచేసిన సంగతి తెలిసిందే. సీనియర్ న్యాయవాది వివేక్ తంకా ఈ పిటిషన్‌ను దాఖలుచేసారు. చీఫ్‌జస్టిస్ మన్మోహన్; జస్టిస్ తుషార్‌రావ్ గేదెల బెంచ్‌పై పిటిషన్ విచారణకు వచ్చింది. గత వారంలోనే ఐటిఎటి కాంగ్రెస్ అప్పీలును తిరస్కరించింది. పన్ను రిటర్నుల్లో గతసంవత్సరాలకు సంబంధించి ఉన్న లోపాలు, అవకతవకలపై భారీ జరిమానాలు విధించింది. పార్టీ అంతకుముందు ఐటి ట్రిబ్యునల్ ఉత్తర్వులనుకూడా హైకోర్టులో సవాల్‌చేసింది. లోక్‌సభ ఎన్నికల సమయంలోనే ఉద్దేశ్యపూర్వకంగా ఐటిశాఖ వ్యవహరించిందని వాదించింది. అయితే కాంగ్రెస్ అప్పీలును ట్రిబ్యునల్ తిరసనకరించింది. 210 కోట్లు చెల్లించాలని జారీచేసిన ఆదాయపు పన్నుశాఖ నోటీసులపై స్టేవిధిం చేందుకు తిరస్కరించింది.

# బిజెపి 'చోర్ బజార్'ను నాశనం చేస్తాం శివసేన (యుటిబి) చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే

**ముంబై, మార్చి 11:** లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 'దొంగ మార్కెట్'ను నాశనం చేస్తామని శివసేన (యుటిబి) చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే అన్నారు. గతంలో తమ స్నేహాన్ని చూసిన బిజెపి ఇప్పుడు తమ ఎన్నికల గుర్తు అయిన కాగడ మంటల సెగ చూస్తుందని మండిపడ్డారు. ఆదివారం ముంబై సబర్బన్‌లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఉద్ధవ్‌ఠాకరే మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ఎప్పుడూ ఏ ఉద్యమంలోనూ, పోరాటంలో పాల్గొనలేదని గుర్తు చేశారు. 'స్వాతంత్ర ఉద్యమంలో, సంయుక్త మహారాష్ట్ర పోరాటంలో లేదా మరాఠ్వాడా ముక్తి సంగ్రామంలో బిజెపి భాగం కాలేదు. దానికి లాక్కోవడమే తెలుసు. ఎన్నికల్లో బిజెపి 'చోర్‌బజార్'ను నాశనం చేస్తాం. బిజెపి మా స్నేహాన్ని చూసింది. ఇప్పుడు మన 'మషాల్' (ఎన్నికల చిహ్నం కాగడ) వేడిని చూస్తుంది' అని అన్నారు.




కాగా, బిజెపి అవినీతి కార్యక్రమాల్లో భాగం కావద్దని ముంబై పౌర అధికారులను ఉద్ధవ్‌ఠాకరే కోరారు. ముంబై వాయువ్య లోక్‌సభ స్థానం అభ్యర్థి అమోల్ కీర్తికర్ అని పునరుద్ఘాటించారు. మరోవైపు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన సిట్టింగ్ ఎంపి గజానన్ కీర్తికర్ కుమారుడు అమోల్‌ను అభ్యర్థిగా ఉద్ధవ్ ఠాకరే ప్రకటించడంపై 2019లో అక్కడి నుంచి పోటీ చేసి ఓడిన కాంగ్రెస్ నాయకుడు సంజయ్ నిరుపమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రధాని మోడీ 'అరుణాచల్' పర్యటనపై చైనా అక్కసు!


**బీజింగ్,మార్చి 11:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించడంపై చైనా తన అక్కసు వెళ్లగక్కింది. ఈ విషయమై భారత్‌తో దౌత్యపరంగా తమ నిరసనను తెలియజేసినట్లు సోమవారం వెల్లడించింది. 'జాంగ్నన్' ప్రాంతం తమ భూభాగమని, అక్కడ భారత్ వేస్తోన్న అడుగులు ..సరిహద్దు వివాదాన్ని మరింత క్లిష్టతరం చేస్తాయని డ్రాగన్ విదేశాంగ మంత్రి ప్రతినిధి వాంగ్‌వెన్‌బిన్ పేర్కొనడం గమనార్హం. అరుణాచల్‌ను చైనా 'జాంగనన్'గా పేర్కొంటోంది.జాంగ్‌నన్ ప్రాంతం చైనాలో భాగం. చట్ట విరుద్ధంగా ఏర్పాటుచేసిన అరుణాచల్‌ను మేం ఎన్నడూ గుర్తించలేదు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇరుదేశాల సరిహద్దు సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. జాంగ్‌నన్‌ను అభివృద్ధి చేసే హక్కు ఆ దేశానికి లేదు. ఇటువంటి చర్యలు సరిహద్దు వివాదాన్ని మరింత జటిలం చేస్తాయి. చైనా భారత్ సరిహద్దులోని తూర్పుప్రాంతంలో ఆ దేశ ప్రభుత్వాధినే పర్యటనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నాం. ఈ విషయమై 'మా నిరసనను తెలియజేశాం' అని వెన్‌బిన్ తెలిపారు. చైనా-భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు



సైనిక బలగాలను సాయుధ సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే 'సేలా' సొరంగ మార్గాన్ని ప్రధాని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా అరుణాచల్ ప్రదేశ్‌లో నేతలు పర్యటించిన ప్పుడల్లా డ్రాగన్ అభ్యంతరం తెలుపుతోంది. అయితే ఈ రాష్ట్రం తమ అంతర్భాగమని భారత్ పలు మార్లు తేల్చి చెప్పింది. గతేడాది ఇక్కడి 11 ప్రాంతాలకు బీజింగ్ కొత్త పేర్లు పెట్టడాన్ని కూడా తీవ్రంగా ఖండించింది.

# ప్రాణం తీసిన టెస్లా కారు రివర్స్

**వాషింగ్టన్,మార్చి 11:** అమెరికాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. డ్రైవింగ్ మోడ్‌లో ఉండాల్సిన టెస్లా కారును పొరపాటున రివర్స్ మోడ్‌కు మార్చడంతో అది చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అమెరికా రిపబ్లికన్ పార్టీ సెనెటర్ మిట్స్ మెకానెల్ బంధువు, ప్రముఖ షిప్పింగ్ కంపెనీ ఫార్‌మోస్ట్ గ్రూప్ సీఈఓ ఎంజెలా చావో (50) మృతి చెందారు. ఆమె మిత్రులతో కలసి టెక్సాస్‌లోని ఆస్టిన్ సమీపంలో ఉన్న తన ప్రైవేటు అతిథి గృహానికి వెళ్లారు.



# కుమార్తె గొంతు కోసి చంపిన ప్రొఫెసర్.. ఆ తర్వాత ఆత్మహత్య

**చండిగఢ్,మార్చి 11:** యూనివర్సిటీలో ప్రొఫెసర్ అయిన వ్యక్తి తన కుమార్తె గొంతుకోసి హత్యచేశాడు. ఆ తర్వాత అతను కూడా గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యూనివర్సిటీలోని ఆ ప్రొఫెసర్ ఆఫీస్‌లో ఇద్దరి మృతదేహాలను భార్య గుర్తించింది.హర్యానాలోని హిసార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది.35 ఏళ్ల సందీప్ గోయల్ 2016నుంచి హిసార్‌లోని లాలా లజపత్ రాయ్ యూనివర్సిటీ ఆఫ్ వెటర్నరీ అండ్ యూనిమల్ సైన్సెస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 8ఏళ్ల కుమార్తెతో కలిసి స్కూటర్‌పై రెడ్‌కు వెళ్తున్నట్లు భార్యకు చెప్పాడు. అయితే యూనివర్సిటీ తన కార్యాలయానికి కూతుర్ని తీసుకెళ్లాడు. అక్కడ సర్జికల్ బ్లేడ్‌తో ఆమె గొంతు కోసి చంపాడు. అనంతరం అదే బ్లేడ్‌తో తన గొంతుకోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, భర్త సందీప్,కుమార్తె ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య ఆందోళన చెందింది. యూనివర్సిటీకి వెళ్లి చూడగా వెటర్నరీ సర్జరీ, రేడియోలజీ విభాగం బయట సందీప్ స్కూటర్ కనిపించింది. అక్కడ గేటు మూసిఉండడంతో సెక్యూరిటీ గార్డును పిలిచింది. ఆఫీస్ గదిలోకి వెళ్లి చూడగా భర్త సందీప్, కుమార్తె రక్తం మడుగుల్లో మరణించి ఉన్నారు. దీంతో షాకైన భార్య పోలీసులకు సమాచారం ఇచ్చింది. మరోవైపు ప్రొఫెసర్ సందీప్ డిప్రెషన్‌లో ఉన్నట్లు సహోద్యోగులు చెప్పారని పోలీసులు తెలిపారు. డాక్టర్‌తో మాట్లాడి ఆయన ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకుంటామని అన్నారు. ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. తండ్రి కుమార్తెల మృత దేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈసంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవోపేతంగా యాదగిరీశుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## స్వామివారికి పట్టువస్త్రసాలు సమర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి దంపతులు

## ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించిన పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:** యాదగిరిగుట్టపై వెలసిన స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. బ్రహోత్మవాల్లో భాగంగా ఉదయం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం విశ్వక్సేన ఆరాధన, స్వస్తివాచనం, రక్షాబంధన కార్యక్రమాలు శ్రీపాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా ప్రధానార్చ కులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కుటుంబసమేతంగా విచ్చేసి ప్రభుత్వం తరుపున శ్రీస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి బ్రహ్మోత్స వాలలో మొదటి కార్యక్రమమైన స్వస్తివాచనంకు దీపప్రజ్వలనతో ప్రారంభించారు. ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండాసురేఖ, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నీరు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి దేవస్థాన వేదపండితులు ఛతుర్వేదములతో వేదాశీర్వచనం అందజేశారు. దేవాదాయ శాఖ అధికారులు, అనువంశిక ధర్మకర్త, కార్యనిర్వహణాధికారి, దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. వీరికి స్వాగతం పలికిన వారిలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఎం.రామకృష్ణారావు, ఉప కార్యనిర్వహణాధి కారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగసిబ్బంది ఉన్నారు.

# నేడు కేబినెట్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ మంగళవారం సమావేశం కానుంది. మధ్యాహ్నం 12 గంటలకు సచివాలయంలో జరిగే ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఎన్నికల కోడ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు రూ.2,500చొప్పున అందించే ఆర్థిక సహాయ పథకంపై చర్చించే అవకాశం ఉంది.

నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకాలను ఆమోదించనున్నట్లు సమాచారం. ఇందిరమ్మ ఇళ్ల పథకం లాంఛనంగా భద్రాచలంలో ప్రారంభించిన నేపథ్యంలో హడ్కో నుంచి రూ.3వేల కోట్ల మేర రుణాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తెలుపనున్నారు. గవర్నర్ కోటాలో ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీఖాన్ పేర్లను ఎమ్మెల్సీ పదవులకు ప్రతిపాదించేందుకు మరోసారి కేబినెట్ ఆమోదం తెలుపనుంది.

# హైకోర్టులో మాజీ ఎంపి కొత్తపల్లి గీతకు ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీతకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. అవినీతి కేసులో ఆమెకు సిబిఐ కోర్టు గతంలో ఐదేళ్ల శిక్ష విధించగా ఆమె హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో సిబిఐ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి అనుమతించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను మోసం చేసి రుణం పొందారనే కేసులో సిబిఐ కోర్టు గీత.ఆమె భర్తతో పాటు మరో ఇద్దరికి సెప్టెంబర్ 13, 2022లో ఐదేళ్ల శిక్ష విధించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె హైకోర్టును ఆశ్రయించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కొత్తపల్లి గీత పోటీ చేయనున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సిబిఐ కోర్టు తీర్పు వల్ల పోటీకి అనర్హులయ్యే అవకాశం ఉందని వాదించారు. విచారణ అనంతరం ధర్మాసనం స్టే విధించి... లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించింది. కాగా, కొత్తపల్లి గీ అరకు నియోజకవర్గం నుంచి 2014లో వైసీపీ నుంచి ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం ఆమె బిజెపిలో ఉన్నారు.

# ఏప్రిల్ 8 నుంచి 18 వరకు ఎస్‌ఎ-2 పరీక్షలు

## 23న ఫలితాల ప్రకటన..

## 24 నుంచి వేసవి సెలవులు

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సమ్మెటీవ్ అసెస్‌మెంట్(ఎస్‌ఎ)–2 పరీక్షలను ఏప్రిల్ 8 నుంచి ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 18 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్టు ఎస్‌సీఈఆర్‌టీ డైరక్టర్ సోమవారం పరీక్షల షెడ్యూల్‌ను జారీ చేశారు. 7వ తరగతి వరకు ఉదయం పూట పరీక్షలను నిర్వహించాలని.. 8, 9 తరగతుల వారికి మధ్యాహ్నం పరీక్షలను నిర్వహించనున్నారు. 18 వరకు పరీక్షలను నిర్వహించిన అనంతరం 22 వరకు జవాబు పత్రాల మూల్యాంకనం కొనసాగిస్తారు. ఏప్రిల్ 23న పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసి ఫలితాలను ప్రకటించనున్నారు. అనంతరం ఏప్రిల్ 24 నుంచి 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించిన వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి.

# టి-శాట్ సిఇఒగా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణ స్కిల్ అకాడమిక్ అండ్ ట్రెనింగ్ టి–శాట్‌నెట్ వర్క్ ఛానళ్ళ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ప్రముఖ పాత్రికేయుడు బోదనపల్లి వేణు గోపాల్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తెలంగాణ ఐటి శాఖ అదనపు కార్యదర్శి కిరణ్‌కుమార్ ఇతర సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో చానల్ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా బోదనపల్లి వేణు గోపాల్ మాట్లాడుతూ చానళ్ళను నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు.టిసాట్‌ను విస్తరిం చడం జరుగుతందని ఆయన తెలి పారు. రైతులు, వ్యవసాయం, గ్రామీణ, వైద్యం సం బంధించిన అంశాలలో ప్రజలకు చైతన్యం పెంచేలా చేస్తామని ఆయన తెలిపారు. ము ఖ్యంగా నిరుద్యోగులకు పోటీ పరీక్షల్లో తర్ఫీదు ఇవ్వడానికి దీనిని వాడుకుంటామని తెలిపారు.

# కెటిఆర్.. నోటి కొచ్చినట్లు మాట్లాడకు

## ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, వెడ్మబొజ్జపటేల్

**హైదరాబాద్,మార్చి 11,ప్రభాతవార్త:** బిడ్డా కెటిఆర్ మా ముఖ్యమంత్రిపై నోటికొచ్చినట్లు మాట్లాడుతావా నీకు మా రేవంత్‌రెడ్డిపై విమర్శచేసే స్థాయి ఉందా అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జ పటేల్ నిలదీశారు. సోమవారం శాసనసభ కాంగ్రెస్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ముసుగులో ఇచ్చిన హామిలు నెరవేర్చకుండా అన్ని వర్గాలను మోసం చేశారు అని ఎమ్మెల్యేలు విమర్శించారు. రేవంత్‌రెడ్డికి తెలంగాణ ప్రజల్లో ఆధరణ చూసి ఓర్వలేకపోతున్నారని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ నామరూపాలు లేకుండా పోతుంది అని వారు అన్నారు. వంద కోట్ల ఆఫర్ చేసినా పోటీచేయడానికి మీకు ఎంపి అభ్యర్థులు దొరకడంలేదన్నారు.

# డిప్యూటీసిఎంకు అవమానంతో బయటపడిన కాంగ్రెస్ నిజస్వరూపం

## సిఎం రేవంత్‌రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలి

## బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** దళిత సామాజిక వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను యాదగిరి లక్ష్మీనరసింహా స్వామి సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘోరంగా అవమానించారని బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. భట్టిని అవమానించి కాంగ్రెస్ తన నిజస్వరూపాన్ని బయటపెట్టిందని విమర్శించారు. ఇది యావత్ దళిత జాతిని అవమానించినట్టుగా బీఎస్పీ భావిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా ట్వీట్టర్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. నిత్యం ఇందిరామ్మ రాజ్యం, ప్రజాపాలన, 6 గ్యారంటీలు అంటూ ఊదరగొడుతున్న ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఏ పాపం చేశారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను అవమానించారని ప్రశ్నించారు.

తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత జాతికి క్షమాపణ చెప్పాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. యాదాద్రి దేవాలయంలో పూజల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దంపతులతోపాటు సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలను గౌరవంగా ఎత్తయిన కుర్చీలపై కూర్చోబెట్టి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను అవమానకరంగా తక్కువ ఎత్తయిన పీఠలపై కూర్చోబెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి పేద ప్రజలంటే గౌరవం లేదని విమర్శించారు. అధికార పర్యటనలో ప్రోటోకాల్ పాటించకుండా దళితులను అవమానించడం దారుణమన్నారు.

# మహిళా సదస్సుకు విస్తృత ఏర్పాట్లు

## అధికారులతో సమీక్షించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



సోమవారం సచివాలయంలో సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** సికిందరాబాద్ పెరేడ్‌గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించినున్న రాష్ట్ర మహిళా సదస్సు ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్షించారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో సిఎస్ మాట్లాడుతూ ఈ మహిళా సదస్సుకు దాదాపు లక్ష మంది స్వయం సహాయక మహిళా సభ్యులు పాల్గొంటున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సదస్సు ప్రాంగణంలో సరిపడ సీట్లు, తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

ప్రాంగణ సమీపంలో ఆయా జిల్లాల నుంచి వచ్చే బస్సులకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, గేట్‌ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రాంగణంలో వారికి సిద్దంగా ఉన్న సీట్ల వరకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. సదస్సులో పాల్గొనే ప్రజాప్రతినిధులు పాల్గొంటున్న మహిళలకు సరిపడా సీటింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మైక్ సిస్టం ఏర్పాటు, బారికేడింగ్, ప్రత్యేక క్యూ లైనట్లు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిజిపి రవిగుప్తా, అడిషనల్ డిజి అభిలాష బిస్త్, సిటీ పీలసు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, మున్సిపల్ శాఖ డైరక్టర్ దివ్య. పంచాయతీరాజ్‌శాఖ కమిషనరన అనితా రామచంద్రన్, హైదరాబాద్, మేడ్చేల్ మల్కాజిరిగి జిల్లా కలెక్టర్లు అనుదీప్, గౌతమ్, సాంస్కృతిక శాఖ డైరక్టర్ మామిడి హరికృష్ణ, సిటీ అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్‌జిత్, రోడ్లు భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ ఛీఫ్ గణపతిరెడ్డి పాల్గొన్నారు.

# నయా దేశ్‌ముఖ్ రేవంత్ పాలనను ఎండగట్టాలి: బాల్క సుమన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** దళితులు, బీసీ మంత్రులను, ఉపముఖ్యమంత్రులను వాళ్ల కాళ్ల దగ్గర కూర్చోపెట్టుకుంటున్న ఈ నయా దేశ్‌ముఖ్ రేవంత్‌రెడ్డి పాలనను ఎండగట్టాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రజలను కోరారు. సోమవారంనాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ ఇలా లేదని, ఇది కొత్త సంప్రదాయమని పేర్కొన్నారు. గతంలో కులం సంఘం మీటింగ్‌లో పాల్గొని మేమే పరిపాలన చేయాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎస్సీ,బీసీలు పాలించబడేటోళ్లు, మేం దేశ్‌ముఖ్‌లం... పాలించేటోళ్లం అని రేవంత్ చెప్పారని, ఇవాళ అది ఆచరణలో చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు.

# చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్?

## బిఆర్ఎస్ టికెట్ వద్దంటున్న గుత్తా తనయుడు

## చేవెళ్ల, నల్లగొండ, భువనగిరిలో అభ్యర్థుల ఎంపికపై కెసిఆర్ కసరత్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** బిఆర్ఎస్ తరఫున చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ పేరు ఖరారైనట్లు సమాచారం. చేవెళ్లతో పాటు నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ నియోజకవర్గాల(భువనగిరి,నల్లగొండ) ఎన్నికల కార్యాచరణపై పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దిశానిర్దేశం చేశారు. చేవెళ్లలో సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి ఎన్నికల పోటీ నుంచి తప్పుకోవడంతో ప్రత్యామ్నాయంగా అభ్యర్థి విషయమై సమావేశంలో చర్చించారు. కొన్ని వ్యక్తిగత,ఇతర కారణాల రీత్యా రంజిత్‌రెడ్డి ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, ఆయన ఎక్కడికీ వెళ్లరని పార్టీలోనే కొనసాగుతారని కెసిఆర్... పార్టీ నేతలకు వివరించినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పరంగా చూస్తే మెజారిటీ ఉందని, లోక్‌సభ ఎన్నికల్లోనూ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసినట్లు సమాచారం. కాసాని జ్ఞానేశ్వర్ అభ్యర్థిత్వానికి నేతలు మొగ్గు చూపినట్లు సమాచారం. లోక్‌సభ టికెట్ ఆశించి, ఆ తర్వాత వెనక్కి తగ్గిన గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతల సమావేశానికి హాజరు కాలేదు. ఆశావాహ అభ్యర్థులకు సంబంధించి కెసిఆర్ ఆరా తీశారు.

## ముస్లింలంటే చిన్నచూపు..

# గాడ్సే ఆలోచనల ప్రతిరూపమే సిఎఎ

## ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 11:** కేంద్ర ప్రభుత్వ 'పౌరసత్వ సవరణ చట్టం–2019(సిఏఏ) అమల్లోకి తీసుకురావడంపై ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసి స్పందించారు. మతం ఆధారంగా కాకుండా హింసకు గురైన వారికి ఆశ్రయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది విభజన చట్టం... ముస్లింలను రెండో తరగతికి పంపాలన్న గాడ్సే ఆలోచన లకు ఇది ప్రతిరూపమని ఆరోపించారు. 'సిఏఏపై మాకున్న అభ్యంతరాలు అలాగే ఉన్నాయి. వీటి నిబంధనలను ఐదేళ్లగా ఎందుకు పెండింగ్‌లో పెట్టారు? ఇప్పుడే ఎందుకు అమలు చేస్తున్నారు? అని ప్రశ్నించారు. వీటికి కేంద్రం సమాధానం చెప్పాలన్నారు. ముస్లింలే లక్ష్యంగా సిఏఏ, శీఎన్‌పిఆర్– శీఎన్ఆర్‌సీ తెచ్చారని ఆరోపిం చారు. ఈ మేరకు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎక్స్(ట్విట్టర్)లో పోస్టు పెట్టారు.

## డిఎస్సీతోపాటు టెట్ పరీక్ష నిర్వహించకుంటే

# రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి, నిరుద్యోగుల ఆందోళనలు

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 11, ప్రభాతవార్త:** డిఎస్సీతోపాటు టెట్ నిర్వహించాలని, ఖాళీగా ఉన్న 24 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టెట్, డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడానికి ప్రభుత్వానికిగల అభ్యంతరం ఏమిటి అని ప్రశ్నించారు. టెట్, డిఎస్సీ ఒకే సారి నిర్వహించాలని కోరుతూ ఆనేక మంది విద్యార్థులు, నిరుద్యోగులు సోమవారం సైఫాబాద్‌లోని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. టెట్ పాస్ కాకపోతే డిఎస్సీకి అర్హత లేదని, అయితే టెట్ నిర్వహించి ఆరు నెలలు గడిచిందని గత టెట్ పరీక్షలో కేవలం 10 శాతం మంది మాత్రమే పాసైనారని, 90 శాతం మంది ఫైయిల్ అయ్యారని బిఇడి, డిఇడి పాసైన వారు 7 లక్షల మంది ఉన్నారని, కాని వారిలో టెట్ పాసైన వారు మూడు లక్షల మంది మాత్రమే ఉన్నారన్నారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం 11 వేల టీచర్ పోస్టులు భర్తీకి డిఎస్సీ ప్రకటించిందని, కాని 24 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. మరో పదివేల మంది సెకండరీ గ్రేడ్ టీచర్ల స్కూల్ టీచర్లకు అసిస్టెంట్లుగా ప్రమోషన్ కల్పిస్తే ఇంకో పదివేల పోస్టులు వస్తాయని చెప్పారు. మొత్తం టీచర్ల పోస్టుల భర్తీకి, టెట్ పరీక్షకు ఒకేసారి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో బిసి నాయకులు నీల వెంకటేష్, సి.రాజేందర్‌ముదిరాజ్, వేముల వెంకటేష్, అనంతయ్య, మట్టా జయంతిగౌడ్, ఉదయ్‌నేత తదితరులు పాల్గొన్నారు.




పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడిలో పాల్గొన్న ఎంపి ఆర్.కృష్ణయ్య

# పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త :** తెలంగాణలో పేదోడి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలో హనుమంతుని గుడి లేని ఊరు, ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని వ్యాఖ్యానించారు. సోమవారం ఆయనిక్క మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కేసీఆర్ పాలన అంటే నలుగురి కుటుంబ పాలన అనీ, కాంగ్రెస్ పాలన అంటే నాలుగు కోట్ల మంది ప్రజా పాలనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా సోమవారం ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించుకోవడం హర్షణీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేసి చూపుతామనీ, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత్ విద్యుత్ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రారంభోత్సవం చేశామన్నారు. ధనిక రాష్ట్రమని డబ్బా కొట్టిన కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పు చేసి ఊరికి 7 ఇళ్లు అయినా ఇచ్చాడా అని ప్రశ్నించారు. పదేండ్లు కేసీఆర్‌కు అధికారమిస్తే వందల ఎకరాలలో ఫాం హౌస్ కట్టుకున్నాడు తప్ప పేదల ఇళ్లకు ఒక్క ఇటుకైనా పేర్చలేదని విమర్శించారు. ఈ పథకాన్ని ప్రారంభించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

**సింగరేణి ఉద్యోగాల స్థానికతపై డిప్యూటీ సీఎం భట్టికి విజ్ఞప్తి**

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పరిధిలో ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం నాలుగు ఉమ్మడి జిల్లాలు సింగరేణి స్థానికతను కలిగి ఉన్నాయని ఈ జిల్లాలలో నిరుద్యోగులు స్థానికత కిందికి వస్తారని మంత్రి పొన్నం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ చూపిన డిప్యూటీ సిఎంకు మంత్రి పొన్నం ధన్యవాదాలు తెలిపారు.

# నకిలీ పాస్‌పోర్టుల స్కాంలో ముగ్గురు పోలీసులుసహా నలుగురి అరెస్టు

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** హైదరాబాద్, బోధన్ కేంద్రంగా వెలుగు చూసిన నకిలీ పాస్‌పోర్టు స్కాంలో మరో నలుగురిని సిఐడి అధికారులు సోమ వారం అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు పోలీసు అధికారులున్నారు. దీంతో ఈ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 22కు చేరింది. రెండు నెలల క్రితం వెలుగు చూసిన ఈ స్కాం వల్ల శ్రీలంకతో పాటు బంగ్లాదేశ్‌కు చెం దిన పలువురు భారత పౌరులుగా చలామణి అయి విదేశాలకు భారత పాస్‌పోర్టులతో ఉడాయించడం తెలిసిందే. ఈ స్కాంలో నకిలీ పాస్‌పోర్టులు పొందిన వారితో పాటు వీరికి సహకరిం చిన బ్రోకర్లను అరెస్టు చేయడం విదితమే. చెన్నై, బెంగళూరులలో దళారులు పట్టుబడిన క్రమంలో ఈ స్కాం రట్టయ్యింది. కాగా ఈ స్కాం తెలంగాణలోని హైదరాబాద్, బోధన్ కేంద్రంగా కొనసాగినట్లు సిఐడి విచారణలో తేలింది. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు 18 మంది అరె స్టయ్యారు. తాజాగా ఈ కేసులో నగరంలోని ఎస్ఆర్ నగర్‌కు చెందిన కొప్పిశెట్టి కల్యాణ్ అనే వ్యక్తితో పాటు మారెడ్‌పల్లి ట్రాఫిక్ విభాగం ఏఎస్ఐ తిప్పన్న, పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ నజీర్ పాషా, హాకా భవన్‌లోని షీ బృందాల విభాగం ఏఎస్ఐ గుంటూరు వెంకటేశ్వర్లు అరెస్టయ్యారు. వీరిని నాలుగు రోజులుగా వి చారించిన సిఐడి అధికారులు సోమవారం నాడు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి న్యాయస్థానం ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. ఈ స్కాంలో మొత్తం 125 మంది నకిలీ పాస్‌పోర్టులు పొందినట్లు సిఐడి గుర్తించింది. ఇందులో 95 మంది శ్రీలంక పౌరులుండగా మిగతా 30 మంది ఇతరులున్నారు. వీరి పాస్‌పోర్టులు అక్రమమని తేలడంతో దీనిపై పాస్‌పోర్టు విభాగానికి ఫిర్యాదు చేశారు. తప్పుడు పద్దతులతో నకిలీ పాస్‌పోర్టులు పొంది విదేశాలకు ఉడాయించిన వారిని అరెస్టు చేసేందుకు ఆయా దేశాలలోని రాయబార కార్యాలయాలకు సమాచారం అందించి లుకవుట్ నోటీసులు జారీ చేశారు. సిఐడి అదనపు డిజి శిఖా గోయల్ ఈ కేసును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

# ఎసిబికి పట్టుబడిన టాక్స్ ఇన్‌స్పెక్టర్

## ఓనర్‌షిప్ మార్పునకు రూ. 8 వేలు డిమాండ్



ఎసిబికి పట్టుబడిన రాధాకృష్ణ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మార్చి 11, ప్రభాతవార్త:** లంచం తీసుకుంటుండగా ఓ జీహెచ్‌ఎంసీ ట్యాక్స్ ఇన్స్పెక్టర్‌ని రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకు న్నారు. ప్లాట్ ఓనర్‌షిప్ మార్పు చేసేందుకు రూ.8వేల లంచం డిమాండ్ చేసిన నేపథ్యంలో సరూర్‌నగర్ సర్కిల్ ట్యాక్స్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణను ఏసీబీ అధికా రులు పట్టుకున్నారు. లింగోజిగూడకు చెందిన టి.శ్రీధర్ తన ఇంటి యాజమాన్య మార్పు సంబంధించి టాక్స్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణను సంప్రదించాడు. యాజమాన్య మార్పు చేయడం కోసం రాధాకృష్ణ డబ్బులు డిమాండ్ చేయడంతో శ్రీధర్ వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించి వివరాలను వెల్లడించారు. శ్రీధర్ చెప్పిన వివరాలను తెలుసుకున్న ఏసీబీ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఏసీబీ అధికారుల ప్రణాళిక ప్రకారం సోమవారం రాధాకృష్ణకు కార్యాలయంలో రూ.8వేల నగదు అప్పగించగా అక్కడికి చేరుకున్న ఏసీబీ అధికారులు వెంటనే రాదాకృష్ణను అరెస్ట్ చేశారు. నిందితుడు రాధాకృష్ణను నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఎవరైనా ప్రబుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వివేకా హత్య కేసు.. శివశంకర్‌రెడ్డికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు సోమవారం నాడు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రెండు లక్షల రూపాయల పూచీకత్తుతో కూడిన బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసింది. ప్రతీ సోమవారం ఈ కేసును విచారిస్తున్న పోలీసుల ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. సిబిఐ కోర్టులో ట్రయల్ జరిగేటపుడు ఎపిలో వుండకూదదని హైకోర్టు పేర్కొంది. పాస్ పోర్టు ను కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. 2021 సెప్టెంబర్ 17వ తేదీన శివశంకర్ రెడ్డి అరెస్టవడం తెలిసిందే. శివశంకర్ రెడ్డికి బెయిల్ మంజూరవడంతో ఆ యన సోమవారం సాయంత్రం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలై పులివెందులకు వెళ్లారు.

# బిఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్సీల నియామకం గవర్నర్ తీరుతోనే బ్రేక్: మాజీ మంత్రి హరీశ్‌రావు



చిన్నకోడూరులో గౌడ సంఘం కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గత ప్రభుత్వ హయాంలో ఏకలవ్యులు చట్టసభల్లో గొంతు వినిపించాలని మాజీ సిఎం కెసిఆర్ మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించిన గవర్నర్ వ్యవహరించిన తీరుతో ఎమ్మెల్సీ నియా మకం కోసం అమోదం రాలేదని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం రూ.5 లక్షలతో నిర్మించతలపెట్టిన ఏకలవ్వ మిత్ర మండలి భవన నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడారు. ఎమ్మెల్సీ నియమాకానికి అమోదం ఇవ్వక పోవడాన్ని హైకోర్టు సైతం సరికాదని తీర్పు కూడా ఇచ్చిందన్నారు. ఉమ్మడి ఎపిలో అభివృద్ధి అంటే పులివెందుల, కుప్పంకు పేరుండేదని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట గౌరవాన్ని నిలబెట్టుకుంటున్నామని తెలిపారు. గతంలో 30 యేండ్ల పూర్తి అయినా ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి కాలేదని.. బిఅర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిఎం కెసిఅర్ 4 యేండ్లలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేశారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు.

# ఎస్‌ఎంసిల చెక్‌పవర్‌లో మార్పులు

## హెచ్‌ఎంతోపాటు సీనియర్ టీచర్‌కు చెక్‌పవర్

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనుల కోసం చేసే ఖర్చులో చెక్‌పవర్‌లో మార్పులు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్‌ఎంసీ)ల పదవీ కాలం ముగియడంతో.. ఇప్పటి వరకు ఉన్న చెక్‌పవర్‌లో స్వల్ప మార్పులు చేసింది. కొత్త ఎస్‌ఎంసీలు ఏర్పాటయ్యే వరకు ఇకపై స్కూల్ ప్రధానోపాధ్యాయులు(హెచ్‌ఎం)తోపాటు స్కూల్‌లోని సీనియర్ టీచర్‌కి కలిపి జాయింట్ చెక్‌పవర్‌ను ఇస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై స్కూల్ హెచ్‌ఎంతోపాటు అదే స్కూల్‌లో పనిచేసే సీనియర్ టీచర్‌కి జాయింట్ చెక్‌పవర్‌ను ఇస్తారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎపిలో మారిన లెక్కలు..

**బిజెపికి పది అసెంబ్లీ ఆరు లోక్‌సభ స్థానాలు**

**సీట్లు తగ్గించుకున్న పవన్‌కళ్యాణ్, టిడిపిలు**

**జనసేన 21 అసెంబ్లీ ,రెండు లోక్‌సభ స్థానాలు**

**ఇతర స్థానాల్లోనే టిడిపి పోటీ**

**బాబునివాసంలో కేంద్రమంత్రితో సుదీర్ఘ చర్చలు**

**17న చిలకలూరిపేట సమీపంలో ఉమ్మడి బహిరంగసభ**



సోమవారం విజయవాడలోని చంద్రబాబు నివాసంలో భేటీ అయిన కేంద్రమంత్రి షెకావత్, పవన్‌కల్యాణ్ తదితరులు

**అమరావతి, మార్చి 11:** అటు సార్వత్రిక ఎన్నికలు ఇటు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై మూడు పార్టీలమధ్య ఏకాభిప్రాయం కుదిరింది. సోమవారం టిడిపి అధినేత చంద్రబాబు నివాసంలో జరిగిన శిఖరాగ్ర చర్చల్లో సీట్ల పంపకాలు కొలిక్కివచ్చాయి. కేంద్ర జలశక్తి వనరులశాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్‌పాడా, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌లు సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. సుమారు ఎనిమిది గంటలపాటు సాగిన ఈ సమావేశంలో ఎట్టకేలకు సీట్ల సర్దుబాటు కొలిక్కివచ్చింది. బిజెపి చేసిన డిమాండ్లకు రెండు పార్టీలు కూడా తలొగ్గాల్సి వచ్చింది. అయితే ఈ కీలక సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటిపురంధీశ్వరి పాల్గొనక పోవడం పలు చర్చలకు దారితీసింది. ఇక సీట్లపరంగా చూస్తే గతంలో 24 స్థానాల్లో పోటీచేయాలని నిర్ణయించిన పవన్‌కళ్యాణ్ ఇపుడు మూడు స్థానాలు తగ్గించుకుని 21 స్థానాలకు దిగివచ్చారు. అలాగే రెండు లోక్‌సభ స్థానాల్లో పోటీచేసేందుకు నిర్ణయించింది. ఇక బిజెపినుంచి అయితే తమ పార్టీకి విజయావకాశాలుపెరిగాయని, పార్టీపరంగా పోటీ చేసేందుకు ఆశావహులు, ఔత్సాహికులు కూడా భారీ సంఖ్యలో ఉన్నందున రెండంకెల బలాన్ని ఇవ్వాలని కేంద్రమంత్రి పట్టుబట్టారు. దీనితో అటు జనసేన, ఇటు టిడిపిలు రెండూ కూడా తమ సీట్లను అనివార్యంగా తగ్గించుకోవాల్సి వచ్చింది.

ఎట్టకేలకు భారతీయ జనతాపార్టీ రాష్ట్రంలో పది అసెంబ్లీస్థానాలు, ఆరు ఎంపి స్థానాల్లో పోటీచేసేందుకు అంగీకరించింది. జనసేనపరంగా ఇప్పటికే నెల్లిమర్ల, అనకాపల్లి, కాకినాడ రూరల్, రాజానగరం, రాజోలు, నిడద వోలు, తెనాలి స్థానాల్లో జనసేన పోటీచేస్తుంది. ఇతర స్థానాల్లోకూడా టిడిపి, బిజెపి, పవన్ పార్టీలు ఎవరెవరు ఎక్కడినుంచి పోటీచేస్తారన్న వివరాలను కూడా సత్వరమే విడుదలచేసి పార్టీ ఉమ్మడి కార్యాచరణను ప్రారంభించాలని నిర్ణయించాయి. మారిన లెక్కలప్రకారం తెలుగుదేశం పార్టీ 144అసెంబ్లీస్థానాల్లోను, 17 లోక్‌సభ స్థానాల్లో పోటీకి నిర్ణయించింది. పార్టీ విజయావకాశాలను బేరీజువేసుకుంటూ బిజెపిని తమతో కలుపుకుని వెళ్లే దిశగా ఎంతమాత్రం రాజీలేని ధోరణితో ఈ జనసేన, టిడిపిలు వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. ఇక పార్టీ అభ్యర్థుల జాబితాలు ప్రకటించడమే తరువాయి.

అంతేకాకుండా మూడు పార్టీల ఆధ్వర్యంలో మహాబహిరంగసభ ఏర్పాటుపైనా ప్రాథమిక స్థాయిలో చర్చలు జరిగినట్లు సమాచారం. సీట్లపరంగా పొత్తులు కొలిక్కిరావడంతో ఈనెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద బహిరంగ సభా ఏర్పాట్లు జరుగుతున్నాయి. జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ పర్యవేక్షణలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. పొత్తులు ఖరారు కావడంతో టిడిపి జనసేన పార్టీ కేడర్‌లో ఎన్నికల జోష్ మరింతగా కనిపిస్తోంది.

## యూపి వారియర్స్‌పై గుజరాత్ జెయింట్స్ గెలుపు

**ప్లేఆఫ్స్ కోసం తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో యూపికి తప్పని ఓటమి**



**న్యూఢిల్లీ, మార్చి 11:** ప్లేఆఫ్స్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ అద్భుత విజయం సాధించింది. సోమవారం యూపివారియర్స్‌తో జరిగినమ్యాచ్‌లో సమిష్టిగా రాణించిన గుజరాత్‌జెయింట్స్ ఎనిమిది పరుగుల తేడాతో గెలిచింది. కెప్టెన్ బెత్‌మూనీ 42 బంతుల్లో పదిఫోర్లు, సిక్స్‌తో 74 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. విధ్వంసకరబ్యాటింగ్‌తో జట్టు విజయంలో కీలకంగా నిలిచింది. చివరి ఆరు బంతుల్లో ఐదు బౌండరీలు బాది జట్టుకు పోరాడే లక్ష్యం ఇచినచంది. ఈ ఐదు బౌండరీలే ఆ జట్టు విజయానికి కీలకం అయ్యాయి. ముందుగా బ్యాటింగ్‌చేసిన గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 152పరుగులుచేసింది. బెత్‌మూనీతోపాటు లౌరా వోల్వార్డ్ 30 బంతుల్లో ఎనిమిది ఫోర్లు సిక్స్‌తో 43 పరుగులుచేసింది. యూపి వార్యిర్స్ బౌలర్లలో సోఫీ ఎక్లెస్టోన్ 38 పరుగులిచ్చి మూడు వికెట్లుతీస్తే దీప్తిశర్మ 22 పరుగులిచ్చి రెండు వికెట్లు పడేసింది. రాజేశ్వరి గైక్వాడ్, చమరి ఆటపట్టుకు చెరొక వికెట్ దక్కింది. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన యూపి వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల 144పరుగులుచేసి ఓటమి పాలయింది. దీప్తిశర్మ 60 బంతుల్లో తొమ్మిది ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 88 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచినా ఆమె పోరు జట్టు ఓటమిని నిలువరించలేకపోయింది. పూనమ్ ఖెమ్నర్ 36 బంతుల్లో మూడుఫోర్లు సిక్స్‌తో 36 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. 35 పరుగులకే ఐదు వికెట్లుకోల్పోయి కష్టాల్లో పడ్డజట్టు ఈ ఇద్దరూ ఆదుకున్నారు. ఆరో వికెట్‌కు అజేయంగా 109 పరుగులు జోడించారు. చేయాల్సిన లక్ష్యం ఎక్కువగా ఉండటంతో జట్టు విజయాన్ని అందుకోలేకపోయారు. గుజరాత్‌బౌలర్ షబ్నమ్ మూడు వికెట్లతో చెలరేగడంతోయూపి టాపార్డర్ కుప్పకూలింది. ఆష్లే గార్డనర్, కత్రిన్ బిర్స్ తలో వికెట్‌తీసారు. యూపి బ్యాటర్లలో కెప్టెన్ ఆలిస్సా హీలీ నాలుగు, కిరణ్ నవిగిరే, చమరి ఆటపట్టులు పరుగులే లేకుండా ఔట్ అయ్యారు. గ్రేస్ హ్యారీస్, శ్వేత సెహ్రావత్‌లు ఒక్కోపరుగుతోనే వెను దిరిగారు. ఈమ్యాచ్ విజయంతో గుజరాత్‌జెయింట్స్ ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. ఇప్పటివరకూ ఏడు మ్యాచ్‌లు ఆడిన గుజరాత్ జెయింట్స్ రెండు మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. ఢిల్లీకేపిటల్స్‌తో జరిగే చివరి లీగ్‌మ్యాచ్‌లో మెరుగైన రన్‌రేట్‌తో విజయం సాధించడంతోపాటు ముంబయి ఇండియన్స్‌తో జరిగే తమ చివరిమ్యాచ్‌లో ఆర్సీబీ చిత్తుగా ఓడితేనే గుజరాత్‌జెయింట్స్ ప్లేఆఫ్స్ చేరుతుంది. ఇప్పటికే ఢిల్లీ కేపిటల్స్, ముంబయి ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హతసాధించాయి. లీగ్‌దశముగిసిన తర్వాత అగ్రస్థానంలో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించనుండగా రెండుమూడు స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్‌మ్యాచ్ ఆడాలి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరుతుంది.

### పసుపు బ్రాండ్ అంబాసిడర్ నేనే

**ఎక్స్ వేదికగా ఎంపి అరవింద్**

**హైదరాబాద్, మార్చి 11 ప్రభాతవార్త:** పసుపు బ్రాండ్ అంబాసిడర్ నేనేనని బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ అన్నారు. పసుపు రైతులందరూ కాషాయం కప్పుకోవాలంటూ ఎక్స్ వేదికగా ఆయన సూచించారు. పసుపు ధర రికార్డు స్థాయికి వెళ్లడంపై నఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. పసుపు రేటు రూ.16 వేల నుంచి రూ.17వేలకు చేరడంతో ఆల్‌టైం రికార్డు సాధించామన్నారు. పసుపు బోర్డుతో పాటు మోడి పనితనం వల్ల దేశంలో ఎగుమతులు పెరిగి ధరలు పెరిగాయన్నారు. త్వరలో బోర్డు ఆఫీసుతో రీసెర్చ్ సెంటర్లు కూడా తేవడానికి ప్రయత్నం చేద్దామన్నారు. తనని పసుపు అంబాసిడర్ అని ఢిల్లీలో ఎప్పుడో అన్నారన్నారు. ఇప్పుడు తానే ప్రకటించుకున్నానని చెబుతూ సింబాలిక్‌గా జై శ్రీరామ్ అని ఉన్న పసుపు కండువాను కప్పుకున్నారు. త్వరలో శ్రీకృష్ణుడిని కూడా తెచ్చుకుని పసుపు రైతులందరికి కాషాయం కప్పుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు.

### మాకు చెప్పకుండా సైదిరెడ్డిని ఎలా చేర్చుకుంటారు?: సంకినేని

**హైదరాబాద్, మార్చి 11 ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్‌నమాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి బిజెపిలో చేరడంపై ఆ పార్టీ నల్గొండ జిల్లాకు చెందిన నేతలు అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. తమకు కనీస సమాచారం ఇవ్వకుండానే ఆయన్ను పార్టీలో ఎలా చేర్చుకుం టారని బిజెపి స్టేట్ వైస్ ప్రసిడెంట్ సంకినేని వెంకటేశ్వరరరావు మండిపడ్డారు. ఇదెక్కడి న్యాయం, కనీసం కార్యకర్తలు, నేతలతో సంప్రదింపులు జరపాలనే విజ్ఞత కూడా లేదా పార్టీ పెద్దలకు? అంటూ ప్రశ్నించారు. ఇట్లా ఉంటే పార్టీ మనుగడా ఎలా కొనసాగుందని ప్రశ్నించారు.

ఇలాగే ఉంటే మా రాజకీయ భవి ష్యత్తు మేము చూసుకోవాల్సి ఉంటుందన్నారు.

### తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణలో ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం ఇవ్వాలని ఉద్యాన శాఖ నిర్ణయించింది. అలాగే రానున్న 2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటను సాగు చేయాలనే లక్ష్యంగా కలిగి ఉంది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అనుకూ లమైన జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుకు ప్రణాళికను రూపొందించింది. అందుకు అనుగుణంగా జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్ధారించింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని లక్ష్యాంగా కలిగి ఉంది. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, కొత్తగూడెంలో 11 వేల ఎకరాలు, నల్లగొండలో 6,700 ఎకరాలు, మహబూబాబాద్‌లో 5,000 ఎకరాలు, సిద్ధిపేట్‌లో 4,800ఎకరాలు, సూర్యాపేట్‌లో 4,800 ఎకరాలు,నిర్మల్‌లో 4,200 ఎకరాలు, జగిత్యాలలో 3,850 ఎకరాలు, వరంగల్‌లో 3,800 ఎకరాలు, భువనగిరిలో 3,500 ఎకరాలు, జనగామ్‌లో 3,400 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,000 ఎకరాల్లోనూ ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని లక్ష్యాలను నిర్ణయించినట్లు ఉద్యాన శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

## పోలీసుల అదుపులో ప్రణీత్ రావు?

**ఎస్‌ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్కుల విధ్వంసం కేసు**

**నాటి ఘటనలపై మొదలైన విచారణ**

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్‌ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసం కేసులో ఆ విభాగం మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్ రావు అలియాస్ ప్రణీత్ కుమార్‌ను పంజాగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ మొదలు పెట్టారని సమాచారం. ఈ ఘటనపై ఆదివారం ఎస్‌ఐ బి అదనపు ఎస్‌పి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రణీత్ రావు సహా అప్పట్లో ఎస్‌ఐబిలో కీలక హోదాలో వున్న కొందరు అధికారులపై ఐపిసి 409, 427, 201, 120 (బి), పిడిపిపి, ఐటి యాక్ట్‌ల కింద కేసు నమోదవడం తెలిసిందే. ఈ కేసులో భాగంగా సోమవారం పంజాగుట్ట పోలీసులు రాజన్న సిరిసిల్లా జిల్లాకు వెళ్లి అక్కడ వున్న మాజీ డిఎస్‌పి ప్రణీత్ రావును అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. మరో కథనం ప్రకారం పంజాగుట్ట పోలీసులు ప్రణీత్ రావుకు సిఆర్‌పి సి 41 కింద నోటీసులు ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై ఇటు పంజాగుట్ట పోలీ సులు కానీ అటు రాజన్న సిరిసిల్లా పోలీసులు కానీ నోరుమెదపడం లే దు.

రాష్ట్ర పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేపిన ఎస్‌ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసంపై పోలీసుల విచారణ ఎట్టకేలకు మొదలయ్యింది. ఈ ఘటనను సర్కా రు తీవ్రంగా పరిగణించి, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ఘటన వెలుగుచూసిన వెంటనే అప్పట్లో ఈ విభాగంలో డిఎస్‌పిగా వున్న ప్రణీత్ రావుపై ఉన్నతా ధికారులు వేటు వేయడంతో పాటు అతను ప్రస్తుతం పనిచేస్తున్న సిరిసిల్లా జిల్లాను దాటి ఎక్కడకు వెళ్లరాదని ఆదేశి ంచడం విదితమే. ప్రణీత్ రావును సస్పెండ్ చేసిన తరువాత దీనిపై నిఘా విభాగం ఉన్నతాధికారులు నాటి ఘటనపై అంతర్గతంగా విచారణ పూర్తిచేసి సర్కారుకు ప్రాథమిక నివేదికను అందించారు. ఇందులో ప్రణీత్‌రావు అక్రమాలకు పాల్పడిన మాట నిజమేనని నిర్ధారిం చడంతో పాటు దీని వెనుక అప్పట్లో ఎస్‌ఐబి బాస్‌లుగా వున్న అధికారుల ప్రోత్బలం వుందని ఆ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. వారి ఆదేశాలతోనే ప్రణీత్ రావు ఈ అక్రమాలకు పాల్పడినట్లు నిఘా విభాగం అధికారులు తేల్చారు. దీనిపై మరింత లోతుగా విచారించేందుకుగానూ స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని వారు సర్కారును కోరగా అందుకు ప్రభుత్వం అంగీకరించి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆదివారం ఈ ఘటనపై ఎఫ్‌ఐఆర్ నమోదయ్యింది. అప్పట్లో రెండు గదుల్లో వున్న 17 కంప్యూటర్లను ప్రణీత్ రావు అనధికారికంగా వాడి రాజకీయ నాయకుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన రహస్య సమాచారాన్ని సేకరించి, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత ఇందులోని సమాచారాన్ని తన వ్యక్తి గత కంప్యూటర్లో మార్చుకుని ఎస్‌ఐబిలోని 17 కంప్యూటర్లలోని సమాచారాన్ని డిలీట్ చేసి, హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. అయితే ఇందులోని నిజానిజాలను వెలికితీసేందుకు పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు చెందిన ఓ బృందం సోమవారం సిరిసిల్లాకు వెళ్లినట్లు తెలిసింది. ఈ విషయాన్ని అధికారులు ధృవీకరించడంలేదు. సిరిసిల్లాలో ప్రణీత్‌రావును అదుపులోకి తీసుకుని ఎస్‌ఐబిలో జరిగిన గోల్‌మాల్ వ్యవహారంపై విచారించినట్లు తెలిసింది. ఇదే సమయంలో అతనికి సిఆ ర్‌పిసి 41 కింద నోటీసులు కూడా ఇచ్చినట్లు చెబుతున్నారు. విచారణకు పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు రావాలని కోరినట్లు చెబుతున్నారు. మంగళవారం నాడు ప్రణీత్‌రా వును పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి మళ్లీ విచారించే వీలుందని తెలిసింది. కాగా ప్రణీత్ రావు వెల్లడించే సమాచారం ఆధారంగా అప్పట్లో జరిగిన ఘటనలపై నాటి అధికారులను కూడా పోలీసులు విచారించే వీలుంది.

### ఇందిరమ్మ ఇళ్ల నిధులలో సింహభాగం కేంద్రానివే

**బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ**

**హైదరాబాద్, మార్చి 11 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం వెచ్చించే సొమ్ములో సింహభాగం కేంద్ర సహకారంతో వచ్చే నిధులే అని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. సోమవారం ఈ మేరకు ఒకనప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో కూడా అందరికి సొంత ఇండ్లు ఉండాలనే ఉద్దేశ్యంతో మొదటి సంవత్సరమే 2.5లక్షల ఇండ్లకు రూ.5894కోట్ల రూపాయలు కేటాయిస్తే అప్పటికే బిఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆ పథకం పూర్తిస్థాయిలో అమలు కాకుండా పోయిందన్నారు. కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వమే వస్తుందన్న నమ్మకంతో మొన్నటి శాసనసభ ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వం పంచిన 70వేల ఇండ్లకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని మంత్రి ఆవాస్ యోజన పథకంలో చేర్చేందుకు లిస్టు పంపిందని, ఆ ఇండ్లకు కేంద్రం రూ.600కోట్లు కేటాయించిందన్నారు. మార్చి 5, 2024 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ ప్రకారం రాష్ట్రంలో మొత్తం కట్టబోయే 92,235 ఇండ్లకుగానూ హడ్కో రుణం రూ.3000 కోట్లు తీసుకోబోతున్నట్లు చెప్పారన్నారు.

### భట్టికి అవమానంపై బిఆర్‌ఎస్ మొసలి కన్నీరు

**టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి**

**హైదరాబాద్,మార్చి 11,ప్రభాతవార్త :** యాదగిరి గుట్టలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు అవమానం జరిగిందని బిఆర్‌ఎస్ నాయకులు మొసలికన్నీరు కారుస్తున్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన సంఘటను ఆయన గుర్తుచేశారు. గత బిఆర్‌ఎస్ పాలనలో భట్టికి కనీసం ప్రతిపక్షపార్టీనాయకుడి హోదాను కూడా లేకుండా సిఎల్‌పి విలీనం అంటూ కొత్త కథను సృష్టించి అవమానం చేశారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మంత్రులు సఖ్యతతో సమన్వయంతో పనిచేసుకుంటున్నారని ఆయన తెలిపారు.

### దళితుల ఆత్మగౌరవం దెబ్బతీసింది బిఆర్‌ఎస్ పాలకులే: ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్

**హైదరాబాద్, మార్చి 11,ప్రభావార్త :** దళితుల ఆత్మగౌరవం దెబ్బతీసింది బిఆర్‌ఎస్ పాలకులే అని యాదగిరిగుట్టలో దేవుని సమక్షంలో డిప్యూ టీ ముఖ్యమంత్రి భక్తిశ్రద్దలతో పూజచేసే ఒక చిన్న అంశంకు తప్పుడు బాష్యం చెప్పి బిఆర్‌ఎస్ ప్రచారం చేయడం తగదని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ యాదగిరి గుట్టలో డిప్యూటీ సిఎంకు అవ మానం జరిగిందని బిఆర్‌ఎస్ చేసే ప్రచారంలో వాస్తవంలేదని ఆయన తెలిపారు.

### బీసీ స్టడీ సర్కిల్ ద్వారా డీఎస్‌సీ ఉచిత కోచింగ్: డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ఉచితంగా డీఎస్‌సీ-2024కి ఉచిత కోచింగ్‌ను బీసీ స్టడీ సర్కిల్ ద్వారా అందించనున్నారు. ఇందుకు సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుంచి ఈ నెల 14 నుంచి 22 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలంగాణ స్టేట్ బీసీ స్టడీ సర్కిల్ డైరక్టర్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 26 నుంచే ఉచిత శిక్షణను ఇవ్వనున్నారు.

### 16 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ మూల్యాకంనం

**నాలుగు విడతల్లో కొనసాగనున్న స్పాట్ వాల్యుయేషన్**

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28న ప్రారంభమై కొనసాగుతున్నాయి. మరో రెండు రోజుల్లో ప్రధాన పరీక్షలు ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాంకనాన్ని ఈ నెల 16 నుంచి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు భద్రాది కొత్తగూడెం జిల్లాలోనూ మూల్యాంకన కేంద్రం ప్రారంభం కానుండగా.. దాంతో కలిపి మొత్తం 16 కేంద్రాల్లో మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. ఇప్పటికే సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమై కొనసాగుతోంది. ఈ నెల 14తో ఇంటర్ వార్షిక పరీక్షల ప్రధాన పరీక్షలు ముగియనున్న నేపథ్యంలో ఈ నెల 16 నుంచి విడతల వారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాంకనాన్ని ప్రారంభించ నున్నారు. మొత్తం 4 విడతల్లో మూల్యాంకనాన్ని కొనసాగిస్తారు.

### ఇంటర్ పరీక్షల్లో 17 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

**9వ రోజు పరీక్షలకు 95.5 శాతం మంది హాజరు**

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగానే కొనసా గుతున్నాయి. ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరుగుతున్నాయి. 9వ రోజైన సోమవారం జరిగిన పరీక్షల్లో 17 కేసులు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. వాటిలో ముగులు జిల్లాలో 12, పెద్దపల్లి, జనగాం, నిజామాబాద్ జిల్లాలో ఒక్కో కేసు, సంగారెడ్డి జిల్లాలో రెండు కేసులు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షలకు 95.5శాతం మంది హాజరైనట్టు ప్రకటనలో తెలిపారు.



హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లలో ఎన్నికల ఏర్పాట్లపై సోమవారం పౌర అధికారులతో కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించిన దృశ్యం

### హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లలో ఎన్నికల ఏర్పాట్లపై పౌర అధికారులతో కొత్వాల్ సమీక్ష

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు సర్కారీ విభాగాలు ఏర్పాట్లు చేయసాగాయి. ఇందులో భాగంగా హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లలో ఏర్పాట్లపై సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సోమవారం బల్దియా కమిషనర్ రొనాల్డ్ రోస్‌తో పాటు నోడల్, ఉప నోడల్ అధికారులు, ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలతో భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన ఈ సమావేశంలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఈ రెండు సెగ్మెంట్ల లో ఏర్పాట్ల గురించి కమిషనర్ విస్తృతంగా చర్చించారు. ఎన్నికలు సాఫీగా సాగేలా అనుసరించాల్సిన వ్యూహాలను కూడా ఆయన వివరిం చారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఓటర్లు ధైర్యంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేసేలా ఏర్పాట్లు వుండాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నగర అదనపు పోలీసు కమిషనర్ విక్రంసింగ్ మాన్ (శాంతి భద్రతలు) సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ప్రధానోపాధ్యాయుల పదోన్నతులపై స్టే ఎత్తివేత

## పదోన్నతులను వెంటనే చేపట్టాలి

**విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకు ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి విజ్ఞప్తి**

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మల్టీజోన్-2లోని ప్రధానోపాధ్యాయుల పదోన్నతులపై ఉన్న స్టేను ఎత్తివేస్తూ హైకోర్టు సోమవారం తీర్పునిచ్చిందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) పేర్కొంది. పాత షెడ్యూల్‌ను కొనసాగించుకోవడానికి అనుమతి ఇవ్వడం పట్ల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పుకి అనుగుణంగా మల్టీజోన్-2లో ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు వెంటనే చేపట్టాలని కోరుతూ విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు సోమవారం వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. ఎన్నో సంవత్సరాలు సేవలందించి పదోన్నతి పొందకుండా ..ఈ నెలలో పదవీ విరమణ పొందాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

రెండు మూడు రోజుల్లో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నం దున ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉందని.. కాబట్టి తక్షణమే మల్టీజోన్-2లోని ప్రధానోపా ధ్యాయుల పదోన్నతుల చేపట్టి న్యాయం చేయాలని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

### 2008 డీఎస్‌సీ మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలపై తర్జన భర్జన!

**నేటి కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశం**

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో 2008లో నిర్వహించిన డీఎస్‌సీలో మెరిట్ జాబితాలో ఎంపికైన బీఈడీ అభ్యర్థులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు ఎలా ఇవ్వాలనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయాలని ఆదేశించిన నేపథ్యంలో మెరిట్ అభ్యర్థులకు ఎలా ఉద్యోగాలను ఇవ్వాలనే అంశంపై కసరత్తు చేస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో 2008లో నిర్వహించిన డీఎస్‌సీలో బీఈడీ అభ్యర్థులు మెరిట్ జాబితాలో ఎంపికయ్యారు. తరువాత డీఎడ్ వారికి ఎస్‌జటీలో 30 శాతం కోటా ఇవ్వాలని కోర్టు తీర్పు నేపథ్యంలో కోర్టు తీర్పును అమలు చేశారు. ఏపీలో 2008 డీఎస్‌సీ బీఈడీ మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలను ఇచ్చారని తమకు కూడా ఉద్యో గాలు ఇచ్చి న్యాయం జరిగేలా చూడాలని కోర్టును ఆశ్రయించగా తెలంగాణ హైకోర్టు వారికి ఉద్యోగాలను ఇవ్వాలని తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో వారికి ఉద్యోగాలను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. అయితే ఏపీలో 2008 డీఎస్‌సీ బీఈడీ మెరిట్ అభ్యర్థులకు ఎస్‌జీటీ పోస్టులను ఇస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో అంటూ పేర్కొంది. అయితే తెలంగాణలోనూ 2008 మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలను ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినప్పటికీ వారికి కాంట్రాక్ట్ అనే పదం ఉపయోగిస్తే ఎన్నికల సమయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఉద్యోగాలను ఇస్తూ వారిని కాంట్రాక్ట్ అని కాకుండా మినిమమ్ టైమ్ స్కేల్ పేరుతో భర్తీ చేస్తున్నట్టు పేర్కొనాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

అయితే ఇందుకు సంబం ధించిన నిర్ణయం నేడు(మంగళవారం) జరిగే మంత్రివర్గ సమావేశంలో తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వం తీసుకోబేయే నిర్ణయంతో సు మారు 1000మంది వరకు ఎస్‌జీటీ ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

### హుస్సేన్‌సాగర్ అలలపై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షో

**నేడు ప్రజలకు అంకితం చేయనున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 11 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చొరవతో భాగ్యనగరంలో పర్యాటకానికి సంబంధించిన మరొకొత్త ప్రాజెక్టు ప్రజలకు అంకితం కానుంది. అత్యాధునిక సాంకేతికతో వాటర్ స్క్రీన్, మ్యూజికల్ ఫౌంటేన్‌పై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షోను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సాయంత్రం 5గంటలకు ప్రారంభించనున్నారు. ఈ లైట్ అండ్ సౌండ్ షోలో ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన కోహినూర్ వజ్రం కథ, భిన్న సంస్కృతులు, వివిధ ఖండాలను దాటి చేసి ప్రయాణాన్ని వాటర్ స్క్రీన్‌పై రంగుల రంగుల లేజర్ వెలుతురులో వివరించనున్నారు. దీంతో పాటుగా ఈ లేజర్ షోకు వచ్చే పర్యాటకులకు సరైన సైనేజెస్, 800 నుంచి 1000 మంది కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లున్నాయన్నారు. ఇందుకోసం అన్ని వసతులతో కూడి గ్యాలరీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించనుండగా, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇతర పాల్గొననున్నారు.

### తమిళనాడులో భారీగా మాదకద్రవ్యాల పట్టివేత

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** తమిళనాడు రాష్ట్రంలో మరోసారి భారీగా మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. పుదుకొట్టై జిల్లా మిమిసాల్ గ్రామంలో శ్రీలంక దేశానికి స్మగ్లింగ్ చేసేందుకు రెడీగా వుంచిన వంద కోట్ల రూపాయల విలువచేసే హాషిష్‌తో పాటు హాషిష్ ఆయిల్, గంజాయిని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. ఇదే ప్రాంతంలో ఇటీవల 108 కోట్ల రూపాయల విలువచేసే హాషిష్ పట్టుబడడం తెలిసిందే. రొయ్యల ఫారంలో వీటిని దాచివుంచగా పక్కా సమాచారంతో కస్టమ్స్ అధికారులు దాడిచేసి డ్రగ్స్‌ను పట్టుకున్నారు. 48 బస్తాలలో వీటిని దాచివుంచారు. దోసకాయ, పసుపు అనే సరుకుల పేరిట డ్రగ్స్‌ను శ్రీలంకకు తరలిస్తున్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. శ్రీలంకకు పడవలు వెళ్లే తీర ప్రాంతంలో గల రొయ్యల ఫారంలో వీటిని స్మగ్లర్లు దాచి వుంచారు. స్థానికంగా వున్న తొండి అనే తీర ప్రాంతం నుంచి వీటిని శ్రీలంక కు తరలించేందుకు సిద్ధం చేయగా చివరి నిమిషంలో పట్టుబడింది. కాగా ఈ కేసులో కొందరు నిందితులు పట్టుబడగా ఇంకొందరు పరారీలో వున్నారు.

### హెచ్‌టి విద్యుత్ వైరు తగిలి ప్రయాణీకుల బస్సు దగ్ధం

**ఐదుగురు మృతి 11 మందికి గాయాలు**



**ఘాజిపూర్(యుపి), మార్చి 11:** ప్రయాణీకులతో వెళుతున్న బస్సుకు హైవోల్టేజి వైర్లు తాకడంతో సోమవారం జరిగిన భారీ ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధం అయింది. ఒక పెళ్లిబృందం మావు నుంచి మహాహర్ దేవాలయానికి వెళుతున్న తరు ణంలో ఈప్రమాదం సంభవించింది. ఈప్రమాదంలో ఐదుగురు చనిపోగా మరో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా బస్సు మాత్రం పూర్తిగా మంటల్లో దగ్ధం అయిపోయింది. మర్దా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈప్రమాదం చోటుచేసు కుంది. ప్రయాణిస్తున్న సమయంలోనే బస్సుకు హైటెన్షన్ విద్యుత్ వైరు తగిలి ఒక్కసారిగా మంటలు లేచాయని, వెనువెంటనే రక్షణ చర్యలు చేపట్టారని ఎస్‌హెచ్‌ఓ ధర్మేంద్ర కుమార్ పాండే వెల్లడించారు. యుపి ముఖ్య మంత్రియోగి ఆదిత్యనాథ్ మృతుల కుటుంబాలకు ఐదు లక్షల పరిహారం, తీవ్రంగా గాయపడినవారికి 50 వేల రూపాయలు ప్రకటించారు. అలాగే క్షతగాత్రు లకు ఉచితవైద్యసాయంఅందించాలని ఆదేశించారు.

**హర్యానాలో ఆరుగురు మృతి:** హర్యానాలోని రేవారిలో జరిగిన రోడ్డుప్రమాదంలో ఆరుగురు చనిపోయారు పార్కుచేసి ఉన్న ఎక్స్‌యువి వాహనాన్ని ఢీకొనడం వల్ల ఒక్కసారిగా తల్లకిందులు కావడంతో ఆరుగురుప్రయాణీకులు చనిపోయారు. హర్యానాలోని రేవారిలో ఈప్రమాదం జరిగింది. ఢఖాటూ గ్రామం ఉంచి ఈ కారు ఢిల్లీకి వెళుతుండగా పార్కుచేసిన వాహనాన్ని ఢీకొనడంతో కారులోని వారు మృతిచెందారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు పురుషులున్నారు. ఎక్స్‌యువిలో ఉన్నవారు వారి కారు డ్రైర్లను మార్చుకుంటుండగా మరోకారు వెనుకనుంచి వచ్చి వీరిని ఢీకొట్టింది. ఎస్‌యువిలో ప్రయాణిస్తున్నవారు కూడా అదే హౌసింగ్ సొసైటీలో నివసి స్తున్నారు. పోలీసులు కేసునమోదు చేసుకుని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.




# ఉత్తమ నటుడు మర్ఫీ, ఉత్తమ దర్శకుడు నోలన్

96వ అకాడమీ అవార్డులను తాజాగా జ్యూరీ ప్రకటించింది.. ఆస్కార్స్ 2024లో ఊహించిన విధంగా క్రిస్టోఫర్ నోలాన్ 'ఓపెన్ హైమర్' పెద్ద విజయఢంకా మోగించింది.. ఉత్తమ నటుడు, ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ ఒరిజినల్ స్కోర్, ఉత్తమ సినిమాటోగ్రఫీ, ఉత్తమ చలనచిత్ర ఎడిటింగ్‌తోపాటు ఏడు అవార్డులను అందుకుంది.. సిలియన్ మర్ఫీ'రాబర్ట్ డౌనీ జూనియర్ ఈచిత్రంలో వారివారి పాత్రలకు ఉత్తమ నటుడు, ఉత్తమ సహాయ నటుడు విభాగాల్లో అకాడమీ అవార్డును అందుకున్నారు. అదేసమయంలో ఎమిలీబ్లంట్ ఉత్తమ





సహాయ నటి విభాగంలో నామినేట్ అయ్యింది.. ది. హోల్డెవర్స్‌లోపాత్రకు గాన, డావిన్ జాయ్ రాండోల్ఫ్ ఈ విభాగంలో అవార్డులు అందుకున్నారు. సిలియన్‌మర్ఫీ తన భార వైవోన్నె మెక్‌గిన్నిస్‌తో కలిసి 96వ అకాడమీ అవార్డుల వేడకకు హాజరయ్యారు.. 2024 ఆస్కార్ రెడ్‌కార్పెట్ వేదికపై ఆధునిక ప్లీటెడ్ వైట్‌షర్ట్, హై వెయిస్ట్ బ్లాక్ స్ట్రెయిట్ ఫిట్టెడ్ ప్యాంట్, శాటిన్ వాచ్ లాపెల్‌తో టైలర్డ్ బ్లేజర్‌లో తో స్టైల్ ఐకాన్‌ను తలపించారు. రాబరస్ట డౌనీ జూనియర్ హైమర్‌లో తన పాత్రకు ఉత్తమ సహాయ నటుడు అకాడమీ అవార్డును గెలుచుకోవటంతో..ఇది తన కెరీర్‌లో మొదటి ఆస్కార్‌గా రికార్డుల కెక్కారు. రాబర్ట్ తన భార్య సుసాన్ డౌనీతో కలిసి రెడ్‌కార్పెట్ పైకి వచ్చారు. ఓపెన్ హైమర్‌లో అత్యుత్తమ నటనకు ఉత్తమ సహాయ నటి విభాగంలో నామినేట్ అయిన ఎమిలీ బ్లంట్, ఆస్కార్ 2024 రెడ్‌కార్పెట్‌లో షియాపరెల్లి నుంచి కస్టమ్ డ్రెస్‌లో కన్పించింది ఆలరించారు. తన భార్త జానన క్రాసిన్స్కితో కలిసి అకామడమీ అవార్డు వేడుకు హాజరయ్యారు. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో గత ఏడాది ఆర్‌ఆర్‌ఆర్ నాటు నాటు.. అవార్డు కొల్లగొట్టిన సంగతి తెలిసిందే.. 2024 ఆస్కార్స్‌లో ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో 'బార్బీ' సాంగ్, వాటీజ్ ఐ మేడ్ ఫర్' విజయం సాధించింది.బిల్లీ బలిష్ ఈపాటను పాడగా, ఫిన్నియాస్ ఒకానెల్ సాహిత్యం అందించారు.

## ఆద్యంతం ... కనులపండువగా

తాజాగా 96వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం కనుల పండువగా జరిగింది. లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరిగిన ఈ వేడుకలో ఓపెన్ హైమర్ సినిమా తన సత్తాచాటుకుంది.. అంతేకాదు ఈసారి అవార్డుల వేదికపై తెలుగు సినిమా ఆర్‌ఆర్‌ఆర్ లోని నాటు నాటు సాంగ్ మెరి


వేదికపై మెరిసిన మన 'నాటు నాటు..'సాంగ్







సింది. విశేషం ఏంటంటే బెస్ట్ ఒరిజినల్ సాంగ్‌ను ప్రకటిం చేం దుకు ఇద్దరుఅందాల భామలు అరియానా గ్రాండే, సింథియో ఎరివో స్టేజి పైకి వస్తున్న సమయంలో బిస్ స్క్రీన్‌పై నాటు నాటు..పాట తళుక్కున మెరిసింది.. ఆ పాటలో ఎన్టీఆర్, రామ్ చరణ్ వేసి ఫుల్ ఫేమస్ హుక్ స్టెప్ కన్పించింది.. అందుకు సంబంధించిన వీడియోక్లిప్ ఇపుడు సోషల్ మీడి యాలో తెగ వైరల్ అయ్యింది.. అంతేకాదు ఆర్‌ఆర్‌ఆర్ అఫిషియల్ పేజీ కూడా ఆ వీడియోను ఎక్స్‌లో షేర్ చేసింది.. ఆస్కార్ వేదికపై మరోమారు అంటూ క్యాప్షన్ ఇచ్చి ఫైర్ ఎమోజీలను యాడ్ చేసింది.. దీంతో నెటిజన్లు, ఆర్‌ఆర్‌ఆర్ అభిమానులు తెగ ఖుషీ అయ్యారు..





## 'గామి' విజయం మరిన్ని మంచి చిత్రాలు చేయగలమనే నమ్మకాన్ని ఇచ్చింది: నిర్మాత కార్తీక్ శబరీష్

**విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గామి.. విద్యాధర్ కాగిత దర్శకత్వం వహించారు. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించారు. ఈచిత్రంలో చాందనీ చౌదరి హీరోయిన్.. విసెల్యులాయిడ్ సమర్పణలో మార్చి8న ఈచిత్రం విడుదలైఘన విజయం అందుకుంది. ఈ నేపథ్యంలో నిర్మాత కార్తీక్ శబరీష్ మీడియాతో మాట్లాడారు.**

**గామి చిత్రానికి వచ్చిన ప్రశంసలు ఎలా అన్పించాయి?**

మా లాంటి కొత్త వారికి సినిమా చేసిన తర్వాత అది విడుదల చేయటమే పెద్ద విజయం. లాంటిది... గామికి అన్ని చోట్ల నుంచి అద్భుతమైన ప్రశంసలు దక్కటం చాలా బాలాన్ని ఇచ్చింది. సినిమా విజయం సాధించటంతో ప్రశంసలు దక్కటం మరిన్ని మంచి చిత్రాలచేయగలమనే నమ్మకాన్ని ఇచ్చింది.. ఈ సందర్భంగా ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు


మరిన్ని మంచి చిత్రాలు చేయగలమనే నమ్మకం కల్గించింది...

**గామి జర్నీ ఎలా మొదలైంది?**

ననేనఉ తమాడ మీడియంలో షోప్రొడ్యూసర్‌గా షార్ట్‌ఫిల్మ్స్ కి పనిచేసేవాడిని.. అక్కడ చాలా మంది ఎన్నారైలు తమ పేరు చూసుకోవాలనే ఇష్టంతోషార్ట్ ఫిల్మ్స్ నిర్మించేవారు.. ఇలాంటి వారందరిని ఒక్క చోటికే చేర్చి ఒక సినిమా తీస్తే బావుంటుందనే ఆలోచన వచ్చింది.. అలాచేసి చిత్రమే మను. గామి చిత్రానికి కూడా అదే స్ఫూర్తి . అంతకుముందు దర్శకుడు విద్యాధర్‌తో షార్ట్ ఫిల్మ్స్ చేశా. తనతో మంచి అనుబంధం ఉండేది.. కలిసి గామి సినిమా చేయాలని నిర్ణయించుకోవటంతో ఈ జర్నీ మొదలైంది.

**క్రౌడ్ ఫండ్‌తో వచ్చిన నిధులతో ప్రాజెక్టు మొదలుపెట్టేశారా?**

నిజం చెప్పాలంటే క్రౌడ్ ఫండ్ అనౌన్స్ చేసిన తర్వాత మాకు వచ్చిన ఫండ్ చాలా తక్కువ. అయితే ప్రాజెక్టుకు కావాల్సిన మొత్తం ఫండ్ ఉన్నపుడే మొదలుపెట్టాలని భావిస్తే అది జరగదు..ముందు దూకేయాలనే ఓ ధైర్యంతో నెల్లూరులో మొదటి షెడ్యూల్ పూర్తి చేయగలిగాం.. తర్వాత ఏమిటనేది సవాల్... ఈ సమయంలో దర్శకుడు నాగ్‌అశ్విన్ గారు మా వీడియో చూసి కాల్ చేశారు.. మా ఆఫీసుకు వచ్చి మా వర్క్ అంతా చూసి సినిమా గురించిబైట్ ఇచ్చారు.. ఆయన మాట్లాడిన తర్వాత జనాలు కొందరు పెట్టుబడి పెడతామని వచ్చారు.. అసోసియేషన్స్ దొరికాయి.. దాని తర్వాత వర్క్ కాస్త స్మూత్‌గా జరిగింది.

**వి.సెల్యులాయిడ్ వచ్చిన తర్వాత బడ్జెట్‌ను ఇంకాస్త ఎక్స్‌ప్యాండ్ చేశారా?**

విశ్వక్ మార్కెట్ పెరిగిన దగ్గర నుంచి బడ్జెట్ ఎక్స్‌ప్యాండ్ చేయటం మొదలుపెట్టాం. విశ్వక్ సినిమాలు బ్యాక్‌టు బ్యాక్ హిట్ అవ్వటంతో నాకు ధైర్యం వచ్చింది.. విసెల్యులాయిడ్ వచ్చిన తర్వాత మేం సేఫ్ అనే ఫీలింగ్ వచ్చింది... రాజీపడకుండా చేయొచ్చనే ధైర్యం వచ్చింది.

**గామి కథలో మీకు బాగా నచ్చిన పాయింట్?**

గామి..ని ఓ రెండు సినిమాలతో పోల్చటం గమనించాను.. నిజానికి ఆ సినిమాలు స్టార్ట్ కాకముందే గామిని మొదలుపెట్టాం.. క్లైమాక్స్‌లో వచ్చే యూనిక్ పాయింట్ చాలా బావుంది.. దర్శకుడు చెప్పినపుడే చాలా కొత్తగా అన్పించింది.. అది నచ్చేసినిమా చేయాలని నిర్ణయించాం..

**కొత్తగా చేస్తున్న చిత్రాలు?**

ప్రస్తుతం చిరంజీవిగారి విశ్వంభర చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేస్తున్నాను.. అది పూర్తయిన తర్వాత కొత్త సినిమా గురించి ఆలోచిస్తాను.

## దర్శకుడు సూర్య కిరణ్ మృతి

ప్రముఖ దర్శకుడు, బిగ్‌బాస్ 4వ కంటెస్టెంట్ సూర్యకిరణ్ (46) అనారోగ్యం తో కన్నుమూ శారు. జాండిస్ తీవ్రంగా అస్వస్థ



తకు లోనై మృతి చెందినట్టు తెలిసింది.. చెన్నైలో ఆయన తుది శ్వాస విడిచారు. జీవితం లో ఎన్నో ఒడిదుడుకులను చూసిన సూర్య కిరణ్ సుమంత్ హీరోగా సత్యం, ధన 51 వంటి చిత్రాలతో విజయాలు అందుకున్నారు. తొలుత సూర్య కిరణ్ తన కెరీర్ ను మాస్టర్ సురేష్ అనే స్క్రీన్ నేమ్‌తో బాలనటుడిగా రంగప్రవేశం చేశారు.. ఆ తర్వాత సినిమాలకు దర్శకత్వం వహించాలనే కలను సాకారం చేసుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'సత్యం' బ్లాక్ బస్టర్ అందుకుంది.. అప్పటి మేటి కథానాయిక కళ్యాణిని సూర్యకిరణ్ వివాహం చేసుకు న్నారు. ఆ తర్వాత విడిపోయారు.. సూర్య కిరణ్ బిగ్‌బాస్ తెలుగు సీజన్4లో పాల్గొ న్నారు. సూర్య కిరణ్ మృతిపట్ల పలువురు ఇండస్ట్రీ ప్రము ఖులు సంతాపం తెలిపారు.

## 'షరతులు వర్తిస్తాయి' లిరికల్ సాంగ్ రిలీజ్



చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి... కుమారస్వామి దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 15న రిలీజ్ కానుంది.. సోమవారం ఈచిత్రం తురుమై వచ్చేయ్.. అనే లిరికల్ సాంగ్‌ను బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతులమీదుగా విడుదల చేశారు.. కంటెంట్ ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.. కరీంనగర్ నేపథ్యంగా సినిమా చేయటం సంతోషకరమని అన్నారు. తెలంగాణ నేపథ్యంగా మరినినన సినిమాలు రావాలని ఆశిస్తున్నానని అన్నారు.. హీరోచైతన్యరావ్, దర్శకుడు కుమారస్వామి తదితరులు మాట్లాడారు.

## ఇది శాశ్వతంగా నిలిచిపోతుంది: విశ్వక్‌సేన్



నేటితరంతోపాటు అందరికీ అర్ధమయ్యేలా సంపూర్ణ భగవద్గీత తాత్పరనం చాలా అద్భుతంగా రికార్డు చేసిన ఆర్పీ పట్నాయక్‌గారికి ధన్యవాదాలు అని హీరో విశ్వక్‌సేన్.. ఇది చాలా గొప్ప కార్యమని, శాశ్వతంగా నిలిచిపోతుందని అన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీపట్నాయక్ రికార్డుచేసిన సంపూర్ణ భగవద్గీత తాత్పర్యంలోని విశ్వరూప దర్శనం అధ్యాయంను విశ్వక్‌సేన్ లాంచ్ చేశారు.

## 'ఫ్యామిలీ స్టార్'



స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న క్రేజీ ఫిల్మ్ ఫ్యామిలీ స్టార్. ఈసినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈసినిమాను శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని పరశరామ్ పెట్ల తీర్చిదిద్దుతున్నారు. క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఏప్రిల్ 5న ఈచిత్రం విడుదల కానుంది. వచ్చా..వచ్చా. అనే లిరికల్‌సాంగ్‌ను మంగళవారం విడుదల చేయనున్నట్టు తెలిపారు..

## 'జయం' ఫస్ట్‌లుక్ లాంచ్



స్రవంతి సినిమా పతాకంపై కంటూరురవికుమార్ చౌదరి నిర్మాతగా, జి,.కిరణ్‌కుమార్ దర్శ కత్వంలో సత్య మేరుగు దీపిక జంటగా రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ జయం... ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈసందర్భంగా యూనిట్ పోస్టర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమానికి నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, పీపుల్స్‌మీడియా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీధర్, నిర్మాత తుమ్మలపల్లి రామసత్య నారాయణముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు కార్యక్రమం లో చిత్ర దర్శకుడు కిరణ్‌కుమార్, నటీనటులు ప్రసంగించారు.

## 'చరిత్రను తెరపైకి తీసుకురావాలనే ప్రయత్నమిది'



బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్‌దేశ్ పాండే నటీనటులుగా సమీర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో రూపొందిన చిత్రం రజాకార్.. గూడూరు సత్యనారాయణరెడ్డి నిర్మిస్తున్నారు. ఈచిత్రం మార్చి 15న దక్షిణాది భాషల్లో విడుదల కానుంది.. ఈచిత్రానికి సంబంధించిన విశేషాలను దర్శకుడు సత్యనారాయణ తెలిపారు. ఆయన మాటల్లోనే.. చరిత్ర ఆధారంగా ఈచిత్రానినన తీశాను.. మనజీవిత చరిత్రను ఉన్నది ఉన్నట్టుగా తీశాం.. అలాంటి సినిమాకు , అలాంటి చరిత్రకు రేటింగ్ ఇవ్వటం కరెక్ట్ కాదనిపించింది.. అందుకే రేటింగ్స్ ఇవ్వొద్దు అన్నారు.. సినిమా నచ్చలేదని, దర్శకుడు బాగా చేయలేదని విమర్శించే హక్కు అందరికీ ఉంటుంది. చిన్నతనం నుంచి నాకు సినిమాలంటే పిచ్చి. పైగా మన చరిత్రను చెప్పాలని కోరిక ఉండేది..నాకు ఈ నిర్మాతతో పదేళ్ల నుంచి పరిచయం ఉంది. కానీ ఆయనకు సినిమాల్లోకి రావాలనే కోరిక లేదు. కానీ కొన్నేళ్లుగా మంచి సినిమా తీయాలని చరిత్రలో నిలిచిపోవాలనే సినిమా తీయాలని అన్నారు. రజాకార్ సినిమాచేద్దామని అన్నాను.. ఆయన కూడ ఒకే అన్నారు. బడ్జెట్ సెట్ అవ్వదేమో అనుకున్నా... కానీ ఆయనే పట్టుబట్టి తీద్దామని అన్నారు. అలా రజాకార్ మొదలైంది. ఇందులోచరిత్రను చూపించాను.. మన చరిత్ర చెప్పాలనుకున్నాను. తెరపైకి తీసుకొచ్చాను. రేపు సినిమా చూశాక అది కాంట్రవర్సీ కాదని అందరికీ అర్ధమవుతుంది. సెన్సార్ నుంచి ఎలాంటిఅభ్యంతరాలు రాలేదు.. 1947 ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్17 వరకు జరిగిన ఘటనలను ఇందులో చూపించాం..

## 'రెడ్ పిన్' అసలు కథ..


ఆస్కార్స్ అవార్డుల్లో జరిగిన వింత ఆసక్తి కరంగా మారింది..ఈ వేదికపై స్టార్ సెలబ్రిటీలు రెడ్‌పిన్‌లను ఎందుకు ధరించారు? అనేదిచర్చనీయాంశంగా మారిం ది.. దీని వెనుక ఉన్న అసలు సంగతి ఇలా ఉంది. సంఘీభావం తెలపటం ద్వారా మారణహోమాన్ని ఆపటం.. అనే దాన్నిస్టార్లు ఎంచుకున్న విధానం ఆశ్చర్యం కల్గించింది.. బిల్లీ ఎలిష్, ఫిన్నియాస్, మార్క్ రుఫెలో, అవా డు వేర్నే, రామీ



యూసఫ్ సహా చాలా మంది ప్రముఖులు ఈ అవార్డుల వేడుకలో రెడ్ పిన్‌లను బ్రేజర్‌కు ధరించి రెడ్‌కార్పెట్‌పైకి వచ్చారు. ఈ పిన్స్ బ్లాక్ హార్ట్‌తో ఉన్న సిల్హౌట్‌ను కలిగియున్నాయి. ఈ ప్రదర్శన దేని కోసం అంటూ అభిమానుల్లో ఒకింత ప్రశ్నలు రేకెత్తాయి.. అయితే ఈవిషయంపై పూర్ థింగ్స్ నటుడు రామీ యూసఫ్ ఓ ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. ఇప్పటికీ కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ వివాదంలో తక్షణం శాశ్వత కాల్పుల విరమణ కోసం పిలుపునిచ్చేందుకు ఈ ప్రదర్శన అని అన్నారు. పాలస్తీన ప్రజలకు భద్రత, న్యాయం, శాశ్వత శాంతి ఆవశ్యకతను నొక్కిచెబుతూ, గాజాలో శాంతిని కోరుతూ క్రియేటివ్ విభాగం ఇలా చొరవ చూపిందని ఆయన పేర్కొన్నారు.

## 'ది గోట్ లైఫ్' ట్రైలర్

మలయాళ స్టార్ హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ నటించిన తాజా చిత్రం 'ది గోట్ లైఫ్'. ( ఆడు జీవితం) ఈసినిమా ఈ నెల 28న పాన్‌ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా దర్శకుడు బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని మలయాళ చిత్ర పరిశ్రమ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది.. సోమవారం ఈ సినిమాట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు బ్లెస్సీ మాట్లాడుతూ, నా దృష్టిలో ది గోట్ లైఫ్ ( ఆడు జీవితం) లాంటి గొప్ప సర్వైవల్ అడ్వెంచర్ సినిమా ఇప్పటి వరకు వెండితెరపై రాలేదన్నారు.సినిమా మేకింగ్ కోసం పదేళ్ల సమయం తీసుకున్నామని తెలిపారు. హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ, ఈచిత్రం కోసం టీం అంతా చాలా కష్టమైన సుదీర్ఘమైన ప్రయాణం చేసిందన్నారు



# మిస్ వరల్డ్ విజేత క్రిస్టినా పిస్కోవా ..




మిస్ వరల్డ్ 2024 అందాల పోటీల ఫైనల్స్ ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా జరిగాయి. ఈ పోటీల్లో చెక్‌రిపబ్లిక్‌కు చెందిన క్రిస్టినా పిస్కోవో విజేతగా నిలిచి కిరిటాన్ని దక్కించుకుంది. దాదాపు 115 దేశాల నుంచి పోటీదారులు పాల్గొన్నారు. వీరంతా తమ అందం, ప్రతిభతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకునేలా ప్రదర్శన ఇచ్చారు. ఇంతమంది అందగత్తెలను వెనక్కి నెట్టి ఫైనల్‌లో క్రిస్టినా పిస్కోవా కిరిటాన్ని కైవసం చేసుకుంది. పోలాండ్‌కు చెందిన మాజీ ప్రపంచ సుందరి కరోలినా బిలావ్స్క క్రిస్టినా పిస్కోవాకు తన కిరీటాన్ని అందించింది.

**ఇంతకీ ఎవరీమె అంటే..**

క్రిస్టినా పిస్కోవాకి ఇంగ్లీష్, పోలిష్, స్లోవాక్, జర్మన్ తదితర భాషలపై మంచి పట్టు ఉంది. ఆమె ఎత్తు 180 సెం.మీ చెక్ రిపబ్లిక్ నుంచి 2006 మిస్ వరల్డ్ పోటీలో గెలుపొందిన టానా కుచరోవా తర్వాత క్రిస్టినా మళ్లీ ఈ కిరీటాన్ని దక్కించుకోవడం విశేషం. క్రిస్టినా యువత, పిల్లలు, పెద్దలు, వికలాంగులకు విద్య అందేలా ఒక ఫౌండేషన్‌ని నడుపుతోంది. అలాగే సంక్షేమ పనులు కోసం క్రిస్టినా పిస్క్‌కోవా ఫౌండేషన్‌ను స్థాపించింది. ఇవిగాక టాంజానియాలో ఒక ఆంగ్ల మాధ్యమ పాఠశాలను ఏర్పాటు చేసి యువత విద్యను కొనసాగించేలా చేసింది. నిరుపేద పిల్లలకు విద్య అందేలా చేయడం వంటి పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టింది. పెద్ద మొత్తంలో దాతృత్వక కార్యక్రమాలు చేసింది. ఆమెకు కళలంటే మక్కువ. ఆ ఆసక్తితోనే ఆర్ట్ అకాడమీలో చేరి సంగీతం, వేణువు వయోలిన్ వంటివి వాయించడం నేర్చుకుంది. ▫

# కేన్సర్ రోగులకు 'వీకీ వేర్'



**సాధారణంగా రిటైర్మెంట్‌కు దగ్గర్లో ఉన్న వారెవరైనా.. ఇన్నాళ్లూ పనిచేసి అలసిపోయాం, ఇక విశ్రాంతి తీసుకుందాం అనుకుంటారు. అయితే సుకన్య, సంధ్యారావులు మాత్రం ఇలా అనుకోలేదు.**

రిటైర్మెంట్ తరువాత కొత్త వ్యాపారం చేయాలనుకున్నారు. అరవై ఏళ్లకు దగ్గరలో ఉన్నా వారిలోని హుషారు, ఉత్సాహం ఏ మాత్రం తగ్గలేదు. అక్క సుకన్య ఎమ్మెస్సీ చేసింది. దానికితోడు టీచింగ్, ఫార్మా,ఆడిటింగ్, ఆర్ట్స్ విభాగాల్లో పనిచేసిన అనుభవం ఉంది. టెక్స్‌టైల్ టెక్నాలజీ ఇంజినీర్ జాతీయ అంతర్జాతీయ బ్రాండ్స్‌లో పనిచేసిన అనుభవం వాటికి తోడైంది. అయితే అనుకోకుండా ఎదురైన ఒక సంఘటన వల్ల వారు క్యాన్సర్ రోగులకు ముఖ్యంగా స్త్రీలకు అవసరం అయిన ప్రత్యేక తరహా దుస్తులను రూపొందిస్తూ తమ వైవిధ్యాన్ని కూడా చాటుకుంటున్నారు. దుస్తుల పరిశ్రమలో ఇరవై ఏళ్లపాటు పనిచేసిన సంధ్య తనకు తనే బాస్ కావాలి అనుకునేది. ఈ క్రమంలోనే ఏదైనా దుస్తుల తయారీ కంపెనీ పెడితే బాటుంటుందని అనుకున్నారు అక్కాచెల్లెళ్లు. వీరు ఇలా ఆలోచిస్తున్న సమయంలో వీరిద్దరికీ ఎంతో ఇష్టమైన వీరి మేనత్తకు రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు తెలిసింది. సుకన్య, సంధ్యలకు మంచి స్నేహితురాలిలా ఉండే మేనత్త క్యాన్సర్‌తో బాధపడడం వారిని కలచి వేసింది.

ఒకపక్క క్యాన్సర్ బాధిస్తుంటే మరోపక్క ఆమె ధరించే దుస్తులు ఆమెకు సౌకర్యంగా లేకపోవడాన్ని ఇద్దరూ గమనించారు. క్యాన్సర్‌తో బాధపడే ఎంతోమంది రోగులు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. క్యాన్సర్ రోగులు ధరించడానికి వీలుగా ఉండే దుస్తులు రూపొందిస్తే వందలాది మంది క్యాన్సర్ రోగులకు సాయం చేసినట్లే అనుకుని 'వీకీ వేర్' పేరిట క్యాన్సర్ రోగులకు దుస్తులు తయారు చేయడం ప్రారంభించారు. ఆంకాలజిస్టులు, క్యాన్సర్ రోగుల సలహాలు, సూచనలు తీసుకుని 2017లో తలకు పెట్టుకునే టోపీని రూపొందించారు కాటన్‌తో తయారు చేసిన ఈ టోపీని కీమోథెరపీ చేయించుకునేటప్పుడు ధరించడానికి అనుకూలంగా తయారు చేశారు. తరువాత మాస్టెక్టమీ బ్రాలను రూపొందించారు. చర్మానికి సౌకర్యంగా ఉండే బ్రాలను మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇలా క్యాన్సర్ రోగులకు అవసరమైన వాటిని స్వయం సహాయక గ్రూపులతో తయారు చేయిస్తూ సాటి మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. వీరి వీకీ వేర్ ఉత్పత్తులు ఇతర దేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి. వీకీ వేర్ ఉత్పత్తులు తయారుయాక క్యాన్సర్ రోగులకు టెస్టింగ్ కోసం పంపించి, వారికి అన్ని విధాల సౌకర్యంగా ఉన్నాయన్న నిర్ధారణ అయిన తరువాత మార్కెట్లో విక్రయిస్తున్నారు. క్యాన్సర్ కేర్ ఆసుపత్రుల్లోని డాక్టర్లను కలిసి వీకీ వేర్ గురించి చెప్పడం, క్యాన్సర్‌తో ధైర్యంగా పోరాడుతున్న రోగులకు వాటిని ఇవ్వడం ద్వారా వీకీ వేర్ రోగులకు చేరుతున్నాయి. వీకీవేర్ వెబ్‌సైట్, సోషల్ మీడియా, ఈ కామర్స్ సైట్ల ద్వారా ఉత్పత్తులు విక్రయిస్తున్నారు సుకన్య సంధ్యలు యువతానాకి ధైర్యాన్ని నూరిపోస్తున్నారు. ▫

# జంక్ ఫుడ్స్ పై మనసు ..

**కొంతమందికి కడుపు నిండా ఆహారం తీసుకున్నా జంక్ ఫుడ్స్‌పైకి మనసు లాగుతుంటుంది. ఈ అలవాటు దీర్ఘకాలంలో వివిధ రకాల అనారోగ్యాలకు దారితీస్తుంది. అందుకే ఇలాంటి ఆహారపు కోరికల్ని అదుపులో పెట్టుకోవాలంటే కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు నిపుణులు.**



**.. ఊబకాయం తప్పదు...** సాధారణంగా గర్భం ధరించిన మహిళలకు ఈ తరహా ఆహారపు కోరికలు ఎక్కువగా కలుగుతుంటాయి. అలాఏ మూడ్ స్వింగ్స్, పని ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం కూడా దీనికి ఆకరణమవుతుంటాయి. ఇలాంటి సమయాల్లో జంక్‌ఫుడ్స్ తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొవ్వులు, క్యాలరీలు పెరిగిపోతాయి. ఇవి దీర్ఘకాలంలో ఊబకాయానికి దారితీస్తాయి. పైగా గర్భిణులు ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకోవడం తల్లీబాడ్డలిద్దరికీ మంచిది కాదు. కాబట్టి ఈ ఆహారపు కోరికల్ని అదుపులో ఉంచుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి..** నీళ్ల తగిన మోతాదులో తీసుకోవడం వల్ల ఆహార కోరికలు నియంత్రణలో ఉంటాయంటున్నారు నిపుణులు. అదేవిధంగా శరీరం తేమను కోల్పోకుండా కూడా జాగ్రత్తపడచ్చు.

**ఎక్కువ గ్యాప్ ఇవ్వద్దు ! ....**

బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌ల మధ్య ఎక్కువ గ్యాప్ ఇవ్వద్దు. తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు ఆహారం తినడం వల్ల చిరుతిండ్లపైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే మధ్యమధ్యలో బాదం, వాల్‌నట్స్, జీడిపప్పులు, పడ్లు.. వంటి ఆరోగ్యకరమైన స్నాక్స్ తీసుకోవాలి.

**బాగా నమిలి మింగండి...**

ఆహారాన్ని బాగా నమిలి మింగడం వల్ల ఆహార కోరికలు తగ్గిపోతాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఈ విషయంలో చూయింగ్ గమ్ కూడా సమర్థంగా పనిచేస్తుందని చెబుతున్నారు.

**భోజనం మానద్దు ! ....**

చాలామంది వివిధ పనుల్లో పడి భోజనం చేయడం మర్చిపోతుంటారు. ఇక ఆకలేసినప్పుడు అందుబాటులో ఉన్న పదార్థాలతో ఆకలిని తీర్చుకుంటారు. అయితే ఇది ఏ మాత్రం మంచి అలవాటు కాదంటున్నారు నిపుణులు. కాబట్టి సరైన సమయంలోనే ఆహారం తీసుకోవడం వల్ల జంక్‌ఫుడ్స్‌కి దూరంగా ఉండచ్చంటున్నారు.

**ప్రోటీన్లు బాగా తీసుకోవాలి. .**

కార్బోహైడ్రేట్లతో పోల్చితే ప్రోటీన్లు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి ప్రటీన్లు పుష్కలంగా లభించే కోడిగుడ్లు, పాలు, పదార్థాలు, నట్స్.. వంటివి తీసుకుంటే ఎక్కువ సేపు కలుపునిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఇతర ఆహార పదార్థాల పైకి మనసు మళ్లదు.

వీటితోపాటు కంటి నిండా నిద్ర, ఒత్తిడిని దూరం చేసుకోవడానికి యోగా, ధ్యానం ఇతర వ్యాయామాలు చేయడం వల్ల కూడా ఆహారపు కోరికల్ని అదుపు చేసుకోవచ్చు. ఫలితంగా జంక్ ఫుడ్స్ పైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు. ▫

# వారి ప్రవర్తన మార్చండిలా..

పిల్లల జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే ప్రవర్తన చాలా ముఖ్యం. అందుకే ముందు నుంచే కొన్ని యాక్టివిటీలను వారికి అలవరచాలంటున్నా నిపుణులు. అవేంటంటే.. చాలా మంది తల్లి దండ్రులు పిల్లలకు మొదట ఏ పలకనో, పుస్తకమో కొనిస్తుంటారు కదా! వాటికంటే కూడా డ్రాయింగ్ వస్తువులు, బ్లాక్ బిల్డింగ్, ఫోల్డింగ్ పేపర్ వంటి ఆట వస్తువులను ఇమ్మంటున్నారు పరిశోధకులు. ప్రీస్కూల్ పిల్లలు ఎవరైతే ఎక్కువగా వాటితో ఆడతారో వారిలో ఫైన్ మోటార్ స్కిల్స్ పెరిగినట్లు అధ్యయనాల్లో వెల్లడైంది. అంతేకాదు దీనివల్ల పిల్లలు




చదువుల్లో మెరుగ్గా ఉండటమే కాకుండా మంచి ప్రవరనతనా అలవరచుకుంటారట. ఈ నైపుణ్యాలు లేని పిల్లల్లో ప్రైమరీ, సెకండరీ స్కూల్ దశలో ఏడిహెచ్‌డి లాంటి ప్రవర్తనా సమస్యలు కనిపించాయట. అందుకే పిల్లలు చదవాలన్నా, మంచి ప్రవర్తనతో మెలగాలన్నా ఇటువంటి నైపుణ్యాలు నేర్చుకునేలా ప్రోత్సహించండి.

# ఎక్కువ సమయం కూర్చోవద్దు..

**ఈ రోజుల్లో ఉద్యోగం చేసే మహిళల సంఖ్య ఎక్కువగానే ఉంది. వాళ్లలో చాలామంది క్షణం తీరికలేని పనిలో నిమగ్నమవుతున్నారు. అలా ఆఫీసులో గంటల తరబడి కూర్చోవడం వల్ల ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చేపుతుంది అంటున్నారు నిపుణులు.**

✦ ఆఫీసుకి వెళ్లిన వెంటనే కూర్చుంటారు. ఆపై పని కారణంగా లేవలేని పరిస్థితి అలా గంటల కొద్దీ కూర్చోవడం వల్ల శరీరంలో కణాలు బలహీనపడతాయి. దీని కారణంగా రోగనిరోధక వ్యవస్థ ప్రభావితమవుతుంది. మెడ, వెన్నునొప్పి సమస్యలు మొదలవుతాయి. కాబట్టి, ఎంత బిజీగా ఉన్నా, పని మధ్యలో కొంత విరామం తీసుకోవడానికి ప్రయత్నించాలి. పని




ముగిసిన తర్వాత కొదిపాటి వ్యాయామం చేస్తూ ఉంటే కండరాలు చురుకుగా పనిచేస్తాయి.

✦. నిరంతరం ఒకే చోట కూర్చొని పనిచేయడం వల్ల కెలోరీలు ఖర్చుకావు. దాంతో ఊబకాయం, బరువు పెరగడం జరుగుతుంది. పని మధ్యలో నీళ్ల తాగుతూ, విరామం సమయంలో నడవడం చేస్తుండాలి.

✦. ఇల్లు లేదా ఆఫీసులో ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల మోకాళ్లు, పడుము నొప్పి వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. ▫

# గడువు ముగిసిందా?

**ఒకటి కొంటే మరొకటి ఫ్రీ అనో, ముందే కొనిపెట్టేసుకుంటే నయం అని బ్యూటీ ఉత్పత్తులు స్టాక్ పెట్టుకుంటూ ఉంటాం కదా!** కొన్ని సార్లు ఎక్కడో పెట్టి మర్చిపోతాం. తీరా చూసుకునే సరికి ఎక్స్‌పైరీ అవుతుంటాయి. ఇలాంటి అనుభవం మీకు అయిందా? అంతంత డబ్బు పోసి కొంటాం. పడేయాలంటే మనసు బాధపడుతుంది కదూ! పోనీ ఇలా వాడేద్దాం.



✦. స్కిన్ కేర్ రొటీన్ మొదలయ్యేదే క్లెన్సర్‌తో కదా! అదే గడువు తీరితే వాడాలంటే భయమేస్తుంఇ కదూ! అదే గడువు తీరితే వాడాలంటే భయమేస్తుంది కదై! దాన్ని ఇతర వస్తువుల శుభ్రతకి వాడొచ్చని తెలుసా? మేకప్ బ్రష్‌లు, ట్యాప్‌లను దీంతో క్లీన్ చేస్తే సరి. జిడ్డు వదలడమే కాదు, తేలిగ్గా శుభ్రమవుతాయి.

✦. మాయిశ్చరైజర్‌ని అయితే పాదాలు, మోకాళ్లూ మోచేతులకు వాడొచ్చు. ముఖంతో పోలిస్తే అక్కడి చర్మం కాస్త మందంగా ఉంటుంది. కాబట్టి, తట్టుకుంటుంది. అయినా రిస్క్ తీసుకోలేమంటారా? అయితే హ్యాండు బ్యాగుల శుభ్రతకు వాడేయండి. మెత్తని వస్త్రంపై కొద్దిమొత్తంలో మాయిశ్చరైజర్ తీసుకొని, దాంతోపైన తుడిస్తే సరి. మెరుపు కోల్పోవు. అయితే లెదర్ బ్యాగులు.. ముదురు రంగులవి శుభ్రం చేసేప్పుడు జాగ్రత్త. కాస్త రంగు మారే అవకాశముంది.

✦. టోనర్లు సాధారణంగా కాస్త పెద్ద బాటిల్‌లోనే వస్తుంటాయి. ఆన్‌లైన్ షాపింగులోనేమో తేదీ చెక్ చేసుకునే వీలుండదు. పొరపాటున వచ్చాకా చెక్ చేసుకోలేదో.. అది పూర్తయ్యేలోపు గడువు ముగిసే దాఖలాలెన్నో. అదికాకపోయినా కొన్నిసార్లు చర్మతీరుకు సరిపడకపోవచ్చు. దాంతో పక్కన పెట్టేస్తాం. అదీ వృథానేగా! వాటితో అద్దం ఫర్నీచర్, షూ, చెక్క వస్తువులు తుడిచి చూడండి. మెరవడం ఖాయం.

✦. ఫ్లేవర్ నచ్చిందని ఒకటి, ఎప్పుడూ అందుబాటులో ఉండాలని బ్యాగులోకొకటి..ఇలా ఎక్కువ కొనేవాటిల్లోలిప్‌బామ్ ఒకటి. ఇది సరిపడకపోయినా, ఎక్స్‌పైరీ అయినా బాధపడనక్కర్లేదు. గోల్లపక్కన చర్మం తరచూ పొడిబారడం, కాళ్ల పగుళ్ల లాంటి సమస్యలున్నాయా? వాటికి వాడిస్తే సరి. సమస్యా తీరుతుంది. డబ్బు వృథా అయిదననన బాధా ఉండదు. ▫

# మొక్కజొన్న పిండితో క్లీనింగ్



**వంటకాల్లో రుచిని పెంచడానికి మొక్కజొన్న పిండి వినియోగిస్తాం. అయితే ఇది రుచికే కాదు, ఇంటినీ, వస్తువులనూ మెరిసేలా చేయడానికి కూడా ఉపయోగపడుతుంది. అదెలాంగంటే..**

* ఇది సహజసిద్ధమైన గ్లాస్ క్లీనర్‌గా పని చేస్తుంది. రెండు కప్పుల నీటికి టేబుల్‌స్పూన్ చొప్పున మొక్కజొన్నపిండి, వెనిగర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రే సీసాలో నింపి గాజు కిటికీ, షెల్ఫ్ డోర్స్, టీపాయి, డైనింగ్ టేబుల్ వంటివాటిపై చల్లి మృదువైన వస్త్రంతో తుడిస్తే చాలు. మరకలు, దుమ్ము, గీతలు వంటివన్నీ మాయమై, తళతళలాడతాయి.
* వాహనం నడిపేటప్పుడు దుస్తులకయ్యే గ్రీజ్, మరకలను ఈ పొడితో తేలికగా పోగొట్టొచ్చు. మరక ఉన్నచోట చెంచా మొక్కజొన్న పిండిని చల్లి 12 గంటలు పక్కన ఉంచాలి. ఆ తర్వాత పిండిని దులిపి వాషింగ్ మెషిన్‌లో వేస్తే ఆ వస్త్రం నుంచి గ్రీజ్ తేలికగా దూరమైపోతుంది.
* వెండి నగలు, పాత్రల మెరుపు తగ్గినప్పుడు అరకప్పు పొడిని తీసుకుని సరిపడినంత నీటితో పేస్టులా చేయాలి. దీన్ని ధవస్తువులకు పట్టించి మృదుమైన రుద్దితే పూర్వపు మెరుపు తిరిగి వస్తుంది.
*. బూట్లు ఎక్కువసేపు ధరించినప్పుడు చెమట పట్టి దుర్వాసన వస్తాయి. బూట్లలో కొంచెం మొక్కజొన్న పిండిని చల్లి రాత్రంతా వదిలేయాలి. తెల్లారిన తర్వాత షూ దులిపి, పొడి వస్త్రంతో తుడవాలి. దుర్వాసనను ఈ పిండి పీల్చుకోవడంతో సమస్య దూరమవుతుంది.
* కార్పెట్‌పై పిల్లలు రకరకాల పదార్థాలను ఒంపుతుంటారు. దీంతో ఎంత శుభ్రపరిచినా ముక్కవాసన వదలదు. ముఖ్యంగా నూనె, పడితే ఆ జిడ్డు మరకలు త్వరగా పోవు. ఆ ప్రాంతంలో కాస్తంత మొక్కజొన్న పిండిని చల్లి అరగంటసేపు ఉంచి ఆ తర్వాత, దులిపి శుభ్రపరిస్తే చాలు మరకలూ, వాసనా దూరమవుతాయి. ▫

# రసం పొడి ఇలా చేయండి..



**మనలో చాలా మందికి పప్పుచారు అంటే ఎంత ఇష్టమో రసం కూడా అంతే ఇష్టం. ముఖ్యంగా తమిళుల రసం మరీ మరీ బాగుంటుంది. అయితే రసం పౌడర్‌బయట కొనుకోనకవాల్సిన అవసరం లేకుండా ఇంట్లోనే సులువుగా చేసుకోవచ్చు.**

**కావలసినవి :** ఏడెనిమిది ఎండు మిరపకాయలు, ఇంగువ, పసుపు చెంచా చొప్పున తీసుకుంటే పావు కిలో రసం పొడి తయారవుతుంది.

**తయారీ :** ముందుగా శనగ, కందిపప్పులను వేయించి తీయాలి. అదే కడాయిలో ధనియాలు వేయించాలి. అవి తీసి జీలకర్ర తర్వాత మిరియాలు వేయించాలి. ఆ తర్వాత మిరపకాయలు, కరివేపాకు కలిపి వేయించాలి. ఇలా ఒకదాని తర్వాత ఒకటిగా వేయించి.. చల్లారాక మిక్సీ జార్‌లో వేయాలి. వాటికి ఇంగువ, పసుపు జతచేసి గ్రైండ్ చేయాలి. అంతే రసం పొడి తయారైపోతుంది. దీన్ని తడి లేని, గాలి చొరబడని సీసాలో నిలవ చేసుకుంటే.. క్షణాల్లో ఘుమఘుమలాడే రసం చేసుకోవచ్చు. రసం నోటికి హితవుగానూ ఉంటుంది. తిన్నది తేలిగ్గా జీర్ణమవుతుంది కూడా. ▫

# సిరి ఉండే చోటు..

ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చే వరకు వేచి ఉండి తదుపరి తనువు చాలించేందుకు భీష్ముడు అంపశయ్య మీద ఉన్నాడు. అప్పుడు శ్రీకృష్ణుడు ధర్మరాజుతో భీష్ముడు సకల ధర్మాలూ తెలిసిన లోకజ్ఞాని, మహాత్ముడు. రాజ్యపాలన ఎలా చేయాలో ఆయన్ను అడిగి తెలుసుకో అన్నాడు. ధర్మజుడు అలాగేనని వెళ్లి తాతా! శీలం అంటే ఏమిటి? దానికి అంత ప్రాముఖ్యత ఎందుకిస్తారు? అనడిగాడు. ధర్మజా!

దీనికి సంబంధించిన త్రేతాయుగం నాటి ఓ ఉదంతం చెబుతాను. విని అర్థం చేసుకో! ప్రహ్లాదుడు మూడు లోకాలనూ జయించి అధిపతి అయ్యాడు. రాజ్యం కోల్పోయిన ఇంద్రుడు మళ్లీ తన పదవి ఎలా సంపాదించుకోవాలో తెలుసుకునేందుకు దేవతల గురువు బృహస్పతిని ఆశ్రయించాడు. అతడు ప్రహ్లాదుడి గురువైన శుక్రాచార్యుణ్ణి అడగమన్నాడు. ఆయనేమో ప్రహ్లాదుణ్ణే అడగమన్నాడు. ఇంద్రుడు బ్రాహ్మణవేషంలో వెళ్లి ప్రహ్లాదుడికి శుశ్రూష చేస్తూ మెప్పు పొందాడు. మహాత్మా ముల్లోకాలనూ జయించి పరిపాలించే శక్తి మీకెలా వచ్చింది. అనడిగాడు. నేనెన్నడూ గర్వించను. సకల లోకాలూ సుఖంగా ఉండాలని తమ తపస్సు ధారపోసే బ్రాహ్మణులను నొప్పించను ఆ సచ్చీలతే ఇందుకు కారణం అన్నాడు. అయితే మీ శీలం నాకు ప్రసాదించండి అని బతిమాలాడు. తన శీలం కోరుతున్నాడంటే ఇతడెవరో గొప్ప వాడై ఉంటాడనే అనుమానం వచ్చింది. అయినా అడిగిన వారిని కాదనకుండా తన శీలాన్ని దానం చేశాడు. వెంటనే ప్రహ్లాదుడి దేహం నుంచి శీలం, ధర్మం, సత్యం ఇలా తేజో దైవస్వరూపాలు ఒక్కొక్కటిగా బయటకు రాసాగాయి. చివరిగా పద్మ ముఖంతో మరో రూపం బయటి కొచ్చింది. అందమైన ఆ రూపాన్ని చూస్తూ అమ్మా! నువ్వెవరివి? అనడిగాడు ప్రహ్లాదుడు. అతడికేసి జాలిగా చూస్తూ. నేను సిరిని. నీ శీలాన్ని దేవేంద్రుడికి దానం చేశావు కదా! శీలం ఉన్నచోట ధర్మం, ధర్మం, దగ్గర సత్యం, అది ఉన్నచోట నడవడి, దాని వెంట బలం ఉంటాయి. ఇవన్నీ కలిసి ఉన్నచో సిరిని నేనుంటాను. నీ నుంచి శీలం తొలగిపోగానే ఒకరొకరుగా అందరూ వెళ్లారు. వారితోపాటు నూనె వెళ్లిపోతున్నాను అంటూ సిరి వెళ్లి పోయింది. దేవేంద్రుడికి మళ్లీ అలా రాజ్యం వచ్చింది. కనుక సంపదలు కోరేవారికి శీలం ఉండితీరాలి. ఇదే శీల విశిష్టత అంటూ వివరించాడు భీష్మపితామహుడు. ▫

ఆధ్యాత్మికం

# పిల్లల్లో తరచూ చెవి ఇన్ఫెక్షనా..?

**పసి తనంలో పిల్లలకు అప్పుడప్పుడూ చెవి ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. అవి సాధారణమే అని తేలిగ్గా తీసుకుంటున్నారా.. కానీ అవి పిల్లల్లో భాషా నైపుణ్యాలు కొరవడేలా చేస్తాయని మీకు తెలుసా!**

పసి పిల్లలు ముఖ్యంగా మూడేళ్ల లోపు వారిలో తరచూ చెవి ఇన్ఫెక్షన్లు వస్తుంటే.. వాటిని తేలిగానతీసుకోవద్దని పరిశోధకులు చెబుతున్నారు. ఎందుకంటే అవి వారిలో తాత్కాలికంగా వినికిడి లోపించేలా చేసి, భాషా నైపుణ్యాలు మెరుగుపడకుండా చేస్తాయట.



5-10ఏళ్ల పిల్లలను పరిశీలించినప్పుడు వాళ్లలో మూడేళ్లలోపు ఎవరికైతే ఎక్కువ చెవి ఇన్ఫెక్షన్లు వచ్చాయియో, వాళ్లలో పద ఉచ్ఛారణ సరిగా లేనట్లు గుర్తించారు. ఈ ఇన్ఫెక్షన్లు వారి కర్ణభేరిలో ఒక రకమైన ఫ్లూయిడ్ ఏర్పడేలా చేస్తాయట. ఇది శబ్దాలు వినపడకుండా అడ్డుకుంటుందట. అందుకే చెవి ఇన్ఫెక్షన్లు ప్రమాదకరమైనవనీ, గుర్తించిన వెంటనే చికిత్స చేయించాలనీ చెబుతున్నారు. ▫



# జీవితాలు దీపాల కాంతివంతం
# చిరునవ్వుల వెలుగుల వ్యాప్తివంతం

## 2017 నుండి
## 1.65 కోట్లు
## విద్యుత్ కనెక్షన్లు జారీ

- 1,21,324 గ్రామాలకు విద్యుద్దీకరణ (మజ్‌రాలు)
- రూ.21,000 కోట్ల పెట్టుబడితో 176 ట్రాన్స్‌మిషన్ సబ్‌స్టేషన్‌లు మరియు విద్యుత్ లైన్‌ల చైతన్యవంతం
- 2600 మెగావాట్‌ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌ల స్థాపన
- గ్రామీణ ప్రాంతాలకు 18 నుంచి 20 గంటలు, తహసిల్ హెడ్ క్వార్టర్‌లకు 21 నుంచి 22 గంటలు, మరియు జిల్లా హెడ్ క్వార్టర్‌ల వద్ద 24 గంటలు విద్యుత్ సరఫరా
- 33/11KV కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్‌లు 740, స్థాపించడం మరియు 1589 విద్యుత్ సబ్ స్టేషన్‌ల సామర్థ్యం పెంపుదల.
- 16,348 MW నుండి 28,900 MW కు విద్యుత్ ప్రసార విధానం యొక్క మొత్తం సామర్థ్యం పెంపుదల
- కంప్రెస్స్‌డ్ బయోగ్యాస్ ప్లాంట్, బయో బొగ్గు, బయోడీసెల్/బయో ఇథనాల్‌ల అభివృద్ధి.
- గోరఖ్‌పూర్‌లో కంప్రెస్స్‌డ్ బయోగ్యాస్ స్థాపన
- 'బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్'వేను 'సౌర విద్యుత్ ఎక్స్‌ప్రెస్ వే'గా పురోగతి
- 328 MW సౌర పైకప్పు విద్యుత్ ఉత్పాదక ప్లాంట్ స్థాపన
- అయోధ్య, వారణాసి పుణ్యక్షేత్రాలను నమూనా సౌర విద్యుత్ ఉత్పాదక నగరాలుగా పరివర్తన
- ప్రస్తుతం అయోధ్యలో 10కిమీ రోడ్ పొడవున సౌర విద్యుత్ సుందర వీధి దీపాల అలంకరణతో ప్రపంచ స్థాయిలో కొత్త రికార్డు
- బుందేల్‌ఖండ్‌లో హరిత ఇంధన కారిడార్-2 ప్రాజెక్ట్ క్రింద సౌర విద్యుత్ వెలుగులు
- 4000 MW సామర్థ్యంగల సౌర విద్యుత్ ఉత్పాదన ప్రణాళికకు పార్క్ అభివృద్ధి
- విద్యుత్ విధానం యొక్క స్మార్ట్ మీటరింగ్ మరియు ఆధునీకరణ పురోగతి కొరకు ప్రసార పంపిణీ రంగంలో అధునాతన పథకాలు అమలు
- 1 లక్ష మందికంటే ఎక్కువగా రైతుల ప్రయోజనం పొందేటట్టుగా, డార్క్ జోన్స్‌లో ప్రవేటు గొట్టపుబావుల కనెక్షన్లపై ఆంక్షల తొలగింపు
- ప్రైవేట్ గొట్టపు బావులకు విద్యుత్ బిల్లులపై 100 శాతం రిబేటు మరియు 24 గంటలలో తప్పుడు ట్రాన్స్‌ఫార్మర్‌ల పునఃస్థాపించే హామీ చర్యలు.







## అవిఘ్నంగా నిరంతర విద్యుత్
## డబుల్ ఇంజన్ యొక్క ప్రభుత్వం

సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ఉత్తరప్రదేశ్.


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.